ప్రభాతనవ

SINGIDI
తెలుగు దినపత్రిక

# సింగిడి

ప్రతి రంగూ ఓ నిజం

singidinews.com

శనివారం 12 సెప్టెంబర్ 2026 | సంపుటి: 1 | సంచిక: 87 | పేజీలు 12 | వెల: 6.50

Published from: Hyderabad, Karimnagar, Warangal, Khammam, Nizamabad,Mahabubnagar

ప్రపంచ జీడీపీలో 40 శాతానికి పైగా

## బ్రిక్స్ వాటా: పుతిన్

జీ7 వాటా 29 శాతమేనని వెల్లడి

ఐదేళ్ల ప్రపంచ వృద్ధిలో బ్రిక్స్ వాటా సగానికి పైగానే ఉందని వెల్లడి

జీ7 వృద్ధి వాటా 18 శాతంగా ఉందని ప్రస్తావన

బ్రిక్స్ కోసం కొత్త పెట్టుబడి వేదిక ఏర్పాటుకు పుతిన్ ప్రతిపాదన



2




2

ఓటర్ల జాబితా సవరణ...

పలువురు ప్రముఖులకు

## ఈసీ నోటీసులు

# వేరీజ్ పర్ఫెక్ట్ ఆఫీసర్స్..?

## అంతర్జాతీయ నేరస్తులనే మట్టుపెట్టే 'ఖాకీ'లు మన సొంతం..

**ఖద్దరు క్రీ(నీ)డలో ఖాకీలు-4**

అడవులనే జల్లెడ పట్టిన వారికి.. 'మత్తు' ఓ సవాలా..?

ఓ పక్క గంజాయి... మరోపక్క రౌడీయిజం..

లూప్‌లైన్‌లో సమర్థులు..నాయకుల చేతిలో పైరవీకారులు..

శాంతిభద్రతలపై ప్రజల్లో భయాందోళనలు

కనిపించే మూడు సింహాలు చట్టం, ధర్మం, న్యాయానికి ప్రతి రూపాలైతే.. కనిపించని నాలుగో సింహమే రా పోలీస్ రెండు దశాబ్దాలుగా పోలీస్ అనే పదం వినిపించగానే అందరి మదిలే డైలాగ్ ఇది. అంతర్జాతీయ నేరస్తులను వేటాడిన చరిత్ర.., ఉగ్రవాదుల కదలికలను ఛేదించిన సత్తా...., అడవులను జల్లెడ పట్టి మావోయిస్టు కార్యకలాపాలను ఎదుర్కొన్న అనుభవం..., ఇలా ప్రాణాలను పణంగా పెట్టి విధులు నిర్వర్తించే ఖాకీ వ్యవస్థ సొంతం.మరి అదే పోలీసు వ్యవస్థకు గంజాయి ముఠాలు, రౌడీ మూకలు సవాలుగా మారుతున్నాయంటే కారణమేంటి..? సమస్య పోలీసుల సామర్థ్యంలోనా..? వారిని వినియోగిస్తున్న విధానం లోనా..?

(మోహన్ పూసాల)




ఒకప్పుడు నేరం ఎక్కడ జరిగినా దాని మూలాలను వెతికి పట్టుకునే పోలీసులు.. ఇప్పుడు రాజకీయ ఒత్తిళ్లు, సిఫార్సులు, పోస్టింగ్‌ల చుట్టూ తిరిగే పరిస్థితులు ఏర్పడుతున్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి. విధి నిర్వహణలో సమర్థత ఉన్న అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాల్సిన స్థానాల్లో కాకుండా 'లూప్‌లైన్'లో కనిపించడం.. పైరవీ చేయగలిగిన వారు కీలక స్థానాల్లోకి రావడం వ్యవస్థపై ప్రభావం చూపుతోందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

### సమర్థతకు సంకెళ్లు..

పోలీసు అధికారికి పోస్టింగ్ అంటే కేవలం పదవి కాదు. ప్రజల భద్రతను అప్పగించే బాధ్యత. కానీ రాజకీయ పరిచయాలు, పైరవీలు, వ్యక్తిగత లాబీయింగ్ కీలకంగా మారితే.. నిజాయితీగా పనిచేసే అధికారికి పరిస్థితులు ప్రతికూలంగా మారే ప్రమాదం ఉంది. ఫలితంగా సమర్థుడైన అధికారి కూడా తన సామర్థ్యాన్ని పూర్తిస్థాయిలో వినియోగించుకోలేని పరిస్థితి ఏర్పడుతుంది.ఇదే సమయంలో కొందరు ఖాకీలు నాయకుల చుట్టూ రాజకీయ అండతో కనిపించడం.. పోలీసు వ్యవస్థలోనే అసంతృప్తికి దారి తీస్తోందన్న చర్చ ఉంది. చట్టం ముందు అందరూ సమానమే అనే నమ్మకాన్ని ప్రజల్లో నిలబెట్టాల్సిన వ్యవస్థలోనే రాజకీయ ప్రభావం కనిపిస్తే.. దాని ప్రభావం నేరుగా ప్రజల విశ్వాసంపై పడుతుంది.

### అడవిలో సాహసం.. నగరంలో మౌనం..

అడవుల్లో నెలల తరబడి ప్రాణాలకు తెగించి ఆపరేషన్లు నిర్వహించిన పోలీసులు,అంతర్జాతీయ నేర నెట్‌వర్క్‌లను ఛేదించిన అధికారులు, క్లిష్టమైన కేసులను పరిష్కరించిన దర్యాప్తు బృందాలు మనకున్నాయి. అలాంటి వ్యవస్థ ముందున్నప్పుడు కూడా గంజాయి ముఠాలు విచ్చలవిడిగా విస్తరిస్తున్నాయనే ఆరోపణలు రావడం ఆందోళన కలిగించే అంశమే.ఒకవైపు యువతను మత్తుకు బానిసలుగా మార్చే గంజాయి నెట్‌వర్క్‌లు, మరోవైపు స్థానికంగా భయపెట్టే

...మిగతా 2లో




2

తెలంగాణలో

## నకిలీ పన్నీర్ బంద్

ఏడాది పాటు అనలాగ్ పన్నీర్‌పై నిషేధం

ప్రభుత్వం కీలక హెచ్చరిక జారీ

హోటళ్లు, దాబాలు, రోడ్డు పక్కన ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లలో పన్నీర్ బట్టర్ మసాలా, పన్నీర్ టిక్కా అంటూ లొట్టలేసుకుని లాగించే భోజనప్రియులకు తెలంగాణ ప్రభుత్వం కీలక హెచ్చరిక జారీ చేసింది. మార్కెట్లో విచ్చలవిడిగా లభిస్తున్న క త్రిమ, నాన్-డైరీ అనలాగ్ పన్నీర్ దందాపై కాంగ్రెస్ ప్రభుత్వం ఎట్టకేలకు ఉక్కుపాదం మోపింది. ప్రజారోగ్యాన్ని తీవ్రంగా ప్రమాదంలో పడేస్తున్న ఈ క త్రిమ పన్నీర్ తయారీ, నిల్వ, రవాణా, విక్రయాలపై రాష్ట్ర వ్యాప్తంగా ఏడాది పాటు పూర్తి నిషేధం విధిస్తూ రాష్ట్ర ఆహార భద్రతా శాఖ కమిషనర్ గురువారం అధికారిక గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేశారు.

హైదరాబాద్, సెప్టెంబర్ 11 (సింగిడి)



2

## రేవంత్ డైరెక్షన్‌లోనే అంతా జరిగింది

మహిళా ఎమ్మెల్యేలపై విచక్షణారహితంగా దాడి చేశారు

తెలంగాణలో దేశంలోనే ఎక్కడాలేని విధంగా కౌరవసభ

జాతీయ మహిళా కమిషన్‌కు సబితా ఇంద్రారెడ్డి ఫిర్యాదు

తెలంగాణ అసెంబ్లీ ముట్టడి సందర్భంగా బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేలపై పోలీసులు విచక్షణారహితంగా దాడి చేశారని ఆరోపిస్తూ మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఢిల్లీ వేదికగా తీవ్ర నిరసన వ్యక్తం చేశారు.

న్యూఢిల్లీ,సెప్టెంబర్ 11 (సింగిడి)

## బొల్లారం ఆయుధాల చోరీ కేసు..



2

ఛేదించిన పోలీసులు, మిలిటరీ అధికారులు

కేసులో నలుగురు నిందితులను అరెస్ట్

హైదరాబాద్‌లోని బొల్లారంలో ఉన్న మద్రాస్ రెజిమెంట్ బెల్ ఆఫ్ ఆర్మ్స్‌లో జరిగిన భారీ ఆయుధాల చోరీ కేసును పోలీసులు, మిలిటరీ అధికారులు అత్యంత సమర్థవంతంగా ఛేదించారు. ఈ వ్యవహారానికి సంబంధించిన పూర్తి వివరాలను తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్ వెల్లడించారు. ఈ కేసుకు సంబంధించి మొత్తం నలుగురు నిందితులను అరెస్ట్ చేసినట్లు ఆయన తెలిపారు. చోరీకి గురైన అత్యంత ప్రమాదకరమైన ఆయుధాలు, మ్యాగజైన్లు, బుల్లెట్లు, బైనాక్యులర్‌ను స్వాధీనం చేసుకున్నట్లు స్పష్టం చేశారు.

హైదరాబాద్, సెప్టెంబర్ 11 (సింగిడి)

## తెలంగాణ రాజకీయాల్లో కీలక పరిణామం

కొండా సురేఖకు మీనాక్షి నటరాజన్ ఫోన్ !

తెలంగాణ రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్ మాజీ మంత్రి కొండా సురేఖకు స్వయంగా ఫోన్ చేసినట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా సమాచారం తెలిసింది. ప్రస్తుతం రాష్ట్ర శాసనసభ సమావేశాలు కొనసాగుతున్న తరుణంలో, ఇన్‌ఛార్జ్ నేరుగా ఆమెతో మాట్లాడటం రాష్ట్ర రాజకీయ వర్గాల్లో తీవ్ర ఆసక్తిని, చర్చను రేకెత్తిస్తోంది. ఈ ఫోన్ సంభాషణ సందర్భంగా రాష్ట్ర రాజకీయ పరిణామాలు, పార్టీలో జరుగుతున్న తాజా పరిణామాలపై ఇరువురి మధ్య చర్చ జరిగినట్లు తెలుస్తోంది.

హైదరాబాద్, సెప్టెంబర్ 11 (సింగిడి)

2



## విద్యే జీవితాన్ని మారుస్తుంది

### అసెంబ్లీలో సీఎం రేవంత్ కీలక వ్యాఖ్యలు

విద్యతోనే సామాజిక మార్పు సాధ్యమన్న సీఎం

ప్రత్యేక విద్యా కమిషన్ ఏర్పాటు చేశామని వెల్లడి

28,163 ప్రభుత్వ విద్యాసంస్థల్లో 28.77 లక్షల మంది విద్యార్థులున్నట్లు వెల్లడి

ఏడాదిలో 11 వేల టీచర్ పోస్టులకు నోటిఫికేషన్ ఇచ్చినట్లు ప్రకటన

10,600 మంది టీచర్లకు 55 రోజుల్లో నియామక పత్రాలిచ్చినట్లు వెల్లడి

విద్యే జీవితాలను మార్చే శక్తి అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. చదువుకు దూరమైతే ఎంత ఆస్తి ఉన్నా సామాజికంగా వెనుకబడే పరిస్థితి ఉంటుందని చెప్పారు. 2024లో నిర్వహించిన సీపెక్ సర్వేలోనూ ఇదే విషయం వెల్లడైందన్నారు. అక్షరం ఒక్కటే మనిషి జీవితాన్ని ఉన్నత స్థాయికి తీసుకెళ్తుందని స్పష్టం చేశారు. మారుతున్న ప్రపంచానికి అనుగుణంగా తెలంగాణ విద్యా వ్యవస్థను పూర్తిగా మార్చుతున్నామని అసెంబ్లీలో తెలిపారు. రాష్ట్రంలో విద్యా వ్యవస్థలోని లోపాలను సరిదిద్దేందుకు ప్రత్యేక విద్యా కమిషన్‌ను ఏర్పాటు చేశామని సీఎం చెప్పారు. జాతీయ విద్యా విధానానికి అనుగుణంగా కొత్త మార్గదర్శకాలు రూపొందించేందుకు కేశవరావు కమిటీని నియమించినట్లు తెలిపారు.

హైదరాబాద్, సెప్టెంబర్ 11 (సింగిడి)



2

రైతుల మోటార్లకు

## మీటర్లు పెట్టబోం

ఎక్కడా మీటర్లకు పెట్టాలనే నిబంధన లేదు

అసెంబ్లీలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

రైతుల మోటర్లకు ఎట్టి పరిస్థితుల్లో మీటర్లు పెట్టబోమని, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టంచేశారు. శాసనమండలిలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానమిచ్చారు.

హైదరాబాద్, సెప్టెంబర్ 11 (సింగిడి)

2

ఉద్యోగులకు

## ప్రమాద బీమా

కోటి రూపాయల బీమా అందిస్తున్నాం

ఒక్క రూపాయి ప్రీమియం లేకుండానే బీమా

ఈ బీమాతో 12.91 లక్షల మందికి లబ్ది

అసెంబ్లీలో డిప్యూటీ సీఎం భట్టి వెల్లడి



కులగణన

## ఒక 'ఎక్స్‌రే'

తెలంగాణ కులగణన సర్వే దేశానికే ఆదర్శం

జనగణనలో కులగణనను తప్పనిసరిగా చేర్చాలి

కులగణన చేద్దామా వద్దా బీజేపీ సూటిగా చెప్పాలి

కులగణనతోనే బలహీన వర్గాలకు న్యాయం

దేశ సంపద సమాన పంపిణీకి మార్గం

వచ్చే ఎన్నికల్లో రాహుల్ ప్రధాని అవుతారు

అసెంబ్లీలో డిప్యూటీ సీఎం భట్టి

2

## మూసీ ప్రాజెక్టుపై అడ్డంకులు

2

రాష్ట్ర ప్రభుత్వానికి నోటీసులు జారీ

తమ్ముడు.. లెట్స్ డూ

## కుమ్మేడు

రేవంత్ రెడ్డి, పొంగులేటి రాష్ట్రాన్ని దోచేస్తున్నారు 2

రేవంత్ అధికారంలోకి వచ్చాక పెరిగిన దందాలు

పరాకాష్ఠకు చేరిన భూ దందాలు, ల్యాండ్ కబ్జాలు

అస్మదీయులకు దోచిపెట్టడమే పనిగా పెట్టుకున్నారు

గాంధీల పేరు చెప్పకుని ఏలుతున్న గజదొంగలు

రాష్ట్రంలో మరో సమాంతర రెవెన్యూ సామ్రాజ్యం

సీఎం రేవంత్‌పై కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు



22ఏ జాబితా అనేది దురుద్దేశంతో చేసిన దుర్మార్గం

'భూ భారతి' పేరుతో ప్రజల భూములకు 'భూ హారతి'

కేవలం భూములను కాజేయడమే పనిగా పెట్టుకున్నారు

బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు ఫైర్

మంత్రి పొంగులేటి రాజీనామాకు హరీష్ రావు డిమాండ్

తెలంగాణ భవన్‌లో 22ఏ భూ బాధితులతో సమావేశం

## పాలనలో స్పీడ్ పెరగాల్సిందే..



నెలరోజుల్లో ఫైళ్లన్నీ ఆన్‌లైన్‌లో ఉండాలి..

జాప్యాన్ని ఏమాత్రం సహించేది లేదు..


ఫైళ్ల జాప్యంపై సీఎం చంద్రబాబు సీరియస్

2

ప్రభాతనవ సింగిడి ప్రతి రంగూ ఓ నిజం
Singidi శనివారం 12 సెప్టెంబర్ 2026

# ఉద్యోగులకు ప్రమాద బీమా

**కోటి రూపాయల బీమా అందిస్తున్నాం**
**ఒక్క రూపాయి ప్రీమియం లేకుండానే బీమా**
**ఈ బీమాతో 12.91 లక్షల మందికి లబ్ది**
**అసెంబ్లీలో డిప్యూటీ సీఎం భట్టి వెల్లడి**



**హైదరాబాద్, సెప్టెంబర్ 11 (సింగిడి):**
రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు, కాంట్రాక్ట, అవుట్‌సోర్సింగ సిబ్బంది సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. శాసన మండలిలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానమిచ్చారు. రాష్ట్ర ఖజానాపై, ఉద్యోగుల వేతనాలపై రూపాయి భారం పడకుండా, మానవీయ కోణంలో దేశంలోనే తొలిసారిగా రూ. కోటి దాకా ఉచిత ప్రమాద బీమా సౌకర్యాన్ని కల్పించినట్లు ఆయన స్పష్టం చేశారు. ఉద్యోగికి అనుకోకుండా ఏదైనా ప్రమాదం జరిగి మరణిస్తే వారి కుటుంబం తీవ్ర ఆర్థిక సంక్షోభంలో పడుతుంది. అటువంటి కుటుంబాలకు జీవితకాల భరోసా కల్పించాలనే ఆలోచనతోనే ఈ పథకాన్ని తీసుకొచ్చాం" అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. ప్రభుత్వం ప్రతి నెలా బ్యాంకుల ద్వారా జీతాలు చెల్లిస్తుందని, బ్యాంకర్లతో చర్చించి వారి వ్యాపార అభివ ద్ధికి అనుగుణంగా ఇన్సూరెన్స్ కంపెనీలతో ఒప్పందం కుదుర్చుకున్నామని వెల్లడించారు. అందుకోసమే ప్రభుత్వం 16 ప్రముఖ బ్యాంకులతో అవగాహన ఒప్పందం కుదుర్చుకుందని, ఈ మేరకు ఆర్థిక శాఖ జీవో నంబర్ 77ను జారీ చేసిందని వివరించారు. ఉద్యోగికి అనుకోకుండా ఏదైనా ప్రమాదం జరిగి మరణిస్తే వారి కుటుంబం తీవ్ర ఆర్థిక సంక్షోభంలో పడుతుంది. అటువంటి కుటుంబాలకు జీవితకాల భరోసా కల్పించాలనే ఆలోచనతోనే ఈ పథకాన్ని తీసుకొచ్చాం" అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. ప్రభుత్వం ప్రతి నెలా బ్యాంకుల ద్వారా జీతాలు చెల్లిస్తుందని, బ్యాంకర్లతో చర్చించి వారి వ్యాపార అభివ ద్ధికి అనుగుణంగా ఇన్సూరెన్స్ కంపెనీలతో ఒప్పందం కుదుర్చుకున్నామని వెల్లడించారు. అందుకోసమే ప్రభుత్వం 16 ప్రముఖ బ్యాంకులతో అవగాహన ఒప్పందం కుదుర్చుకుందని, ఈ మేరకు ఆర్థిక శాఖ జీవో నంబర్ 77ను జారీ చేసిందని వివరించారు. ఈ పథకం ద్వారా ఇప్పటికే 89 ఉద్యోగ కుటుంబాలకు ప్రమాద బీమా పరిహారాన్ని అందించినట్లు డిప్యూటీ సీఎం భట్టి తెలిపారు. ఇందులో సింగరేణిలో 50, విద్యుత్ శాఖ ఉద్యోగులు 15, వివిధ ప్రభుత్వ శాఖల ఉద్యోగులు 24 మంది ఉన్నారన్నారు. శాలరీ, పెన్షన్ అకౌంట్ ప్యాకేజీల ఆధారంగా బీమా ప్రయోజనాలు వర్తిస్తాయని తెలిపారు. ప్రమాదవశాత్తు మరణం, శాశ్వత వైకల్యం సంభవిస్తే ఉచిత బీమా వర్తిస్తుందన్నారు. అంతేకాకుండా విమాన ప్రమాదంలో మరణిస్తే రూ. 2.20 కోట్ల నుంచి రూ. 3 కోట్ల వరకు కవరేజ్ లభిస్తుందని, సాధారణ ప్రమాద మరణానికి కూడా కొన్ని కేటగిరీల్లో రూ. 1.50 కోట్ల కంటే ఎక్కువ బీమా అందుతుందని స్పష్టం చేశారు. రాష్ట్రంలో మొత్తం 12,91,046 మంది ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల వ్యవస్థకు ఉచిత బీమా వర్తిస్తుందని వెల్లడించారు. ఇందులో 5,18,293 మంది రెగ్యులర్ ప్రభుత్వ సిబ్బంది ఉన్నారన్నారు. అలాగే 5,00,158 మంది తాత్కాలిక సిబ్బంది , 2,72,615 మంది పెన్షనర్లు కవర్ అవుతారని వివరించారు. ఈ పథకాన్ని మొదటిగా ఫిబ్రవరి 2024లో సింగరేణి ఉద్యోగులకు, ఆ తర్వాత జూన్ 2024 నుంచి విద్యుత్ శాఖ సిబ్బందికి ప్రారంభించి, ప్రస్తుతం రాష్ట్రంలోని కాంట్రాక్ట, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులతో పాటు అందరికీ వర్తింపజేశామని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు. ఈ మేరకు అన్ని శాఖల అధిపతులకు, కార్యదర్శులకు కూడా స్పష్టమైన ఆదేశాలు జారీ చేశామని సభలో తెలిపారు.

# వేరీజ్ పర్ఫెక్ట్ ఆఫీసర్స్..?

**మొదటి పేజీ తరువాయి**
రౌడీ మూకలు, ప్రజల్లో అనుమానాలకు, భయాందోళనలకు తావిస్తున్నాయి.నేరాన్ని అణచివేయగల సామర్థ్యం పోలీసులకు ఉన్నా.. ఆ సామర్థ్యాన్ని పూర్తిగా ఉపయోగించుకునే వాతావరణం ఉందా అన్నదే ఇప్పుడు అసలు ప్రశ్న.

**ప్రశ్నార్థకంగా పోలీసుల స్వేచ్ఛ.**
ప్రజాప్రతినిధులు పోలీసులను తమ రాజకీయ అవసరాలకు కాకుండా ప్రజల భద్రత కోసం వినియోగించాల్సిన అవసరం ఉంది. శాంతిభద్రతల విషయంలో పోలీసులకు వృత్తిపరమైన స్వేచ్ఛ ఉంటేనే.. సమర్థతకు విలువ ఉంటుంది. లేకపోతే అధికారుల సామర్థ్యం ఫైళ్లకే పరిమితం కావచ్చు. నాయకుల వ్యక్తిగత భద్రత, కార్యక్రమాలు, రాజకీయ అవసరాల చుట్టూ సమర్థులైన అధికారులు ఎక్కువ సమయం గడపాల్సి వస్తే.. వారికి అప్పగించాల్సిన అసలు బాధ్యతలు పక్కకు వెళ్లే ప్రమాదం ఉంది. ప్రజల కోసం పని చేయాల్సిన ఖాకీ.. ఎవరి కోసం పనిచేస్తుందనే సందేహం తలెత్తకూడదంటే ఈ పరిస్థితిలో మార్పు అవసరం.

**నిజమైన 'పోలీసింగ్' ఎక్కడ..?**
పోలీసులపై నిందలు వేయడం ఈ కథనం ఉద్దేశం కాదు. సమర్థులైన పోలీసులు ఉన్నారు. నిజాయితీగా పనిచేసే అధికారులు ఉన్నారు. ప్రాణాలను సైతం లెక్కచేయకుండా విధులు నిర్వర్తిస్తున్న సిబ్బంది ఉన్నారు.అయితే లా అండ్ ఆర్డర్ లో వారు తీసుకునే నిర్ణయాల విషయంలో వారికి ఎంత స్వేచ్ఛ ఉందనేదే అసలు ప్రశ్న. నేరాన్ని ఎదుర్కొనే ఖాకీ చేతులకు రాజకీయ బంధాలు సంకెళ్లుగా మారకూడదు. పైరవీ చేయలేని నిజాయితీపరుడు వెనక్కి వెళ్లి.. పైరవీ చేయగలిగిన వ్యక్తి ముందుకు వస్తే అది ఒక్క అధికారి నష్టమే కాదు.. మొత్తం వ్యవస్థకు నష్టం.

**భయం గుప్పెట్లో సామాన్యులు.**
ఓ పక్క గంజాయి.. మరోపక్క రౌడీయిజం.. మధ్యలో భయపడుతున్న సామాన్యుడు. ఈ పరిస్థితికి ముగింపు పలకాల్సింది పోలీసుల సామర్థ్యాన్ని ప్రశ్నించడం ద్వారా కాదు.. ఆ సామర్థ్యాన్ని పూర్తిస్థాయిలో వినియోగించుకునే స్వేచ్ఛను ఇవ్వడం ద్వారా.

**అందుకే ఇప్పుడు ప్రశ్న— 'పర్ఫెక్ట్ ఆఫీసర్స్' లేరా..? లేక ఉన్న వారిని పనిచేయనివ్వడం లేదా..?**

# తెలంగాణలో నకిలీ పన్నీర్ బంద్

ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ యాక్ట–2006 లోని సెక్షన్ 30(2)(ఎ) కింద ఈ నిర్ణయం తక్షణమే అమల్లోకి వస్తుందని స్పష్టం చేశారు. అసలైన పన్నీర్‌ను ఆవు లేదా గేదె పాలతో తయారు చేస్తారు. అయితే, కొందరు కల్తీ రాయుళ్లు అధిక లాభాల కోసం చుక్క పాలు కూడా వాడకుండా పామాయిల్, చౌకైన వెజిటబుల్ ఫ్యాట్స్, పిండి పదార్థాలు, రసాయనాలు కలిపి అచ్చం పన్నీర్‌లా ఉండే అనలాగ్ పన్నీర్ ను తయారు చేస్తున్నారు. చూడటానికి, రుచికి ఇది అసలు పన్నీర్‌లాగే ఉండటంతో సామాన్య ప్రజలు తేడాను గుర్తించలేకపోతున్నారు. మార్కెట్లో అసలు పన్నీర్ ధరకు సగానికే ఇది లభిస్తుండటంతో హోటళ్లు, బేకరీలు, రోడ్ సైడ్ ఫుడ్ సెంటర్లు వీటిని విచ్చలవిడిగా కొనుగోలు చేసి వినియోగదారులకు వడ్డిస్తున్నాయి. ఈ అనలాగ్ పన్నీర్ వాడకం వెనుక తీవ్రమైన ఆరోగ్య ముప్పు దాగి ఉందని ఆహార భద్రతా నిపుణులు హెచ్చరిస్తున్నారు. వెజిటబుల్ ఫ్యాట్స్, రసాయనాల మిశ్రమంతో కూడిన ఈ కల్తీ పన్నీర్‌ను క్రమంగా తీసుకోవడం వల్ల శరీరంలో కొలెస్ట్రాల్ విపరీతంగా పెరిగిపోయి గుండెజబ్బులు, కాలేయ సమస్యలు , జీర్ణకోశ వ్యాధులు తలెత్తుతాయి. దీర్ఘకాలంలో ఇది క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులకు కూడా దారితీసే ప్రమాదం ఉందని వైద్యులు చెబుతున్నారు. ప్రజా ఆరోగ్యాన్ని కాపాడేందుకు ఆహార భద్రతా టాస్క్‌ఫోర్స్ బ ందాలు క్షేత్రస్థాయిలో విస్త త తనిఖీలకు దిగనున్నాయి. ప్రభుత్వ ఆదేశాలను ఉల్లంఘించి అనలాగ్ పన్నీర్‌ను తయారు చేసినా, హోటళ్లకు సరఫరా చేసినా లేదా విక్రయించినా బాధ్యులపై ఆహార భద్రతా చట్టం కింద కఠినమైన క్రిమినల్ కేసులు నమోదు చేసి జైలుకు పంపుతామని కమిషనర్ తీవ్ర హెచ్చరిక చేశారు. అయితే, పూర్తి నిబంధనల ప్రకారం స్వచ్ఛమైన పాలతో తయారయ్యే సాధారణ డెయిరీ పన్నీర్ విక్రయాలకు ఈ నిషేధంతో ఎలాంటి సంబంధం లేదని అధికారులు స్పష్టత ఇచ్చారు. హోటళ్లు, రెస్టారెంట్లు తాము వాడుతున్న పన్నీర్ నాణ్యతను నిరూపించుకోవాల్సిన బాధ్యత వారిపైనే ఉంటుందని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఫుడ్ సేఫ్టీ అధికారులు ఇప్పటికే హోటళ్లు, తయారీ ప్రాసెసింగ్ ప్లాంట్లపై ఆకస్మిక దాడులు ప్రారంభించారు. రసాయనాలతో పన్నీర్ తయారు చేసే ముఠాల సమాచారం సేకరిస్తూ శాంపిళ్లను ల్యాబ్‌లకు పంపుతున్నారు. ప్రజలు కూడా ఆహార నాణ్యత విషయంలో అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద ఫుడ్ సెంటర్లపై ఆహార భద్రతా శాఖకు టోల్ ఫ్రీ నంబర్ లేదా ఆన్‌లైన్ ద్వారా ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ నిర్ణయంతో నగరంలో కల్తీ పన్నీర్ దందాకు అడ్డుకట్ట పడుతుందని సగటు పౌరులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# రైతుల మోటార్లకు మీటర్లు పెట్టబోం

రాష్ట్రంలో విద్యుత్ సరఫరా వ్యవస్థను అప్‌గ్రేడ్ చేయడానికే కేంద్ర ప్రభుత్వం తెచ్చిన ఆర్‌డీఎస్ఎస్ పథకాన్ని వినియోగించుకుంటామన్నారు. అందులో ఎక్కడా వ్యవసాయ మోటర్లకు మీటర్లకు పెట్టాలనే నిబంధన లేదని భట్టి విక్రమార్క తెలిపారు. అలాంటి భయాందోళన స ష్టించవద్దని ఆయన సూచించారు. థర్మల్‌తో పాటు సోలార్ విద్యుత్ ఉత్పత్తి పెంచుకుంటూ వెళ్లాల్సిన అవసరముందని భట్టి విక్రమార్క తెలిపారు.రాష్ట్రంలోని 29 లక్షల వ్యవసాయ పంపుసెట్లకు ఉచిత విద్యుత్ అందించడానికి ప్రభుత్వం ఏటా రూ.14,000 కోట్లు, 53 లక్షల గ హ వినియోగదారులకు 200 ఉచిత విద్యుత్ కోసం 5,000 కోట్లు చెల్లిస్తోందని భట్టి విక్రమార్క తెలిపారు. ఈ విధంగా కేవలం సబ్సిడీల రూపంలోనే ఏటా దాదాపు రూ.19,000 కోట్లు ఖర్చవుతోందని ఆయన వివరించారు. ఈ నిధులను సోలరైజేషన్ వైపు మళ్లిస్తే ఖజానాపై భారం తగ్గడంతో పాటు రైతులు స్వయంసమ ద్ధి సాధిస్తారన్నారు. పగటిపూట లభించే సోలార్ విద్యుత్ రాత్రివేళ అందుబాటులో ఉండనందున, ఎంపిక చేసిన గ్రామాల్లో బ్యాటరీ స్టోరేజ్ సిస్టమ్స్‌తో మైక్రో గ్రిడ్లను నిర్మిస్తున్నట్లు భట్టి విక్రమార్క తెలిపారు. సోలార్ విద్యుత్‌తో పాటు బ్యాటరీ స్టోరేజ్ ద్వారా గ్రామాలకు విద్యుత్ ఇచ్చే 'మైక్రో గ్రిడ్' ప్రాజెక్టులను ప్రయోగాత్మకంగా(పైలట్) చేపట్టామని ఆయన మండలిలో వివరించారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే వీజీఎఫ్ ద్వారా 3సార్లు టెండర్లు పిలిచినా, బ్యాటరీ స్టోరేజ్ ఖర్చులు ఎక్కువగా ఉండటం వల్ల కాంట్రాక్టర్లు ముందుకు రాలేదని పేర్కొన్నారు. భవిష్యత్తులో సాంకేతికత పెరిగి బ్యాటరీ ధరలు తగ్గితే ఈ ప్రాజెక్టులు వేగవంతమవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌కు తగినట్లుగా పర్యావరణహితమైన హరిత ఇంధన రంగాన్ని బలోపేతం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. శాసనమండలిలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానం ఇస్తూ తెలంగాణ క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ–2025 విశేషాలను వివరించారు. గత ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 2014 నాటికి రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ కేవలం 15,497 మెగావాట్లుగా మాత్రమే ఉండేదని, అయితే సెప్టెంబర్ 9 నాటికి అది 19,543 మెగావాట్లకు చేరిందని భట్టి విక్రమార్క వెల్లడించారు. వివిధ కారణాల రీత్యా ఈ ఏడాది డిమాండ్ 20,000 నుంచి 21,000 మెగావాట్లకు పెరిగే అవకాశం ఉందని, ఈ భవిష్యత్ అవసరాలను ద ష్టిలో ఉంచుకునే సాంప్రదాయ, సాంప్రదాయేతర ఇంధన వనరులను సమన్వయం చేస్తూ ఈ నూతన పాలసీని తెచ్చినట్లు తెలిపారు.

# రేవంత్ డైరెక్షన్‌లోనే అంతా జరిగింది

ఈ ఘటనపై ఆమె జాతీయ మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్‌తో పాటు జాతీయ మానవ హక్కుల కమిషన్ సభ్యులకు ఫిర్యాదు చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడిన ఆమె, తెలంగాణ అసెంబ్లీ గేటు వద్ద జరిగిన ఘటనలు దేశంలోనే ఎక్కడాలేని విధంగా కౌరవసభను తలపించాయని మండిపడ్డారు. ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కు ప్రతిపక్షాలకు ఉంటుందని, అయితే 30 ఏళ్లుగా రాజకీయాల్లో ఉన్న తమను శాసనసభ లోపలికి వెళ్లకుండా పోలీసులు అడ్డుకున్నారని సబితా ఇంద్రారెడ్డి వాపోయారు. కనీసం మహిళా ప్రజాప్రతినిధులనైనా సభలోకి అనుమతించాలని విన్నవించినా పోలీసులు పట్టించుకోలేదని, మహిళా ఎమ్మెల్యేల జుట్టు పట్టుకుని లాగడమే కాకుండా, పురుష ఎమ్మెల్యేలను కిందపడేసి తొక్కేశారని ఆరోపించారు. ఈ తోపులాటలోనే మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి కిందపడిపోయారని గుర్తుచేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యక్ష ఆదేశాలతోనే పోలీసు బలగాలు తమపై ఈ స్థాయిలో విరుచుకుపడ్డాయని ఆమె సంచలన వ్యాఖ్యలు చేశారు. శాసనసభ లోపలైనా ఈ దాడిపై ప్రభుత్వం చర్చ జరుపుతుందని, సీఎం లేదా హోంమంత్రి బాధ్యత వహించి మాట్లాడతారని భావించామని, కానీ దాడులకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోకపోగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపైనే ఎదురు కేసులు బనాయించారని సబిత ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళా ఎమ్మెల్యేలను లైంగికంగా వేధించారంటూ అసత్య ఫిర్యాదులు చేయించడం, కేసీఆర్ నివాసం వద్దకు నిరసనకారులను పంపడం వంటివన్నీ సీఎం రేవంత్ రెడ్డి డైరెక్షన్‌లోనే జరిగాయని ఆరోపించారు. రాష్ట్రంలో న్యాయం జరగకపోవడం వల్లే తాము ఢిల్లీకి వచ్చి జాతీయ కమిషన్లను ఆశ్రయించాల్సి వచ్చిందని, ఇది తెలంగాణ ప్రభుత్వానికి సిగ్గుచేటని వ్యాఖ్యానించారు. వంద రోజుల్లో ఇస్తామన్న హామీలను నెరవేర్చడంలో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం, ప్రశ్నిస్తున్న ప్రతిపక్షాల గొంతు నొక్కేందుకు మహిళా కానిస్టేబుళ్లను అడ్డుపెట్టుకుని 'శిఖండి రాజకీయాలు' చేస్తోందని ధ్వజమెత్తారు. 22ఏ పేరుతో కోటి ఎకరాలను నిషేధిత జాబితాలో చేర్చి భారీ భూదందాకు తెరలేపారని విమర్శించారు. కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీలకు ఈ దాడుల ఘటనలపై సమగ్ర లేఖలు రాస్తున్నామని, కాంగ్రెస్ నాయకత్వం దీనిపై వెంటనే స్పందించి సమాధానం చెప్పాలని సబితా ఇంద్రారెడ్డి డిమాండ్ చేశారు.

# తమ్ముడు.. లెట్స్ డూ కుమ్ముడు

**హైదరాబాద్, సెప్టెంబర్ 11 (సింగిడి):**
తెలంగాణ భవన్‌లో సెక్షన్ 22ఏ భూ బాధితులతో జరిగిన సమావేశంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. తమ్ముడు.. లెట్స్ డూ కుమ్ముడు అన్న రీతిలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చెట్టాపట్టాల్‌వేసుకుని రాష్ట్రాన్ని దోచేసుకుంటున్నారని ఆరోపించారు. కొండల్, తొండల్, అనకొండల్ అంటూ రేవంత్ రెడ్డి సోదరుడు అనుముల కొండల్ రెడ్డి, పొంగులేటి వర్గీయులను ఉద్దేశించి సంచలన వ్యాఖ్యలు చేశారు. రేవంత్ అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో భూ దందాలు, ల్యాండ్ కబ్జాలు పరాకాష్ఠకు చేరాయని, అస్మదీయులకు దోచిపెట్టడమే పనిగా పెట్టుకున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో అధికారికంగా ఒక రెవెన్యూ వ్యవస్థ ఉంటే.. తెరవెనుక అద శ్య శక్తులతో కూడిన మరో సమాంతర రెవెన్యూ సామ్రాజ్యం నడుస్తోందని కేటీఆర్ సంచలన ఆరోపణ చేశారు. ఫైళ్లు ఎవరి ఆదేశాల మేరకు కదులుతున్నాయో, అసైన్డ్ భూములు ఎవరి జేబుల్లోకి వెళ్తున్నాయో అర్థం కాని పరిస్థితి ఏర్పడిందన్నారు. లగచర్లలో తమ అల్లుడికి భూములు కట్టబెట్టడానికి గిరిజనుల పొలాలను గుంజుకున్నారని, హైదరాబాద్ చుట్టూ ఉన్న రూ. వేల కోట్ల విలువైన 10 వేల ఎకరాల భూములపై సీఎం రేవంత్ రెడ్డి కన్ను పడిందని విమర్శించారు. ముసుగులోనూ, ఫ్యూచర్ సిటీ పేరుతోనూ పెద్ద ఎత్తున రియల్ దందాకు తెరలేపారని దుయ్యబట్టారు. కేసీఆర్ హయాంలో కొంగరకలాన్‌కు ఫాక్స్‌కాన్ వంటి దిగ్గజ కంపెనీ తెచ్చి ప్రాంతపు రూపురేఖలు మార్చితే, రేవంత్ రెడ్డి మాత్రం రూ. 200 కోట్ల విలువైన భూమిని తన తమ్ముడికి చెందిన కంపెనీకి కేవలం రూ. 7 కోట్లకే అడ్డికి పావుశేరు లెక్కన కట్టబెట్టారని కేటీఆర్ ఆరోపించారు. రూ. 1,000 కోట్ల మాయాజాలానికి తెరతీసి కొంగరకలాన్ భూములను కాజేసే కుట్ర జరుగుతోందన్నారు. భూములు ఇచ్చేందుకు నిరాకరించిన సామాన్యుల స్థలాలను ఉద్దేశపూర్వకంగానే నిషేధిత జాబితా అయిన 22ఏ కింద పెట్టి వేధిస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణ రాకముందు రియల్ ఎస్టేట్ రంగానికి ఎలాంటి భరోసా లేదని, కానీ కేసీఆర్ అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే నీరు, విద్యుత్ సమస్యలను తీర్చి భూముల విలువను ఊహించని స్థాయికి తీసుకెళ్లారని కేటీఆర్ గుర్తుచేశారు. ఒకప్పుడు ఎకరం రూ. 5 లక్షలు ఉన్న భూమి కేసీఆర్ హయాంలో రూ. 50 లక్షలకు పెరిగిందని, దీంతో ప్రజలు భూమిపై పెట్టుబడులు పెట్టేందుకు ధైర్యంగా ముందుకు వచ్చారని తెలిపారు. కానీ ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో భూమి కనిపిస్తే బుక్క పెట్టు.. జాగా కనిపిస్తే పాగా వేరు అనే చందంగా దందాలు నడుస్తున్నాయని విమర్శించారు. గాంధీల పేరు చెప్పుకుని రాష్ట్రాన్ని ఏలుతున్న లీడర్లు గజదొంగల్లా మారారని ఆరోపించారు.



## మూసీ ప్రాజెక్టుపై అడ్డంకులు

**రాష్ట్ర ప్రభుత్వానికి నోటీసులు జారీ**
**విచారణ అక్టోబర్ 16కు వాయిదా**

**హైదరాబాద్, సెప్టెంబర్ 11 (సింగిడి):**
తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టుకు మరోసారి న్యాయపరమైన అడ్డంకులు ఎదురయ్యాయి. ఈ ప్రాజెక్టుకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన పర్యావరణ అనుమతులను సవాల్ చేస్తూ కొందరు రిటైర్డ్ ఇంజినీర్లు చెన్నైలోని 'నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్' (ఎన్జీటీ) దక్షిణాది బెంచ్‌ను ఆశ్రయించారు. ఈ అప్పీల్‌పై విచారణ జరిపిన ట్రిబ్యునల్, ప్రతివాదిగా ఉన్న తెలంగాణ ప్రభుత్వానికి అధికారికంగా నోటీసులు జారీ చేసింది. మూసీ ప్రక్షాళన పనులకు సంబంధించిన పర్యావరణ నిబంధనలు మరియు అనుమతుల్లో స్పష్టమైన లోపాలు ఉన్నాయని పిటిషనర్లు తమ పిటిషన్‌లో ఆరోపించారు. మూసీ పరివాహక ప్రాంతం మొత్తం 55 కిలోమీటర్ల మేర విస్తరించి ఉంటే, కేవలం 20 కిలోమీటర్ల పరిధిలో మాత్రమే అధ్యయనం చేయడం సరికాదని పేర్కొన్నారు. అంతేకాకుండా, ఇదే ప్రాంతంలో ప్రముఖ 'మ గవాణి జాతీయ పార్కు' కూడా ఉన్న విషయాన్ని వారు ట్రిబ్యునల్ ద ష్టికి తీసుకువచ్చారు. ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్ జలాశయాల పరిసర ప్రాంతాలలో భారీ నిర్మాణాలు చేపట్టాలన్న ప్రభుత్వ నిర్ణయంపై రిటైర్డ్ ఇంజినీర్లు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఆ ప్రాంతంలో వాణిజ్య సముదాయాల ఏర్పాటు నిర్మాణ పర్యావరణ సమతుల్యతను దెబ్బతీస్తుందని వాదించారు. ఈ ప్రాజెక్టు వల్ల భవిష్యత్తులో పర్యావరణంపై పడే దుష్ప్రభావాలను సమగ్రంగా విశ్లేషించాల్సిన అవసరం ఉందని పిటిషనర్లు స్పష్టం చేశారు. పిటిషన్‌ను పరిశీలించిన ఎన్జీటీ.. పర్యావరణ అనుమతుల జారీ, ప్రాజెక్టు అమలుకు సంబంధించిన పూర్తి వివరాలను తమ ముందుంచాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. మూసీ ప్రాజెక్టుపై గతంలోనూ కొద్దికాలం క్రితం న్యాయపరమైన వివాదాలు నడిచినా, ఇప్పుడు తాజా పిటిషన్ దాఖలు కావడంతో ఈ వ్యవహారం రాజకీయంగా కూడా తీవ్ర చర్చనీయాంశమైంది. ఈ అప్పీల్‌పై తదుపరి విచారణను ఎన్జీటీ అక్టోబర్ 16వ తేదీకి వాయిదా వేసింది.

## విద్యే జీవితాన్ని మారుస్తుంది

ప్రస్తుతం రాష్ట్రంలోని 28,163 ప్రభుత్వ విద్యాసంస్థల్లో 28.77 లక్షల మంది విద్యార్థులు చదువుతున్నారని వివరించారు. వీరికి 1.57 లక్షల మంది సిబ్బంది సేవలు అందిస్తున్నారని చెప్పారు. జెన్ జీతో పాటు జెన్ ఆల్ఫా, జెన్ బీటా తరాల భవిష్యత్తును తరగతి గదుల్లోనే తీర్చిదిద్దుతామని అన్నారు. ఉపాధ్యాయుల నియామకంలో తమ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని రేవంత్‌రెడ్డి తెలిపారు. గత ప్రభుత్వం పదేళ్లలో 7,857 మంది టీచర్లను మాత్రమే నియమించిందని చెప్పారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే 11 వేల టీచర్ పోస్టులకు నోటిఫికేషన్ ఇచ్చామని వెల్లడించారు. ఎలాంటి అవినీతికి అవకాశం లేకుండా 55 రోజుల్లో 10,600 మంది ఉపాధ్యాయులకు నియామక పత్రాలు అందించామని తెలిపారు. రైట్ టు ఎడ్యుకేషన్ ప్రకారం 30 మంది విద్యార్థులకు ఒక టీచర్ ఉండాలి, తెలంగాణలో 17 మందికే ఒక ఉపాధ్యాయుడు ఉన్నారని వివరించారు. విద్యా రంగానికి గతంలో తగ్గుతూ వచ్చిన బడ్జెట్ కేటాయింపులను తమ ప్రభుత్వం పెంచుతోందని సీఎం చెప్పారు. ఈ అసెంబ్లీ సభ్యులు ఇచ్చిన సూచనలపై ప్రత్యేక సమీక్ష నిర్వహించి విద్యా రంగాన్ని మరింత బలోపేతం చేస్తామని హామీ ఇచ్చారు. అంతర్జాతీయ స్థాయిలో పోటీ పడేలా తెలంగాణ విద్యార్థులను తయారు చేయడమే లక్ష్యమన్నారు. దేశంలో ప్రతిష్టాత్మక విద్యాసంస్థలకు పునాదులు వేసిన పండిట్ నెహ్రూ ఆలోచనలతో ముందుకు సాగుతామని తెలిపారు. భవిష్యత్ తరాలకు మెరుగైన విద్య అందించడమే ప్రభుత్వ ప్రధాన ప్రాధాన్యత అని రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు.

## ఓటర్ల జాబితా సవరణ.. పలువురు ప్రముఖులకు ఈసీ నోటీసులు

**హైదరాబాద్, సెప్టెంబర్ 11 (సింగిడి):**
కేంద్ర ఎన్నికల సంఘం దేశవ్యాప్తంగా చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (సర్) ప్రక్రియలో భాగంగా హైదరాబాద్‌కు చెందిన పలువురు సినీ, క్రీడా రంగాల ప్రముఖులకు నోటీసులు జారీ అయినట్లు తెలుస్తోంది. వీరిలో హీరోయిన్ సమంత, హీరో విజయ్ దేవరకొండ, మాజీ క్రికెటర్ వీవీఎస్ లక్ష్మణ్ వంటి వారు ఉన్నట్లు సమాచారం. ఓటర్ల జాబితాలోని వివరాల పరిశీలన నిమిత్తం ఈ నోటీసులు జారీ చేసినట్లు అధికారులు చెబుతున్నారు. ఈ జాబితాలో నటుడు మహేశ్ బాబు, ఆయన భార్య నమ్రత, ప్రముఖ దర్శకుడు ఎస్.ఎస్. రాజమౌళి, నటుడు వెంకటేశ్, ఆయన కుమార్తెలు, నటుడు ఆనంద్ దేవరకొండలతో పాటు క్రీడాకారులు సైనా నెహ్వాల్, మిథాలీ రాజ్, పుల్లెల గోపీచంద్ కూడా ఉన్నట్లు సమాచారం. ఫార్మా దిగ్గజం మురళీ క ష్ణ ప్రసాద్ దివి, మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ సతీమణి ఉపాసన కొణిదెల పేర్లు కూడా ఈ జాబితాలో ఉన్నట్లు తెలుస్తోంది. ఓటర్ల పేర్లు లేదా వారి చిరునామాల్లోని పేర్లలో వ్యత్యాసాలు ఉండటం, పాత రికార్డులతో ప్రస్తుత వివరాలు సరిపోలకపోవడం వంటి కారణాలతో ఈ నోటీసులు పంపినట్లు అధికారులు పేర్కొంటున్నారు. కొన్ని సందర్భాల్లో నిర్దిష్టమైన కారణం ఏదీ పేర్కొనకుండా కూడా వార్తలు వస్తున్నాయి. నోటీసులు అందుకున్న వారు నేరుగా హాజరై తమ వివరాలను సరిచూసుకోవచ్చని లేదా అవసరమైన పత్రాలను సమర్పించి పొరపాట్లను సరిదిద్దుకోవచ్చని ఎన్నికల అధికారులు సూచిస్తున్నారు. ఒకవేళ వ్యక్తిగతంగా హాజరు కాలేని పక్షంలో తమ తరఫున ప్రతినిధులను పంపేందుకు కూడా అవకాశం కల్పించారు. అయితే, నోటీసు జారీ అయినంత మాత్రాన ఓటు హక్కు రద్దయినట్లు కాదని, ఇది కేవలం ధ్రువీకరణ ప్రక్రియలో ఒక భాగం మాత్రమేనని అధికారులు స్పష్టం చేస్తున్నారు. ఈ ప్రత్యేక సవరణ ప్రక్రియ దేశవ్యాప్తంగా సాగుతోంది. కర్ణాటకలోనూ ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు నందన్ నీలేకని, జెరోధా వ్యవస్థాపకులు నితిన్, నిఖిల్ కామత్‌లకు కూడా ఇలాంటి నోటీసులే అందాయి. ఇదే క్రమంలో ప్రముఖ శాస్త్రవేత్త, భారతరత్న సీఎన్ఆర్ రావుకు కూడా నోటీసు జారీ అయిందన్న వార్తలను ఎన్నికల సంఘం ఖండించింది.

## తెలంగాణ రాజకీయాల్లో కీలక పరిణామం

గతంలో తలెత్తిన కొన్ని వ్యక్తిగత అంశాలు మరియు అంతర్గత విభేదాలను పూర్తిగా పక్కనపెట్టి, భవిష్యత్తులో పార్టీ కార్యక్రమాల్లో తిరిగి ఉత్సాహంగా, చురుగ్గా పాల్గొనాలని మీనాక్షి నటరాజన్ ఆమెకు గట్టిగా సూచించినట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిఫార్సు మేరకు గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా, కొండా సురేఖను మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేసిన విషయం విదితమే. ఆ తర్వాత జరుగుతున్న ప్రస్తుత అసెంబ్లీ సమావేశాలకు ఆమె హాజరుకాకపోవడం కాంగ్రెస్ పార్టీలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ నేపథ్యంలోనే పార్టీ అధిష్ఠానం ఆదేశాల మేరకు ఇన్‌ఛార్జ్ స్వయంగా రంగంలోకి దిగి ఆమెతో మాట్లాడినట్లు తెలుస్తోంది.

## కులగణన ఒక 'ఎక్స్ రే'

**హైదరాబాద్, సెప్టెంబర్ 11 (సింగిడి):**
దేశంలో సామాజిక అసమానతలను తొలగించి బలహీన వర్గాలకు న్యాయం చేయాలంటే జనగణనలో కులగణనను తప్పనిసరిగా చేర్చాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. కులగణన చేద్దామా వద్దా అనే విషయాన్ని బీజేపీ సభ్యులు సూటిగా చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించిన సామాజిక, ఆర్థిక, రాజకీయ సర్వేను ఆదర్శంగా తీసుకుని, దేశవ్యాప్తంగా కూడా ఇలాంటి సమగ్ర సర్వే నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్ర అసెంబ్లీలో జనగణన, కులగణన అంశంపై జరిగిన చర్చలో ఆయన మాట్లాడారు. కులగణన అనేది కులాలకు, రాజకీయ పార్టీలకు సంబంధించిన అంశం కాదని, సమాజ శ్రేయస్సుకు సంబంధించిన విషయమని పేర్కొన్నారు. సమాజంలో నెలకొన్న అసమానతలను సరిచేయాలంటే ముందుగా వాటి తీవ్రతను, స్వభావాన్ని తెలుసుకోవాల్సి ఉంటుందని, అందుకు కులగణన ఎంతో కీలకమని అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రవ్యాప్తంగా సామాజిక, ఆర్థిక, రాజకీయ పరిస్థితులపై సమగ్ర సర్వే నిర్వహించిందని భట్టి తెలిపారు.



## ప్రపంచ జీడీపీలో 40 శాతానికి పైగా బ్రిక్స్ వాటా

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 11 (సింగిడి)**
ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో బ్రిక్స్ దేశాల ప్రాధాన్యం వేగంగా పెరుగుతోందని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ అన్నారు. ప్రపంచ జీడీపీలో బ్రిక్స్ దేశాల వాటా 40 శాతానికి పైగా ఉందని చెప్పారు. జీ7 దేశాల వాటా 29 శాతమేనని తెలిపారు. న్యూఢిల్లీలో శుక్రవారం జరిగిన 'బ్రిక్స్ బిజినెస్ ఫోరం'లో పుతిన్ మాట్లాడారు. గత ఐదేళ్ల గణాంకాలను ఆయన ప్రస్తావించారు. ప్రపంచ ఆర్థిక వృద్ధిలో సగానికి పైగా బ్రిక్స్ దేశాల నుంచే వచ్చిందన్నారు. అదే సమయంలో జీ7 దేశాల వాటా 18 శాతంగా ఉందని చెప్పారు. బ్రిక్స్ ఎదుగుదలను పాశ్చాత్య దేశాలు గమనిస్తున్నాయని పుతిన్ అన్నారు. తమ పోటీ సామర్థ్యాన్ని పెంచుకునేందుకు అవి ప్రయత్నిస్తున్నాయని చెప్పారు. ఈ పోటీ కొన్ని సందర్భాల్లో అసహ్యకర స్థాయికి చేరుతోందని వ్యాఖ్యానించారు. బ్రిక్స్ దేశాల కోసం కొత్త పెట్టుబడి వేదికను ఏర్పాటు చేయాలని పుతిన్ ప్రతిపాదించారు.

## బొల్లారం ఆయుధాల చోరీ కేసు..

ఆగస్టు 31న జరిగిన ఈ ఆయుధాల దొంగతనంలో బెల్ ఆఫ్ ఆర్మ్స్ ఇన్ ఛార్జ్, అమ్యునేషన్ సెక్షన్ ఇన్ ఛార్జ్ సహకారం ఉన్నట్లు విచారణలో తేలింది. మొదట బెల్ ఆఫ్ ఆర్మ్స్‌లోకి ప్రత్యక్షంగా ప్రవేశ అర్హత ఉన్న 16 మందిపై ద ష్టి సారించిన అధికారులు, సుదీర్ఘ సాంకేతిక విచారణ చేపట్టారు. ఈ క్రమంలో హవాల్దార్లు టి.పి.ఎస్. రావు, మల్లేశ్ అలియాస్ రాజుల ప్రవర్తన అనుమానాస్పదంగా కనిపించడంతో వారిపై నిఘా పెట్టారు. విచారణ సమయంలో మల్లేశ్ అధికారులను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేసినప్పటికీ, సాంకేతిక ఆధారాలతో నిలదీయడం, అధికారులు అతడి భార్యకు పరిస్థితి వివరించడంతో అసలు నిజం బయటపడింది. భార్య గట్టిగా ప్రశ్నించడంతో మల్లేశ్ ఆయుధాల దొంగతనం ఒప్పుకున్నాడు. దర్యాప్తు వివరాల ప్రకారం.. నిందితుడు మల్లేశ్ ఆగస్టు 28, 29 తేదీల్లో ఆయుధాగారం వద్ద రెక్కీ నిర్వహించి, రాత్రి వేళల్లో సీసీ కెమెరాలు లేని మార్గాలను గుర్తించాడు. ఆగస్టు 30న కార్గిల్ గేట్ నుంచి లోపలికి వచ్చి పరిస్థితులను గమనించి, 31వ తేదీన పక్కా ప్రణాళికతో ఆయుధాలను చోరీ చేశాడు. ఆర్మీ నుంచి తనను అకారణంగా తొలగించారన్న కోపంతోనే మల్లేశ్ ఈ చర్యకు పాల్పడినట్లు ప్రాథమికంగా భావిస్తున్నారు. ఆయుధాలను చోరీ చేశాక మొదట ఒక చోట పాతిపెట్టి, ఆ తర్వాత మరో ప్రాంతానికి ఎందుకు మార్చాడనే కోణంలో లోతైన విచారణ సాగుతోందని డీజీపీ వివరించారు.

## పాలనలో స్పీడ్ పెరగాల్సిందే

**అమరావతి, సెప్టెంబర్ 11 (సింగిడి):**
ప్రభుత్వ దస్త్రాల పరిష్కారంలో జాప్యాన్ని ఏ మాత్రం సహించేది లేదని, పాలనలో వేగం పెంచాలని సీఎం చంద్రబాబు అధికారులను గట్టిగా హెచ్చరించారు. మంత్రులు, కార్యదర్శులు, కలెక్టర్లు ఫైళ్లను వీలైనంత వేగంగా క్లియర్ చేయాలని స్పష్టం చేశారు. అమరావతిలో జరిగిన 8వ జిల్లా కలెక్టర్ల సదస్సులో ఆయన పరిపాలనపై పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. సకాలంలో దస్త్రాలను పరిష్కరించకుండా జాప్యం చేస్తున్న కొందరు అధికారుల తీరుపై సీఎం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రెండు రోజుల్లోపు ఫైళ్లు క్లియర్ చేసిన వారిని అభినందిస్తూనే, గంటల వ్యవధిలోనే పూర్తి చేసిన వారిని ప్రత్యేకంగా ప్రశంసించారు. ఈ సమావేశానికి కొందరు ఉన్నతాధికారులు గైర్హాజరు కావడంపై ముఖ్యమంత్రి తీవ్ర అసంత ప్తి వ్యక్తం చేశారు. వారి నుంచి వివరణ తీసుకోవాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్‌ను ఆదేశించారు. పరిపాలనలో జవాబుదారీతనం ముఖ్యమని, ఐఏఎస్ అధికారుల పనితీరుపై 360 డిగ్రీల నివేదికను అందరి అభిప్రాయాలతో రూపొందిస్తామని తెలిపారు. కార్యదర్శులు తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో పర్యటించి, ప్రజల నుంచి నేరుగా అభిప్రాయాలు సేకరించాలని, అప్పుడే పనితీరును మెరుగుపరుచుకోగలమని సూచించారు. ప్రభుత్వ కార్యకలాపాల్లో పారదర్శకత, వేగం కోసం కీలక నిర్ణయం తీసుకున్నారు. నెల రోజుల్లో అన్ని శాఖల దస్త్రాలను పూర్తిగా ఆన్‌లైన్‌లోకి మార్చాలని స్పష్టం చేశారు.

# ఆపదలో ఉన్నవారికి ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అండ

**2.75 లక్షల విలువైన ఎల్ ఓ సి చెక్ మంజూరు**

**ఎల్ఓసి పత్రాలు అందజేసిన మాజీ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాసరెడ్డి**



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 11(సింగిడి) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, ప్రగతినగర్‌కు చెందిన గొల్ల అశోక్ యాదవ్ అనారోగ్యంతో బాధపడుతూ వైద్య చికిత్స పొందుతున్నారు. ఈ విషయం కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ ఎల్పీ విప్ కేపీ వివేకానంద్ దృష్టికి తీసుకురాగా, ఆయన వెంటనే స్పందించి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా 2.75 లక్షల ఆర్థిక సహాయం మంజూరు చేయించారు. ఎమ్మెల్యే ద్వారా మంజూరైన 2.75 లక్షల విలువైన ఎల్ ఓ సి పత్రాలను గురువారం భౌరంపేట్ మాజీ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి గొల్ల అశోక్ యాదవ్ కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు అండగా నిలుస్తూ, వైద్య చికిత్స కోసం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక సహాయం అందేలా కృషి చేస్తున్న ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ కు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి, అవసరమైన సహాయం అందేలా ఎల్లప్పుడూ కృషి చేస్తామని ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు దర్శన్ యాదవ్, వికాస్ యాదవ్, సమ్మయ్య, గొల్ల అశోక్ యాదవ్ కుటుంబ సభ్యులు, పాల్గొన్నారు.

## భూముల రీ - సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

**కలెక్టర్ హైమావతి**



**సిద్దిపేట, సెప్టెంబర్ 11(సింగిడి) :** భూముల రీ-సర్వేను మార్గదర్శకాలకు అనుగుణంగా పకడ్బందీగా నిర్వహించాలనీ రైతుల సమక్షంలో భూ హద్దులు, కోఆర్డినేట్లను ఖచ్చితంగా నమోదు చెయ్యాలని జిల్లా కలెక్టర్ హైమావతి సర్వే అధికారులను ఆదేశించారు. చిన్నకోడూర్ మండలం చెర్ల అంకిరెడ్డి పల్లి గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద నిర్వహించిన భూ భారతి - భూ సర్వే, రీ-సర్వే అవగాహన కార్యక్రమా నికి జిల్లా కలెక్టర్ జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్ తో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూముల సర్వే 1935 సంవత్సరంలో జరిగింది మళ్లీ 2026 సంవత్సరంలో భూ సర్వే చేస్తున్నట్లు తెలిపారు. వాస్తవానికి ప్రతి 25 సంవత్సరాలకు ఒకసారి భూముల సర్వే నిర్వహించాల్సి ఉంటుందనీ తెలిపారు. ప్రభుత్వం ఈ రి-సర్వే కోసం ఆరు ఏడు లక్షలతో అధునాతన పద్ధతులు సర్వే చేయడానికి రోవర్స్ లను కొనుగోలు చేసిందని, దీనివల్ల అత్యంత ఖచ్చితత్వంతో భూములను కొలిచి పగడ్బందీగా హద్దులను ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. భూములలో కొనుగోలు చేయడం అమ్మడం మూలంగా సర్వే నంబర్లలో సబ్ నెంబర్లు మారడం, పట్టా ఒకరిది కబ్జాదారులు ఒకరుగా ఉన్నాయని ఇలాంటి సమస్యలకు ఈ రీ-సర్వేలో ఖచ్చితమైన పరిష్కారాన్ని సూచిస్తున్నట్లు అందుకుగాను రైతులు, అధికారులకు సహకారం అందించాలని తెలిపారు. రీ సర్వే ద్వారా అనేక భూ సమస్యలకు పరిష్కారం లభించే అవకాశం ఉన్నందున ప్రక్రియను అత్యంత పారదర్శకంగా, ఖచ్చితత్వంతో నిర్వహించాలని సూచించారు. రీ సర్వే చేపట్టే ముందు రైతులకు ముందుగానే సమాచారం అందించాలని, రైతుల సమక్షంలోనే భూముల సర్వే ప్రక్రియను నిర్వహించాలని ఆదేశించారు. ప్రతి భూమి హద్దులను, కోఆర్డినేట్లను ఖచ్చితంగా గుర్తించి నమోదు చేయాలని సూచించారు. రీ సర్వేలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తున్నందున భూముల హద్దులు, కోఆర్డినేట్ల నమోదులో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా చర్యలు చేపట్టాలని తెలిపారు. రీ సర్వే పూర్తయిన అనంతరం ప్రతి రైతుకు వారి భూమికి సంబంధించిన మ్యాప్‌ను ఖచ్చితమైన కోఆర్డినేట్లతో అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. భవిష్యత్తులో భూ వివాదాలకు అవకాశం లేకుండా రీ సర్వే ప్రక్రియను నాణ్యతతో పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సర్వే ల్యాండ్ అధికారి సుదర్శన్, సర్పంచ్ గాలిపల్లి అనిల్, తహసిల్దార్ సలీం, సర్వే అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## కొలన్ సులోచన మృతికి మల్లు రవి, హరివర్ధన్ రెడ్డి సంతాపం



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 11(సింగిడి) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి మాతృమూర్తి, కీ.శే. కొలన్ సులోచన బుధవారం అకాల మరణం చెందడంతో ఆయన నివాసానికి పలువురు ప్రముఖులు విచ్చేసి సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా నాగర్‌కర్నూల్ ఎంపీ డా. మల్లు రవి, మేడ్చల్-మల్కాజ్‌గిరి మాజీ డీసీసీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి లు కొలన్ హన్మంత్ రెడ్డి ని పరామర్శించి, సులోచనమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. సులోచన మృతి పట్ల వారు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమం లో సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## గణేష్ ఉత్సవాల సందర్భంగా ఎస్పీ స్నేహ మెహ్రా ప్రత్యేక సలహాలు సూచనలు



**వికారాబాద్, సెప్టెంబర్ 11(సింగిడి) :** జిల్లాలో వినాయక విగ్రహాల ప్రతి ష్ఠాపన మరియు నిమజ్జనం కోసం నిర్వా హకులు ముందస్తుగా పోలీసుల అనుమతి తీసుకోవాలని, జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ఐ పి ఎస్ తెలిపారు. ఇందుకోసం అధికారిక ఆన్‌లైన్ ఇన్టిమేషన్ ఫారం ద్వారా వివరాలను నమోదు చేసుకోవచ్చని సులభం, వేగవంతం మరియు తప్పనిసరని అన్నారు. ముఖ్యంగా గణేష్ మండపాలు, విగ్రహాల ప్రతిష్ఠాపనకు ముందుగా పోలీసుల అనుమతి పొందాలని అన్నారు. చెరువులు, కుంటలు దగ్గర నిమజ్జన సందర్భాలలో జాగ్రత్తగా ఉండాలన్నారు. మండపాలు, ఊరేగింపుల సమయంలో అధిక రద్దీకి తావివ్వకుండా నిర్దేశించిన నిమజ్జన ప్రదేశాలను మాత్రమే వినియోగించాలని సూచించారు. అధిక శబ్దంతో డీజేలు, హై-డెసిబెల్ సౌండ్ సిస్టమ్‌లను వినియోగించరాదని, డీజే లు పూర్తిగా నిషేధమని అన్నారు. మండపాల వద్ద భద్రత కోసం సరైన బారికేడింగ్, లైటింగ్ మరియు ఇతర భద్రతా ఏర్పాట్లు చేయాలన్నారు. గణేష్ ఊరేగింపుల సమయంలో అత్యవసర సంప్రదింపు నంబర్లను అందుబాటులో ఉంచుకోవాలని ఆమె చెప్పారు. అనుమానాస్పద వ్యక్తులు లేదా కార్యకలాపాలు కనిపిస్తే వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని అన్నారు. సమిష్టిగా ఈ వినాయక చవితిని సురక్షితంగా, పర్యావరణహితంగా, ప్రశాంతంగా మరియు ఆనందంగా జరుపుకుందామని ఆమె పిలుపునిచ్చారు. ఈ రోజే ఆన్‌లైన్‌లో వివరాలు నమోదు చేసుకోండని, సురక్షితంగా ఉండండని బాధ్యతాయుతంగా పండుగ జరుపుకోవాలని హితవు చెప్పారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన కూన శ్రీనివాస్ గౌడ్



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 11(సింగిడి) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని షాపూర్‌నగర్‌లో మేడ్చల్-మల్కాజ్‌గిరి డీసీసీ ఉపాధ్యక్షులు కూన శ్రీనివాస్ గౌడ్ ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కులను బాధితులకు అందజేశారు. మంజూరైన సి ఎం ఆర్ ఎఫ్ ఎల్ వో సి పత్రాలను రమేష్, గాయత్రి, సత్తార్, సైదారత్న, హేమలత, సంగీత, ప్రకాష్, నవత, శంకర్ తదితరులకు మంజూరైన మొత్తం రూ.4,20,000 విలువైన చెక్కులను షాపూర్‌నగర్‌లోని తన నివాసంలో బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా కూన శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ నిరుపేదలు అనారోగ్యానికి గురై ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న సమయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. పేద కుటుంబాలకు వైద్య ఖర్చుల భారాన్ని తగ్గించడంలో సీఎంఆర్ఎఫ్ కీలకంగా నిలుస్తోందన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఈ నిధులకు సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి జిల్లా ఇన్చార్జి మంత్రి శ్రీధర్ బాబు కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జిమ్మి దేవేందర్, బుచ్చిరెడ్డి, బాలప్ప, యంసాగర్, మోతే శ్రీనివాస్ యాదవ్, ఆంజనేయులు ముదిరాజ్, ఆర్వ వెంకట్ రమణ, శ్రీరాములు, సలీం, చందు గౌడ్, ప్రభాకర్ రెడ్డి, సలీం, శంకర్ గౌడ్, చోటు, రఘు, రాజి రెడ్డి, రామగిరి రాకేష్, రిజ్వాన్, నవాజ్ తదితరులు పాల్గొన్నారు.

# నాగారం ప్రజలు రోడ్డు దాటే సమస్యకు పరిష్కారం



**కీసర సెప్టెంబర్ 11(సింగిడి) :** ఘట్కేసర్ సర్కిల్, నాగారం డివిజన్ ఆల్ పార్టీ నాయకులు జేఏసీ ఆధ్వర్యంలో ట్రాఫిక్ సీఐ శివ శంకర్ తో చర్చించి ప్రజలు, పిల్లలు, వృద్ధులు రోడ్డు దాటేందుకు పలు చోట్ల గ్రిల్ తొలగింపు ఏర్పాటు చేయాలని ముప్పు శ్రీనివాస్ రెడ్డి గోకుంట్ల జీవన్ రెడ్డి కోరడం జరిగిందని తెలిపారు. దీనిలో భాగంగా అన్ని చోట్ల ప్రజల సౌకర్యం కోసం సీఐ శివ శంకర్ సానుకూలంగా స్పందించి కొన్ని చోట్ల గ్రిల్ తొలగింపు పై ఖరారు చేశారు. ఎస్టి. మేరీస్ బెతనీ కాన్వెంట్ వద్ద, దమ్మాయిగూడ చౌరస్తా వద్ద, రాఘవేంద్ర హోటల్ వద్ద, ఎస్ వి నగర్ ఎస్బిఐ బ్యాంక్ వద్ద డివైడర్లలకు అనుమతి ఇచ్చారని తెలిపారు. అదేవిధంగా ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం ఆల్ పార్టీ జేఏసీ ఐక్య పోరాటమే గెలుపుకు నాంది అని తెలిపారు.

# తెలంగాణ రైతాంగ పోరాట యోధురాలు

**దొరతనాన్ని ధిక్కరించిన బహుజన ధీశాలి**

**ఘనంగా చిట్యాల ఐలమ్మ 41వ వర్ధంతి వేడుకలు.**

**మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ గుప్తా**



**జవహర్ నగర్, సెప్టెంబర్ 11(సింగిడి) :** తెలంగాణ రైతాంగ పోరాట యోధురాలు దొరతనాన్ని ధిక్కరించిన దీశాలి చిట్యాల(చాకలి) ఐలమ్మే అని జవహర్ నగర్ మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస గుప్తా పేర్కొన్నారు. మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కీసర సర్కిల్ జవహర్ నగర్ లోని శ్రీ లక్ష్మీనరసింహ కాలనీలో తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు బడుగు బలహీన వర్గాల ఆత్మగౌరవ ప్రతీక వీరనారి చాకలి ఐలమ్మ 41వ వర్ధంతి వేడుకలు శ్రీ లక్ష్మీనరసింహ కాలనీ రజక సంఘం ఆధ్వర్యంలో స్థానిక ఐలమ్మ విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జవహర్ నగర్ మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ హాజరై మాట్లాడుతూ నిజాం మీరు ఉస్మాన్ అలీ ఖాన్ కాలం లో హైదరాబాద్ సంస్థానంలో సంస్కరణ ఉద్యమా లు మొదలయ్యా యని తెలంగాణ నాయకులు మొదట ఆంధ్ర జన సంఘం పేరుతో 1921న ఉద్యమాలు మొదలు పెట్టారన్నారు. ఈ సంస్థని ఆ తర్వాత నిజం రాష్ట్ర ఆంధ్ర మహాసభగా మార్పు చెందింది .1930వ సంవత్సరంలో సురవరం ప్రతాపరెడ్డి అధ్యక్షతన మెదక్ జిల్లా జోగిపేటలో తొలి సంస్థ సభ జరిగింది. దీంతో తెలంగాణ ఆంధ్ర ఉద్యమాలు ఊపందుకున్నాయి. ఆంధ్ర మహాసభ సంఘం పేరుతో కార్యక్రమాలు నిర్వహించింది. ఇందులో భాగంగా నల్లగొండ జిల్లా ఆంధ్ర మహాస భ కార్యదర్శి ఆరుట్ల రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో పాలకుర్తిలో సభను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆరుట్ల మీద విసునూరు రామచంద్రారెడ్డి మనుషులు దాడికి ప్రయత్నం చేశారు. ఈ సమయంలో ఆ సభలో ఉన్న విసునూరు గుండాలను అడ్డుకున్నారు. ఇట్లా అడ్డుకున్న వాళ్లల్లో చాకలి ఐలమ్మ భర్త నరసయ్య ఇద్దరు కొడుకులు లచ్చయ్య సోమయ్య కూడా ఉన్నారు. ఈ సంఘటనలో విసునూరు గుండా వనమాల వెంకన్న తలకు దెబ్బలు కలిగినాయి. విసునూరు దొర ఆడించినట్టు ఆడే పోలీసులు అనేకమంది ఆంధ్ర మహాసభ కార్యకర్తల మీద హత్యాయత్నం కేసు పెట్టారు. ఈ నేపంతో ఆరుట్ల రామచంద్రారెడ్డి తో పాటు చిట్యాల ఐలమ్మ కుటుంబ సభ్యులను కూడా పోలీసులు అరెస్టు చేశారు. బీడీలు వేసి రోడ్లమీద నడిపించారు. పోలీస్ స్టేషన్లో చిత్రహింసలకు పెట్టారు. ఈ సమయంలో ఆంధ్ర మహాసభ ఐలమ్మ కుటుంబానికి అండగా నిలబడింది. ఈ విధంగా విసునూరు దొరను ఎదిరించిన ఐలమ్మ పోరాటం ప్రజలకు ప్రేరణ కలిగించిందని ఆంధ్ర మహాసభ బలపడడానికి ఉపయోగ పడ్డదని ఉద్యమాన్ని రైతాంగ సాయుధ పోరాటంగా మార్చిందని రెడ్డి శెట్టి శ్రీనివాస్ తెలిపారు. తెలంగాణ ప్రజల బానిస మనస్తత్వాన్ని పోగొట్టింది భూస్వామ్య వ్యవస్థను కూల్చింది తెలంగాణ ప్రజలకు విముక్తి కలిగించిన వీరనారి చాకలి ఐలమ్మేనని పేర్కొన్నారు. అటువంటి చాకలి ఐలమ్మ 1985 సెప్టెంబర్ 10వ తేదీన మరణించింది అని ఆ వీర నారి త్యాగాలు యావత్ జవహర్ నగర్ ప్రజలు గుర్తించుకోవాలన్నారు. బడుగు బలహీన వర్గాల ఆత్మగౌరవానికి ప్రతీక వీరనారి చాకలి ఐలమ్మేలని ఆమె 41 వర్ధంతి వేడుకలు జరుపుకోవడం ముదావమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శంకర్ గౌడ్, బి ఆర్ ఎస్ అధ్యక్షుడు కొండల ముదిరాజ్, లక్ష్మీనరసింహస్వామి కాలనీ ఫేస్ వన్ వెల్ఫేర్ అధ్యక్షులు శ్రీకాంత్, లక్ష్మీ నరసింహ స్వామి కాలనీ అధ్యక్షుడు లక్ష్మణ్, రజక సంఘం అధ్యక్షులు గుమ్మడి రాజు, వెంకన్న, లక్ష్మీనారాయణ, అంజిరెడ్డి, గోపి, సోమన్న, వీరయ్య, సంపత్, శ్రవణ్, పాపయ్య, కొమరయ్య, శంకరయ్య, శంకర్, బుచ్చి రాములు, సుమన్, నరేష్, రాములు, యాకయ్య, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సంగారెడ్డి న్యూ బస్టాండ్‌లో మదర్ ఫీడింగ్ రూమ్ ప్రారంభం



**సంగారెడ్డి బ్యూరో, సెప్టెంబర్ 11(సింగిడి) :** సంగారెడ్డి న్యూ బస్టాండ్‌లో మహిళా శిశు సంక్షేమ శాఖ, జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో బేటీ బచావో - బేటీ పడావో కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన మదర్ ఫీడింగ్ రూమ్‌ను ప్రారంభించారు. ఈ మదర్ ఫీడింగ్ రూమ్‌ను సంగారెడ్డి మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీమతి వనిత సంతోష్ మరియు జిల్లా సంక్షేమ అధికారి శ్రీమతి కె. లలిత కుమారి గార్లు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రయా ణించే తల్లులు తమ శిశువులకు ప్రశాంతమైన, సురక్షితమైన వాతావరణంలో తల్లిపాలు అందించేం దుకు మదర్ ఫీడింగ్ రూమ్ ఎంతో ఉపయోగ కరంగా ఉంటుందని తెలిపారు. తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన పెంపొందించడంతో పాటు, మహిళలు మరియు శిశువుల సంక్షేమానికి ఇటువం టి సౌ కర్యాలు దోహదపడతాయని పేర్కొన్నారు. ఈ కార్య క్రమంలో సంగారెడ్డి డిపో మేనేజర్ శ్రీ సుధాకర్ రావు , జణూరా శ్రీమతి చంద్రకళ, జిల్లా మహిళా సాధికా రత కేంద్రం సమన్వయకర్త శ్రీ గడ్డం పల్లవి, సంగారె డ్డి తహసీల్దార్ శ్రీ జయరాం, అంగన్వాడీ సూపర్వైజ ర్లు, లింగం, మహిళా సాధికారత కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ సేవలకు ఘనమైన గుర్తింపు

**జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులకు మాదిగ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఘన సన్మానం**

**అంబేద్కర్ ఆశయాలు, ఆలోచనలను గౌరవిస్తున్న సమయంలో ఆయనపై దుష్ప్రచారం మానుకోవాలి**

**ఎం ఇ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చేబర్తి యాదగిరి**





**సంగారెడ్డి ప్రతినిధి, సెప్టెంబర్ 11(సింగిడి) :** విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని, ఉత్తమ ఉపాధ్యాయులను గుర్తించి సన్మానించడం సమాజ బాధ్యత అని మాదిగ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు చేబర్తి యాదగిరి అన్నారు. మాదిగ ఎంప్లాయిస్ ఫెడరేషన్ సంగారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో, ఫెడరేషన్ తాజా మాజీ అధ్యక్షులు రాంచందర్ అధ్యక్షతన జెడ్పీ హెచ్ఎస్ పోతిరెడ్డిపల్లిలో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఇటీవల సెప్టెంబర్ 5న ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులుగా అవార్డులు అందుకున్న పీజీహెచ్ఎం కృష్ణయ్య, ప్రకాష్ (ఎస్ఏ హిందీ, జెడ్పీ హెచ్ఎస్ ఘనపూర్), కొత్తపల్లి యాదగిరి (ఎస్ఏ సోషల్, జెడ్పీ హెచ్ఎస్, గంగారం ) లను శాలువాలు, మెమెంటోలు, పూలదండలతో ఘనంగా సత్కరించారు. వారి సేవలను కొనియాడుతూ, భవిష్యత్తులో మరింత మంది విద్యార్థులకు మార్గదర్శకులుగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న చేబర్తి యాదగిరి మాట్లాడుతూ, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్‌పై అసత్య ప్రచారాలు చేయడం, అవమానకరమైన వ్యాఖ్యలు చేయడం సమాజం ఎన్నటికీ సహించదన్నారు. ప్రపంచవ్యాప్తంగా అంబేద్కర్ ఆశయాలు, ఆలోచనలను గౌరవిస్తున్న సమయంలో ఆయనపై దుష్ప్రచారం చేయడం మానుకోవాలని హెచ్చరించారు. భారత రాజ్యాంగాన్ని రచించి దేశంలోని కోట్లాది ప్రజలకు సమానత్వం, స్వేచ్ఛ, హక్కులు కల్పించిన మహనీయుడు అంబేద్కర్ అని పేర్కొన్నారు. అటువంటి మహానుభావుడిపై అనుచిత వ్యాఖ్యలు చేసేవారు తమ వైఖరిని మార్చుకోవాలని, ప్రజల మనోభావాలను దెబ్బతీసే చర్యలకు పాల్పడవద్దని సూచించారు. మాదిగ సమాజం భవిష్యత్తులో మరింత సంఘటితంగా ముందుకు సాగాలని, సమాజంలోని అన్ని వర్గాలను కలుపుకొని రాజ్యాధికారం సాధించే దిశగా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. త్యాగం, పోరాటం, ఐక్యత అనే పునాదులపైనే సమాజం బలపడుతుందని అన్నారు. వర్గీకరణ ఫలాలను అందుకునే ఈ కీలక దశలో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉంటూ, సమాజ ప్రయోజనాల పరిరక్షణకు కృషి చేయాలని కోరారు. ఉపాధ్యాయులు అందిస్తున్న సేవలను పలువురు వక్తలు కొనియాడారు. విద్యార్థులకు కేవలం పాఠ్యాంశాలను బోధించడం మాత్రమే కాకుండా, వారిలో విలువలు, క్రమశిక్షణ, సామాజిక బాధ్యతను పెంపొందించడంలో ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి మండల విద్యాధికారి విద్యాసాగర్, మాదిగ ఎంప్లాయిస్ ఫెడరేషన్ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి స్వామినాథ్, పీజీహెచ్ఎం అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు సంజీవరావు, అవార్డు గ్రహీతలు కృష్ణయ్య, ప్రకాష్, యాదగిరి, రిటైర్డ్ పీజీహెచ్ఎం అమృత్, రాష్ట్ర నాయకులు ఉప్పరిపల్లి నాగభూషణం, ప్రముఖ యూరాలజిస్ట్, సంగారెడ్డి మెడికల్ కళాశాల ప్రొఫెసర్ డాక్టర్ ఆనంద్ పాల్గొన్నారు. అలాగే ఉపాధ్యాయులు కిష్టయ్య, శాంతికుమార్, దుర్గాల శ్రీనివాస్, శ్యామ్, జైపాల్, విజయానంద్, టేక్మాల్ దుర్గయ్య, గోపాల్, మనోహర్, పీడీ రాజు, సాయిలు, ప్యాలారం జైపాల్, ప్రముఖ కవి డప్పోళ్ల రమేష్, న్యాయవాది మాతంగి చిరంజీవి, ప్రసాద్ జేఏవో, మారుతి డీపీఎంఓ, వెంకయ్య, దుర్గయ్య తదితరులు పాల్గొని అవార్డు గ్రహీతలకు అభినందనలు తెలిపారు. ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ, ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించడం ద్వారా వారి సేవలకు సముచిత గుర్తింపు లభిస్తుందని, ఇటువంటి కార్యక్రమాలు విద్యారంగంలో మరింత ఉత్సాహాన్ని నింపుతాయని అన్నారు. మాదిగ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఉద్యోగులు, సామాజిక వర్గాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అనంతగిరిపల్లి ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్ పంపిణి



**వికారాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 11(సింగిడి) :** వికారాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని అనంతగిరిపల్లి ఉన్నత పాఠశాలలో చదువుతున్న 105 మంది విద్యార్థిని విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్ లను మున్సిపల్ వైస్ చైర్మన్ అర్థ సుధాకర్ రెడ్డి పంపిణీ గురువారం చేశారు. దాదాపు రూ. 400 విలువ గల డ్రెస్సులు మొత్తం రూ. 42,000 రూపాయల విలువైన డ్రెస్సులను ఆయన విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను ప్రోత్సహించడం తన బాధ్యత అని, చదువుతో పాటు క్రీడల్లో రాణించి ఉన్నత స్థాయికి ఎదగాలని విద్యార్థులకు సూచించారు. అదేవిధంగా విద్యార్థులు అందరు కష్టపడి చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించి తల్లి తండ్రులకు, అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తెలంగాణ శాసనసభాపతి వికారాబాద్ శాసనసభ్యుడు గడ్డం ప్రసాద్ కుమార్, వికారాబాద్ జిల్లాకు కూడా మంచి పేరు తీసుకురావాలని కోరుకుం టు న్నట్లు చెప్పారు. అదేవిధంగా ఎల్లప్పు డూ అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ మురళి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాజు నాయక్, (ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు బాలరాజు, సోషల్ మీడియా నందు, కురువ శీను, నర్సింలు, శ్రీనివాస్, పాల్గొన్నారు.

# పట్టుబడిన పిడిఎస్ బియ్యం : డి సీఎం సీజ్..



**కొల్చారం సెప్టెంబర్ 11(సింగిడి) :** మెదక్ జిల్లా కొల్చారం మండలం పోతంశెట్టిపల్లి గ్రామ శివరులో బుధవారం నాడు రాత్రి సుమారు 01:00 గంటల సమయంలో కొల్చారం పోలీసులు పోతంశెట్టిపల్లి కమాన్ వద్ద వాహనాల తనిఖీలు నిర్వహిస్తుండగా, KA-32-AA-4947 నంబరు గల డీసీఎం వాహనాన్ని ఆపి తనిఖీ చేశారు. వాహనంలో Fortified Rice Kernels (FRK)తో సహా మొత్తం 290 బస్తాల PDS బియ్యం, మొత్తం 143.10 క్వింటాళ్ల బరువుతో ఉన్నట్లు గుర్తించారు. వాహనం డ్రైవర్ అయిన ముజీబ్, తండ్రి ఖాజా పాషా సాబ్, విచారణలో తాను చంద్రాయణగుట్ట ప్రాంతంలోని రేషన్ కార్డు లబ్ధిదారుల వద్ద నుండి తక్కువ ధరకు పిడిఎస్ బియ్యాన్ని కొనుగోలు చేసి, మెదక్ మీదుగా బోధన్‌కు తరలించి, అక్కడ అధిక ధరకు విక్రయించేందుకు తీసుకెళున్నట్లు తెలిపాడు. అదేవిధంగా, స్వాధీనం చేసుకున్న బియ్యం మరియు డీసీఎం వాహనం తనవేనని తెలిపాడు. పై చర్య Essential Commodities Act eT]jáTT Telangana State PDS Control Order, 2016 నిబంధనలకు, ముఖ్యంగా జశ్రీఖబంవ 17(వ) కు విరుద్ధంగా ఉన్నట్లు ప్రాథమికంగా నిర్ధారణ కావడంతో, నిందితుడిపై చట్టపరమైన చర్యలు తీసుకొని ప్రాసిక్యూట్ చేయవలసిందిగా ఫిర్యాదుదారు కోరారు. దీనిపై పోలీసులు 290 బస్తాల్రాణూ బియ్యం (143.10 క్వింటాళ్లు) మరియు KA-32-AA-4947 నంబరు గల ఐజవీ వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న బియ్యాన్ని లింగాపూర్ గ్రామంలోని తిరుమల అగ్రో ఇండస్ట్రీస్‌లో భద్రపరిచారు. ఐజవీ వాహనాన్ని తదుపరి ఆదేశాలు వచ్చే వరకు కొల్చారం పోలీస్ స్టేషన్‌లో ఉంచారు.

# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత


**పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ**



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 11(సింగిడి) :** వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 6,500 మట్టి వినాయక ప్రతిమల ఉచిత పంపిణీ కార్యక్రమం వివేకానందనగర్‌లోని పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ నివాసంలో ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన గాంధీ మట్టి ప్రతిమల పంపిణీని లాంఛనంగా ప్రారంభించి, ప్రజలకు అందజేశారు. రాష్ట్ర ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. ప్రజలందరూ విధిగా మట్టి వినాయకులను పూజించాలని, చెరువులు కలుషితం కాకుండా కాపాడుకోవాలని, పచ్చదనాన్ని పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. గత 12 సంవత్సరాలుగా నిరంతరంగా మట్టి విగ్రహాలను పంపిణీ చేస్తూ పర్యావరణ పరిరక్షణకు హోప్ ఫౌండేషన్ కృషి చేయడం అభినందనీయమని కొనియాడారు. ఈ సేవలను అందిస్తున్న హోప్ ఫౌండేషన్ చైర్మన్ కొండా విజయ్ కుమార్‌ను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా హోప్ ఫౌండేషన్ చైర్మన్ కొండా విజయ్ కుమార్ మాట్లాడుతూ, ఈ ఏడాది పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా 6,500 మట్టి వినాయక ప్రతిమలను ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్య క్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు బసిరెడ్డి మధుసూధన్ రెడ్డి, సింగదాసరి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్‌పామ్ సాగుపై రైతులకు క్షేత్రస్థాయి అవగాహన

**ఖమ్మం జిల్లాలోని ఆయిల్‌పామ్ తోటలను సందర్శించిన సంగారెడ్డి జిల్లా రైతులు**



**సంగారెడ్డి బ్యూరో , సెప్టెంబర్ 11(సింగిడి) :** జాతీయ ఆయిల్‌పామ్ మిషన్ లో భాగంగా ఆయిల్‌పామ్ సాగుపై రైతులకు క్షేత్రస్థాయి అవగాహన కల్పించేందుకు జిల్లా ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో విజ్ఞాన యాత్రను నిర్వహించారు. సంగారెడ్డి జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన 30 మంది ఆయిల్‌పామ్ సాగుపై ఆసక్తి ఉన్న రైతులను గోద్రెజ్ ఆగ్రోవెట్ సంస్థ సహకారంతో ఖమ్మం జిల్లా కొనిజర్ల మండలంలోని ఆయిల్‌పామ్ తోటల సందర్శనకు తీసుకెళ్లారు. విజ్ఞాన యాత్రలో భాగంగా రైతులు ఆయిల్‌పామ్ తోటలను ప్రత్యక్షంగా సందర్శించి సాగు విధానాలు, మొక్కల పెంపకం, తోటల నిర్వహణ, ఎరువుల యాజమాన్యం, నీటి యాజమాన్య పద్ధతులు, పంట దిగుబడులు, ప్రాసెసింగ్, మార్కెటింగ్ తదితర అంశాలను క్షేత్రస్థాయిలో తెలుసుకున్నారు. ఆయిల్‌పామ్ సాగు చేస్తున్న రైతులతో ముఖాముఖిగా మాట్లాడి, వారు అనుసరిస్తున్న సాగు పద్ధతులు, పంట ద్వారా పొందుతున్న ఆర్థిక ప్రయోజనాలు, ఎదుర్కొంటున్న సమస్యలు, అనుభవాలను తెలుసుకునే అవకాశం కల్పించారు. అదనపు కలెక్టర్ సంగీత జెండా ఊపి విజ్ఞాన యాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఆయిల్‌పామ్ దీర్ఘకాలికంగా రైతులకు మంచి ఆదాయాన్ని అందించే పంటగా నిలిచే అవకాశం ఉందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలు, సాంకేతిక సహకారాన్ని సద్వినియోగం చేసుకొని రైతులు ఆయిల్‌పామ్ సాగును విస్తరించాలని సూచించారు. శాస్త్రీయ పద్ధతుల్లో సాగు చేపట్టడం ద్వారా ఉత్పాదకతను పెంచుకోవడంతో పాటు, రైతులు మెరుగైన ఆదాయం పొందేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. రైతులు ఇతర ప్రాంతాల్లో విజయవంతంగా సాగు చేస్తున్న ఆయిల్‌పామ్ తోటలను ప్రత్యక్షంగా పరిశీలించడం ద్వారా పంటపై మరింత అవగాహన పొందడంతో పాటు, తమ ప్రాంతంలో సాగు చేపట్టేందుకు అవసరమైన సాంకేతిక అంశాలను తెలుసుకునే అవకాశం లభించిందని జిల్లా ఉద్యాన అధికారి తెలిపారు. ఈ కార్య క్రమంలో జిల్లా ఉద్యాన అధికారి సోమేశ్వరరావు, ఉద్యాన శాఖ అధికారులు, ఆయిల్‌పామ్ సాగుపై ఆసక్తి ఉన్న రైతులు, గోద్రెజ్ ఆగ్రోవెట్ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రభాతనవ సింగిడి
ప్రతి రంగూ ఓ నిజం
Singidi
శనివారం
12-9-2026

# ఎడిటోరియల్

Editorial

## మోహం చాటేసిన వర్షాలు!

ఈ ఏడాది ఇప్పటివరకు వర్షాభావ పరిస్థితులే ఏర్పడ్డాయి. ఆయా ప్రాంతాల్లో అక్కడక్కడ చెదురుముదురు వర్షాలు మినహా ఎక్కడా అనుకున్న స్థాయిలో వర్షాలు కురవలేదు. మరోవైపు వర్షాకాలం చివరికి వస్తున్న కొద్దీ దేశంలోని రైతన్నల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. వాతావరణ శాఖ వెల్లడించిన తాజా అంచనాల ప్రకారం.. సెప్టెంబర్ మూడో వారం నుంచి దేశవ్యాప్తంగా పొడి వాతావరణం ఏర్పడే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. దీనికి తోడు పసిఫిక్ మహాసముద్రంలో బలపడుతున్న 'ఎల్ నినో' ప్రభావం రబీ పంటల సాగుపై తీవ్ర ముప్పుగా పరిణమించేలా ఉంది. ఇప్పటికే ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, బీహార్ వంటి పలు రాష్ట్రాల్లో సాధారణం కంటే 27 నుంచి 45 శాతం వరకు తక్కువ వర్షపాతం నమోదైంది. వర్షాకాలం ముగిసే సమయానికి వర్షాలు మోహం చాటేస్తే.. వచ్చే శీతాకాలంలో వేసే రబీ పంటల పరిస్థితి ఏంటనేది ఇప్పుడు పెద్ద ప్రశ్నగా మారింది. సాధారణంగా రబీ సీజన్ అక్టోబర్ నుంచి ప్రారంభమవుతుంది. సెప్టెంబర్‌లో వర్షాలు పడకపోయినా విత్తనాలు వేసే సమయం మారకపోవచ్చు కానీ, నేలలో తేమ శాతం దారుణంగా పడిపోతుంది. ప్రస్తుతం దేశంలోని 178 ప్రధాన రిజర్వాయర్లలో నీటి నిల్వలు గత ఏడాదితో పోలిస్తే దాదాపు 20 శాతం తగ్గిపోయాయి. గతేడాది ఇదే సమయానికి 163.44 బిలియన్ క్యూబిక్ మీటర్ల నీరు ఉండగా, ఇప్పుడు అది 130.55 బిలియన్ క్యూబిక్ మీటర్లకు పరిమితమైంది. పంజాబ్, హర్యానా, ఉత్తరప్రదేశ్, బీహార్, రాజస్థాన్ , మధ్యప్రదేశ్ వంటి వ్యవసాయ ఆధారిత రాష్ట్రాల్లో నీటి నిల్వలు లేకపోతే విత్తనాలు మొలకెత్తడమే కష్టమవుతుంది. భారతీయ వ్యవసాయంలో రబీ కాలం చాలా కీలకమైనది. ముఖ్యంగా నీటి లభ్యత , నేలలోని తేమపై ఆధారపడే గోధుమ, ఆవాలు, శనగ పంటలు ఈసారి తీవ్ర ముప్పును ఎదుర్కొంటున్నాయి. మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, హర్యానా రాష్ట్రాల్లో గోధుమలు, ఆవాల సాగు ఎక్కువగా ఉంటుంది. ఇక్కడ మొదటి తడికి రిజర్వాయర్ నీళ్లే ఆధారం. మహారాష్ట్ర, కర్ణాటక, మధ్యప్రదేశ్‌లోని నల్లరేగడి నేలల్లో వేసే శనగ పంట కేవలం భూమిలోని తేమ ఆధారంగానే పెరుగుతుంది. వర్షాలు లేక భూమి ఎండిపోతే ఈ పంటల దిగుబడి దారుణంగా పడిపోతుంది. ఎల్ నినో వల్ల ఏర్పడే కరవు పరిస్థితులను అధిగమించడానికి 'ఇండియన్ ఓషన్ డైపోల్' కాస్త ఆశాకిరణంగా కనిపిస్తోందని నిపుణులు చెప్తున్నారు. హిందూ మహాసముద్రంలో ఏర్పడే ఈ సానుకూల మార్పు వల్ల భారత్ వైపు వర్షపు మేఘాలు తొలకరిచ్చే అవకాశం ఉంది. 1997, 2023 సంవత్సరాల్లో ఎల్ నినో తీవ్రతను ఈ ఐఓడీ కొంతవ రకు తగ్గించగలిగింది. అయితే, ఇది ప్రధానంగా వర్షాకాలానికే పరిమితమవు తుంది కాబట్టి, ఎండిపోయిన భూగర్భ జలాలను, ఖాళీ అయిన రిజర్వాయర్లను ఎంతవరకు నింపుతుందనేది అనుమానంగానే ఉంది. ఒకవేళ అక్టోబర్, నవంబర్ నెలల్లో భూమిలో తేమ శాతం పెరగకపోతే రబీ పంటల విస్తీర్ణం తగ్గడమే కాకుండా దిగుబడులు కూడా దెబ్బతింటాయి. దీనివల్ల రాబోయే రోజుల్లో గోధుమలు, పప్పుధాన్యాలు, వంటనూనెల సరఫరా తగ్గి, నిత్యావసర ధరలు మళ్లీ ఆకాశాన్ని తాకే ప్రమాదం ఉందని ఆర్థిక విశ్లేషకులు హెచ్చ రిస్తున్నారు. ఇది కేవలం రైతుల ఆదాయాన్నే కాకుండా, సామాన్య ప్రజల జేబులకు కూడా పెద్ద కన్నం వేసేలా కనిపిస్తోంది. మరోవైపు రాష్ట్రవ్యాప్తంగా కరవు తాండవిస్తోంది. ఓవైపు వర్షాధార పంటల సాగును చాలా వరకు తగ్గించినప్పటికీ మరోవైపు బోర్లు, బావులపై ఆధారపడి సాగు చేసిన వరి సైతం చేతికందేలా లేదు. భూగర్భజలాలు దారుణంగా పడిపోయి, బోర్లు వట్టిపో తున్నాయి. ఎండిపోతున్న పంటలను చూడలేక అన్నదాతలు బావుల్లో పూడిక తీయిస్తూ కొత్త బోర్లు వేయిస్తున్నా చుక్క నీరు పడటం లేదు. ఈ వర్షాభావ పరిస్థితులు మరో వారం, పదిరోజుల పాటు కొనసాగితే పంటలపై ఆశలు వదిలేసుకోవాల్సిందేనని రైతులు ఆందోళన చెందుతున్నారు. రాష్ట్రంలో సాధారణంగా 1.32 కోట్ల ఎకరాల విస్తీర్ణంలో సాగు నమోదయ్యేది. కానీ ఈ ఏడాది 1.21 కోట్ల ఎకరాలు అంటే సుమారు 92 శాతం మేరకే సాగు చేసినట్లు వ్యవసాయశాఖ గణాంకాలు నివేదిస్తున్నాయి. ప్రధానంగా 66 లక్షల ఎకరాల విస్తీర్ణంలో వరి సాగు నమోదవుతుండగా ఈసారి 52.81 లక్షల ఎకరాల్లో(80 శాతం) మాత్రమే నాట్లు పడ్డాయి. ఇక పత్తి అంచనా సాగు 47 లక్షల ఎకరాలకు గాను 48 లక్షల ఎకరాల్లో సాగు నమోదైంది. 6.49 లక్షల ఎకరాల విస్తీర్ణంలో అపరాలు సాగవుతుండగా 7.86 లక్షల ఎకరాలకు చేరింది. అధికంగా నీటి ఆధారమైన వరి సాగు 20 శాతం వరకు తగ్గింది. కానీ చాలా ప్రాంతాల్లో నాట్లు వేసిన రైతులు మాత్రం పంటను కాపాడుకోడానికి ఎన్నో పాట్లు పడుతున్నారు. రాష్ట్రంలో ఈ సీజన్?కు సంబంధించి ఇప్పటిదాకా 49 రోజులే వర్షం కురిసింది. 598.9 మిల్లీమీటర్ల సాధారణ వర్షపాతానికి గాను 478.2 మి.మీ మాత్రమే కురిసింది. మొత్తంగా 20 శాతం లోటు వర్షపాతం ఏర్పడగా 15 జిల్లాల్లో సాధారణ వర్షపాతం నమోదైంది. తక్కిన 18 జిల్లాల్లో లోటు వర్షపాతమే కొనసాగుతోంది. జనగామ, వరంగల్, హనుమకొండ, భద్రాద్రి కొత్తగూడెం, జోగులాంబ గద్వాల, సూర్యాపేట, ఖమ్మం, యాదాద్రి భువనగిరి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాల్లో దాదాపు 40 శాతం లోటులో కొనసాగుతుం డటం గమనార్హం. గతేడాదితో పోలిస్తే రాష్ట్రంలో భూగర్భ జలమట్టం దాదాపు 2 మీటర్లకు పైగా పడిపోయింది. గత సంవత్సరం ఆగస్టు చివరి నాటికి 5.78 మీటర్ల లోతులో ఉన్న నీటిమట్టం ఇప్పుడు 7.87 మీటర్లకు పడిపోవడం గమనార్హం. జిల్లాల వారీగా చూస్తే సూర్యాపేట, వికారాబాద్ జిల్లాల్లో గతంతో పోలిస్తే అదనంగా 5 మీటర్ల మేర నీటిమట్టం తగ్గింది. నారాయణపేట, మహబూబ్‌నగర్, మేడ్చల్ జిల్లాల్లో 4 మీటర్లు, అలాగే వరంగల్, సంగారెడ్డి, రంగారెడ్డి, నాగర్‌కర్నూల్ జిల్లాల్లో 3 మీటర్లకు లోతులోకి నీటిమట్టాలు పడిపో యాయి. వర్షాలు కురవక, సాగునీరు లేక అన్నదాతలు అష్టకష్టాలు ఎదుర్కొం టున్నారు. చెరువుల్లో నీటిని బయటకు తోడేందుకు మోటార్లను ఏర్పాటు చేసుకున్నారు. వనపర్తి జిల్లా, వీపనగండ్ల మండలంలోని పుల్గర్ల గ్రామంలో ఉన్న కొత్త చెరువు పరిధిలో 50 ఎకరాలకు పైగా ఆయకట్టు సాగయ్యేది. నీటి వసతి ఉన్న కొందరు రైతులు అక్కడక్కడా సుమారు ఐదు ఎకరాల వరకు వరి సాగు చేశారు. మిగిలిన పొలాలు మాత్రం బీళ్లుగా ఉండిపోయా యి. ఆయకట్టు చివరన ఉన్న పంటలకు నీరందిం చేందుకు చెరువులో ఉన్న కొద్దిపాటి నీటిని తోడేందుకు రైతులు మోటార్లను ఏర్పాటు చేశారు. ఇలాంటి పరిస్థితులే మున్ముందు కొనసాగితే సాగు నీటికే కాదు తాగునీటికి కూడా ఇబ్బందులు ఏర్పడే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

## తొలిమహిళా న్యూస్‌రీడర్

# ఆంధ్రా నైటింగేల్ మంగమ్మ

### నేడు జోలెపాళ్యం మంగమ్మ జయంతి

జోలెపాళ్యం మంగమ్మ. అలనాటి రేడియో శ్రోతలకు సుపరిచిత మైన పేరు. నేడు ఆకాశవాణి ప్రపంచము లోని అతిపెద్ద రేడియో ప్రసార వ్యవస్థలలో ఒకటి. భారత ప్రభుత్వ సమాచార , ప్రసార మంత్రిత్వశాఖ అధ్వర్యములో పని చేస్తుంది. రేడియో వార్తలు నిబద్ధతకు, విశ్వసనీయతకు తొలినాళ్ళ నుండి పేరు పొందాయి. సమాచార వ్యవస్థ పటిష్ఠంగా లేని రోజుల్లో రేడియో వార్తల కోసం జనం ఆసక్తిగా ఎదిరి చూసే వారు.



ఒకప్పుడు రేడియో మాత్రమే ఒక సమాచార సాధనంగా ఉన్న పాతకాలపు మరచి పోలేని రోజులలో, ప్రజలకు వార్తలు ఎప్పటికప్పుడు తెలియచేస్తూ ప్రజలలో ఒకరిగా, అందరికీ ఆత్మీయులుగా వార్తా చదువరులు తమ తమ శైలులలో సుస్థిర స్థానం సంపాయించు కొన్నారు. ఆకాశవాణిలో వార్తా చదువరులుగా (NEWS READERS), ఎంతగానో ప్రాచు ర్యం పొందిన వారిలో న్యూస్ రీడర్సుది ప్రథమ స్థానం. ఆ విధంగా తెలుగులో ఇటు ప్రాంతీయ కేంద్రాలైన విజయవాడ, హైద్రాబాదు నుండి వచ్చే ప్రాంతీయ వార్తలు, అటు హస్తిన నుండి వచ్చే జాతీయ వార్తలు ప్రజలకు కావలిసిన విశేషాలను నిర్ణీత సమయ సారిణి ప్రకారం తెలియ చెప్పేవి.

ఆ రోజుల్లో ఢిల్లీ నుంచి తెలుగు వార్తలు చదివే ఒక్కొక్కరిదీ ఒక్కొక్క బాణీ. ఎవరి స్టైల్ వారిదే. ప్రముఖ సినీ నటుడు కొంగర జగ్గయ్య,కపిల, కాశీపతి, శ్రీ వాత్సవ, కొత్తపల్లి సుబ్రహ్మణ్యం, పన్యాల రంగనాధరావు, వనమాలి ప్రసాద్, జోలిపాళ మంగమ్మ, కందుకూరి సూర్యనారాయణ, తిరుమలశెట్టి ?శ్రీరాములు, అద్దంకి మన్నార్, వావిలాల రాజ్యలక్ష్మి, దుగ్గిరాల పూర్ణయ్య, ఏడిద గోపాలరావు వార్తలు చదవడంతో తెలుగువారి హృదయాలకు సన్నిహితుల య్యారు. ఇలా ఎం దరో మహానుభావులు. ఎవరికి ఎవరు తీసిపోరు. వార్తలు మధ్య నుంచి విన్నా చదువు తున్నది పలానా అని చెప్ప గలిగేలా తమదయిన తరహాలో వార్తలు చదివే వాళ్ళు.

ఆకాశవాణి ఢిల్లీ కేంద్రంలో తెలుగు న్యూస్ రీడర్‌గా, ఢిల్లీ తెలుగు న్యూస్ విభాగంలో దశాబ్ద కాలానికి పైగా సేవలందించిన మంగమ్మ తెలుగు రేడియో శ్రోతలకు చిర పరిచయస్థురాలు. "ఆకాశవాణి.. వార్తలు చదువుతున్నది జోలిపాళ్యం మంగమ్మ" అంటూ తెలుగు శ్రోతలకు వార్తలు వినిపించిన చిరపరిచిత స్వరం ఆమెది. జోలిపాళ్యం మంగమ్మతో పాటు , విభాగ అధిపతి దుగ్గిరాల పూర్ణయ్య, మామిళ్లపల్లి రాజ్యలక్ష్మి, కందుకూరి సూర్యనారాయణ, ఏడిద గోపాలరావు, అద్దంకి మన్నార్ తదితరులు ఆమె సహచరులు.

**జోలెపాళ్యం మంగమ్మ**

తెలుగు రచయిత్రి, రేడియో వార్తా చదువరి. మంగమ్మ ఆల్ ఇండియా రేడియోలో మొట్టమొదటి మహిళా న్యూస్ రీడర్‌గా ప్రసిద్ధురాలుగా పేరెన్నిక గన్నారు .

ఆమె చిత్తూరు జిల్లా మదనపల్లెలో 1925, సెప్టెంబరు 12న జన్మించారు. ఎం.ఎ., బి.ఎడ్ చదివారు. ఢిల్లీ విశ్వవిద్యాల యం నుండి డాక్టరేట్ పట్టాను పొందారు. ఈమెకు తెలుగు, ఇంగ్లీషు, ఫ్రెంచ్, ఎస్పరాంటో, తమిళ, హిందీ భాషలలో ప్రావీణ్యం ఉంది. ఈమె ఆలిండియా రేడియో న్యూఢిల్లీలో 10 సంవత్సరాలు ఎడిటర్‌గా, న్యూస్ రీడర్‌గా విధులు నిర్వర్తిం చారు. 1962 నుండి నేషనల్ ఆర్కైవ్స్, ఢిల్లీలో పరిశోధనలు చేశారు. బోధనా రంగంలో సుమారు పాతిక సంవత్సరాల అనుభవం సంపాదించారు. ఈమె కేంద్ర సమాచార శాఖ, విదేశాంగ శాఖలలో కీలకమైన పదవులను నిర్వహించారు. ఇండియన్ హిస్టరీ కాంగ్రెస్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మొదలైన సంస్థలలో జీవిత సభ్యురాలు. ఇంకా ఈమె అనిబీ సెంట్ ఎడ్యుకేషనల్ ట్రస్టు ఉపాధ్యక్షురాలిగా, గాంధీ ఆర్గనైజేషన్ ఫర్ రూరల్ డెవల్‌ప మెంట్ అధ్యక్షురాలిగా, లోక్ అదాలత్‌లో సభ్యురాలిగా వివిధ హోదాల్లో సేవలను అందిం చారు. ఆమె ఇంగ్లీషు, తెలుగు భాషలలో పలు పుస్తకాలను రచించారు. న్యూఢిల్లీ తెలుగు అకాడమీ ఉగాది పురస్కారం, కుప్పం రెడ్డమ్మ సాహితీ పురస్కారం, సిద్ధార్థ కళాపీఠం (విజయవాడ) విశిష్ట అవార్డు మొదలైన సత్కారాలను పొందింది. సరోజినీ నాయుడు అనుయాయిగా ఈమె పేరు గడించారు. "ఆంధ్రానైటింగేల్" అనే బిరుదును పొందారు. తెలుగులో అచ్చయిన తొలి పుస్తకాలు (1746–1856), ఆంధ్రదేశంలో క్రైస్తవ మిషనరీల సేవ, ఇండియన్ పార్లమెంట్, శ్రీ అరబిందో, విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు, అనిబీసెంట్ పుస్తకాలను ఆమె తెలుగులో వెలువరించారు. అలాగే ప్రింటింగ్ ఇండియా, అల్లూరి సీతా రామరాజు, లాస్ట్ పాలెగార్ ఎన్‌కౌంటర్ విత్ ది బ్రిటిష్ ఇన్ ది సీడెడ్ డిస్ట్రిక్ట్స్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్, 1846–1847, ది రేట్ స్కూల్స్ ఆఫ్ గోదావరి పుస్తకాలను ఆంగ్లంలో రచించారు. మదన పల్లెలోని తన స్వగృహంలో 2017, ఫిబ్రవరి 1వ తేదీన తన 92వ యేట వృద్ధాప్య సమస్యలతో మరణించారు.

**రామ కిష్టయ్య సంగన భట్ల**
**సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్..**
**9440595494**

# శుభప్రదం...భాద్రపదం

తెలుగు మాసాల్లో ఆరవ మాసం భాద్రపదం. చాంద్రమానం ప్రకారం పౌర్ణమినాడు పూర్వాభాద్ర లేదా ఉత్తరాభాద్ర నక్షత్రం ఉండే మాసానికి భాద్రపద మాసమని పేరు. వర్షాలు అధికంగా కురిసే మాసం. ఏకాన్న ఆహార వ్రతాచరణ వల్ల ధనం, ఆరోగ్య ప్రాప్తి కలగగలవని విశ్వాసం. భాద్రపద శుక్ల పక్ష విదియ కల్కి జయంతిగా, తృతీయ హరితాళికా వ్రతం, పదహారు కుడుముల తద్దిచేస్తారు. కొందరు సువర్ణగౌరీ, హరితాళికా, షోడశోమా వ్రతాచరణ కూడా చేస్తుంటారు. మనువులలో నాలుగవ వాడైన తామస మన్వంతరాది. చవితి ఆదిదేవుడైన వినాయక చతుర్థి. భవిష్య పురాణం ప్రకారం పంచమి రజస్వల అజ్ఞాత దోషాల నివారణకై స్త్రీలు ప్రాయశ్చిత్తానికై రుషి పంచమి వ్రతాన్ని ఆచరిస్తారు. సూర్యపూజకు సూర్య షష్ఠి ఉద్దిష్టమైనదని చతుర్వర్గ చింతామణి, పురుషార్థ చింతామణి, కృత్యసార సముచ్చయములు వివరిస్తున్నాయి.



స్కంద దర్శనం చేసుకోవాలని స్మృతి కౌస్తుభం పేర్కొంటున్నది. మంథా షష్ఠి, దేవీషష్ఠి, లలితాషష్ఠి, చంపాషష్ఠి పేర్లతో వ్రత గ్రంథాలలో ప్రస్తావనలు ఉన్నాయి. లలితా సప్తమిగా అమాదేర్ జ్యోతిషీ, అలంకార పూజ చేయాలని నీలమత పురాణం పేర్కొం టుండగా, ద్వాదశ సప్తమి, అనంతఫల సప్తమి, పుత్రసప్తమి, ఫల సప్తమి, అపరాజితా సప్తమి, మున్నగు వ్రతాలను చతుర్వర్గ చింతామణి పేర్కొంటున్నది. అష్టమిని శ్రీకృష్ణుని చిత్తాన్ని లయింపచేసి, కృతార్థురాలైన శు భదినం రాధాష్టమిగా, గణేశ చతుర్థి వెళ్ళిన మూడు దినాలకు ఆరంభమై మూడు రోజులు ఉండే గౌరీ పర్వంగా, నవమి దినాన్ని దుర్గా పూజనం చేయాలని స్మృతి కౌస్తుం; నందికా నవమీ, గోధుమ నవమీ అని నీలమత పురాణం, శ్రీవృక్ష నవమీ వ్రతాన్ని చతుర్వర్గ చింతామణి, అదు:ఖ నవమీ అని ఆమాదేర్ జ్యోతిషీ పేర్కొంటున్నాయి.

దశమి నాడు దశావతారాలను అవతార ప్రతిమలతో పూజిం చడం, దేవతలకు రుషులకు పితరులకు తర్పణాల్విడం, కృత్యా లుగా చెప్పబడినాయి. ఏకాదశిని పరివర్తిన ఏకాదశి అంటారు. విష్ణువు ఆషాఢ శుక్ల ఏకాదశినాడు నిద్రకు ఉపక్రమించి, రెండు మాసాల అనంతరం ఒత్తిగిలే దినంగా సందర్భంగా పరివర్తినే కాదశి, పార్శ్వ పరివర్తినేకాదశిగా పేరు వచ్చింది. విష్ణువు ఐదవ అవతారమైన వామనునికి ప్రీతి పాత్రమైనదిగా, శ్రవణా నక్షత్రంతో కూడిన శుక్ల ద్వాదశిని వామన జయంతిగా జరుపు కుంటారు. శుక్ల పక్షంలో తిథి ద్వాదశి, శ్రవణా నక్షత్రం ఉన్న ఈ రోజునే వామనా వతారానికి శ్రీకారం చుట్టాడు శ్రీహరి. ప్రహ్లా దుడి మనవడైన బలిచక్రవర్తి పరమ ధార్మికుడు. అతడు స్వర్గాన్ని జయించడంతో దేవతలు అక్కణ్ణుంచి వెళ్లిపోవాల్సి వస్తుంది. బలిచక్రవర్తిని సంహరించకుండానే అతడి నుంచి స్వర్గాన్ని తీసుకుని దేవతలకు ఇచ్చేందుకు... అదితి, కశ్యప ప్రజాపతులకు బిడ్డగా జన్మిస్తాడు శ్రీహరి. సకల భూమండ లాన్నీ స్వర్గాన్నీ దానంగా పొందుతాడు. దానికి ప్రతిగా సుతల లోకాన్ని బలిచక్రవర్తికి ఇచ్చి, చివరిలో మోక్షాన్ని ప్రసాదిస్తాడు. అందుకే ఈ రోజున శ్రీహరిని స్మరించినంతనే మోక్షం లభిస్తుం దట. శ్రవణ ద్వాదశి, వామ ద్వాదశి, విజయ ద్వాదశి అని పిలు స్తారు. అనంత పద్మనాభ చతుర్దశినాడు అనంతుని పూజకు ఉద్దిష్టమైనది. శ్రావణ పౌర్ణమి నాడు ఉపాకర్మ చేసుకోని వారు భాద్రపద పౌర్ణమినాడు యజ్ఞోపవీత ధారణలు గావిస్తారు. ఈనాడు భగవత పురాణాన్ని దానమిస్తే పరమపదం కలుగు తుందని విశ్వాసం. నిష్కాపరులు నాందీ శ్రాద్ధం, పితృశ్రాద్ధం ఈనాడు విధిగా చేయాలని చెపుతారు. ఉమా మహేశ్వర వ్రతా చరణ కూడా ఉంది. భాద్రపద బహుళ పాడ్యమి నుంచీ మహాల య పక్షాలు ప్రారంభ మవుతాయి. దీన్నే పితృదేవతలకు ఇష్టమై న కాలంగా చెబుతారు. ఈ పదిహేను రోజులూ నిత్యం తర్ప ణాలు వదలడం, శ్రాద్ధ విధులను నిర్వహించడం ద్వారా పితృ దేవతల అనుగ్రహాన్ని పొందుతారు. పాడ్యమి నుంచి అమావా స్యవరకూ వీటిని ఆచరించలేని వారు కనీసం మహాలయ అమావాస్య రోజైనా పితృదేవతల ఆరాధన చేయాలి. వేదకాలం నుండి ఇది ఆచరణలో ఉంది. బహుళ తదియను ఉండ్రాళ్ళ తద్దిగా తెలుగువారు వ్యవహరిస్తారు. పార్వతి శివుని గూర్చి తపస్సు చేయగా, మహేశ్వరుడు ప్రత్యక్షమైన దినంగా ధర్మసింధువు పేర్కొంటున్నది. పంచమి నాడు నాగపూజ చేయడం, రుషుల పూజనం ద్వారా సప్తర్షుల అగ్రహం పొందడం పేర్కొన బడినాయి. అష్టమి జీమూత వాహన పూజ, నవమి నాడు దుర్గాపూజ, గౌరీపూజలు చేయాలని నీలమత పురాణాధారాలు. ఏకాదశి నాడు ఇంద్రైకాదశిగా, ద్వాదశి నాడు ద్వాపర యుగాదిగా తిథితత్వం, కృష్ణ త్రయోదశి కలియుగాది దినంగా పేర్కొనబడినాయి. చతుర్దశి నాడు మాస శివరాత్రి, మరునాడు మహాలయ అమావాస్యగా జరుపుకోవడం సనాతన సంప్రదాయం.

ఇంత విశేషమైన మాసం కాబట్టే కలియుగం భాద్రపద కృష్ణపక్ష త్రయోదశి ఆశ్లేష నక్షత్ర వ్యతీపాత యోగం అర్ధరాత్రి సమయము నందు కలియుగం మొదలైందంటారు. భాద్రపదం అంటే కేవలం ఒక మాసాన్నో ఒక నక్షత్రాన్నో కాకుండా ప్రజలంతా భద్రంగా ఉండాలన్న ఆకాంక్షనూ సూచిస్తుందని పెద్దలు చెబుతారు.

**–రామ కిష్టయ్య సంగన భట్ల,**
**సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్...**
**9440595494**

ప్రభాతనవ
సింగిడి
ప్రతి రంగూ ఓ నిజం
Singidi
శనివారం
12-9-2026

## మత సామరస్యానికి ప్రతీక వినాయక చవితి

### • పోటీల్లో ముస్లిం చిన్నారి ప్రతిభ



**జమ్మికుంట, సెప్టెంబర్ 11 (సింగిడి):** జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని, కృష్ణ కాలనీలో నివాసముంటున్న యాకూబ్ అలీ బాబా – సానియా సుల్తానా దంపతుల కుమార్తె అలీజా, తన ప్రతిభతో మత సామరస్యానికి నిలువెత్తు ప్రతీకగా నిలిచింది. స్థానిక న్యూ మిలీనియం పాఠశాలలో ఈ చిన్నారి మూడో తరగతి చదువుతోంది. వినాయక చవితి పండుగ వేడుకల్లో భాగంగా, పాఠశాల ప్రాంగణంలో నిర్వహించిన గణపతి విగ్రహాల తయారీ, ప్రదర్శన పోటీల్లో అలీజా ఎంతో ఉత్సాహంగా పాల్గొని, గణనాథుడి ప్రతిమను రూపొందించింది. కులమతాలకు అతీతంగా, ఐక్యతా భావాన్ని చాటుతూ, అలీజా చూపించిన ఈ ఉత్సాహాన్ని, పాఠశాల ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు ఎంతో కొనియాడారు. సంస్కృతులు, పండుగలు మనుషులను ఏకం చేస్తాయని, మత సామరస్యానికి ఈ చిన్నారి ఒక గొప్ప ఉదాహరణగా నిలిచిందని, పాఠశాల ప్రిన్సిపాల్ తిరుపతి రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. వినూత్న ఆలోచనతో, లౌకిక భావనతో పోటీల్లో భాగస్వామ్యమైన అలీజాను, ప్రిన్సిపాల్‌తో పాటు పాఠశాల యాజమాన్యం, అధ్యాపక బృందం ప్రత్యేకంగా అభినందించి ప్రశంసించాయి. చిన్నతనం నుంచే పిల్లల్లో ఇలాంటి సౌభ్రాతృత్వాన్ని, సమైక్యతా భావాన్ని ప్రోత్సహించడం సమాజానికి ఎంతో ఆదర్శనీయమని పలువురు కొనియాడారు.

## రాష్ట్ర ఉపసర్పంచ్‌ల ఫోరం మహిళా విభాగం ప్రధాన కార్యదర్శిగా రాపర్తి సంధ్య గౌడ్



**జమ్మికుంట, సెప్టెంబర్ 11 (సింగిడి):** తెలంగాణ రాష్ట్ర ఉపసర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు బొట్ల కార్తీక్ ఆధ్వర్యంలో ఇటీవల హైదరాబాద్ కంట్రీ క్లబ్‌లో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర ఉపసర్పంచ్‌ల ఫోరం మహిళా విభాగం ఆవిర్భావ సభలో కరీంనగర్ జిల్లా వీణవంక మండలం పోతిరెడ్డిపల్లి గ్రామ ఉపసర్పంచ్ రాపర్తి సంధ్య గౌడ్ మహిళా విభాగం ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా గురువారం కరీంనగర్‌లో నిర్వహించిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఉపసర్పంచ్‌ల ఆత్మీయ సమ్మేళనంలో రాపర్తి సంధ్య గౌడ్‌ను కరీంనగర్ జిల్లా ఉపసర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు ఆకుబత్తిని విజయ్ కుమార్ జిల్లా ప్రధాన కార్యదర్శి నామిని విజయేందర్ ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. మహిళా ఉపసర్పంచ్‌ల హక్కులు, సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తూ, రాష్ట్రవ్యాప్తంగా మహిళా ఉపసర్పంచ్‌లను ఐక్యం చేసి వారి గొంతుకగా నిలవాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు. మహిళలకు నాయకత్వ అవకాశాలు కల్పిస్తూ తెలంగాణ రాష్ట్ర ఉపసర్పంచ్‌ల ఫోరం తీసుకుంటున్న నిర్ణయాలు అభినంద నీయమని పలువురు ఉపసర్పంచ్‌లు పేర్కొన్నారు. రాపర్తి సంధ్య గౌడ్‌కు రాష్ట్ర మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి బాధ్యతలు అప్పగించడం పట్ల ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఉపసర్పంచ్‌లు హర్షం వ్యక్తం చేసి శుభాకాంక్షలు తెలిపారు.

## మెప్మా ఆధ్వర్యంలో వీధి వ్యాపారులతో సమావేశం

### వ్యాపార అభివృద్ధికి రుణాలను సద్వినియోగం చేసుకోవాలి

### మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్




**జమ్మికుంట, సెప్టెంబర్ 11 (సింగిడి):** జమ్మికుంట పట్టణ పరిధిలోని వీధి వ్యాపారులతో మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ సమావేశంలో చైర్మన్ మాట్లాడుతూ, చిరు వ్యాపారులు తమ వ్యాపార అభివృద్ధికి మెప్మా అందిస్తున్న రుణాలను సద్వినియోగం చేసుకొని వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. ప్రస్తుతం మీరు చేస్తున్న వ్యాపారానికి మెప్మా అందిస్తున్న రుణాన్ని తీసుకొని వ్యాపారాన్ని మరింత అభివృద్ధి చేసుకొని మీ కుటుంబాలకు ఆర్థిక భరోసాను చేకూర్చుకోవాలని తెలిపారు. తీసుకున్న రుణాన్ని క్రమం తప్పకుండా చెల్లించి మళ్లీ తిరిగి పొందాలని క్రమం తప్పకుండా రుణం చెల్లిస్తే మీకు మరింత ఎక్కువ మొత్తం అందిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెప్మా ఇన్చార్జ్ టిఎంసి మల్లీశ్వరి తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ పలువురు విధి వ్యాపారులు పాల్గొన్నారు.

## ఆదిత్య అమృత ఆసుపత్రుల ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

### గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యం

### ఆస్పత్రుల మేనేజింగ్ డైరెక్టర్ ఎలుక దేవేందర్ రెడ్డి



**జమ్మికుంట, సెప్టెంబర్ 11 (సింగిడి):** వీణవంక మండలం హిమ్మత్ నగర్ గ్రామంలో శుక్రవారం జమ్మికుంట పట్టణంలోని మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రులైన ఆదిత్య అమృత హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ ఆకుల శ్రీనివాస్ (జనరల్ మెడిసిన్), డాక్టర్ భరత్ (న్యూరాలజిస్ట్), డాక్టర్ గ్రీష్మ (గైనకాలజిస్ట్) పాల్గొని గ్రామస్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా రోగులకు ఉచిత షుగర్ పరీక్షలు నిర్వహించడంతో పాటు, అవసరమైన మందులను కూడా పూర్తిగా ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల ప్రజలకు మా ఆస్పత్రుల ద్వారా ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి మెరుగైన వైద్యాన్ని అందించడం జరుగుతుందని ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ అవకాశం కల్పించిన గ్రామ సర్పంచ్ జడల శ్రీకాంత్, ఉప సర్పంచ్ మేక శ్రీనివాస్, పాలకవర్గ సభ్యులు గ్రామ పెద్దలకు ఆదిత్య అమృత హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజుల్లో వివిధ గ్రామాల్లో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించి, అవసరమైన వైద్య సేవలను ప్రజలకు అందించడంలో ఆదిత్య మరియు అమృత హాస్పిటల్ యాజమాన్యం ముందుంటుందని పేర్కొన్నారు.

# ప్రభుత్వం సెప్టెంబర్ 17ను అధికారికంగా నిర్వహించాలి

### • బీజేపీ జిల్లా అధ్యక్షుడు మల్లేశం



**జమ్మికుంట, సెప్టెంబర్ 11 (సింగిడి):** నిజాం నిరంకుశ పాలన, రజాకార్ల రాక్షస కాండ నుండి తెలంగాణ విముక్తి పొందిన చారిత్రక దినమైన సెప్టెంబర్ 17ను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా, ఘనంగా నిర్వహించాలని భారతీయ జనతా పార్టీ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు సాయిని మల్లేశం డిమాండ్ చేశారు. హుజురాబాద్,దర్శిని ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో సాయిని మల్లేశం మాట్లాడుతూ.. దేశానికి 1947 ఆగస్టు 15న స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ, నాటి నిజాం నవాబు దుర్మార్గపు పాలన కారణంగా తెలంగాణ ప్రాంత ప్రజలు మరో 13 నెలల పాటు బానిసత్వంలోనే మగ్గిపోయా రన్నారు. వేలాది మంది అమరవీరుల త్యాగాలు, సర్దార్ వల్లభాయ్ పటేల్ దృఢ సంకల్పంతో చేపట్టిన 'ఆపరేషన్ పోలో' సైనిక చర్య ఫలితంగా 1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనమైందని గుర్తుచేశారు. గత ప్రభుత్వాలు ఓటు బ్యాంకు రాజకీయాల కోసం సెప్టెంబర్ 17ను అధికారికంగా నిర్వహించకుండా తెలంగాణ చరిత్రను విస్మరించాయని మండిపడ్డారు. ముఖ్యంగా నేడు తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం సెప్టెంబర్ 17ను 'ప్రజా పాలన దినోత్సవం' పేరుతో సెప్టెంబర్ 17ను 'విమోచన దినోత్సవం' గా కాకుండా ప్రజా పాలన దినోత్సవంగా రాజకీయ డ్రామాలు చేస్తుందని ఆయన మండిపడ్డారు. కర్ణాటక, మహారాష్ట్రల మాదిరిగానే తెలంగాణలోనూ సెప్టెంబర్ 17ను అధికారికంగా తెలంగాణ విమోచన దినోత్సవం'గా జరపాలని బీజేపీ గట్టిగా డిమాండ్ చేస్తూ వస్తుందని, మరోవైపు కేంద్ర ప్రభుత్వం మాత్రం సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో ప్రతి ఏటా అధికారికంగా 'హైదరాబాద్ విమోచన దినోత్సవం' వేడుకలను నిర్వహిస్తుందని తెలిపారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అధికారికంగా విమోచన దినోత్సవ వేడుకలను నిర్వహిస్తున్న స్ఫూర్తితో, రాష్ట్ర ప్రభుత్వం కూడా దీనిని అధికారిక పండగగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ సెప్టెంబర్ 17న హుజురాబాద్ నియోజకవర్గ కేంద్రంతో పాటు జిల్లావ్యాప్తంగా ప్రతి గ్రామంలోనూ తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని, ప్రజలు, పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ చారిత్రక దినోత్సవాన్ని విజయవంతం చేయాలని సాయిని మల్లేశం పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు కనుమల గణపతి,బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు ఆకుల రాజేందర్ హుజురాబాద్ నియోజకవర్గం మండల అధ్యక్షులు తూర్పాటి రాజు పారుపల్లి కొండల్ రెడ్డి కొలగాని రాజు దొంతరవేణి రమేష్ ర్యాకం శ్రీనివాస్ కౌన్సిలర్లు కొలుగురి సుమలత శీలం శ్రీనివాస్ సర్పంచులు ఉప్పు మహేష్, కుమార్ బిజెపి సీనియర్ నాయకులు రావుల భాస్కర్ రెడ్డి గంగిశెట్టి రాజు స్థానిక బీజేపీ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కేవీకే ఆధ్వర్యంలో 'రావెప్' పీఆర్‌ఏ వనరులు,మౌలిక సదుపాయాల మ్యాపింగ్




**జమ్మికుంట, సెప్టెంబర్ 11 (సింగిడి):** జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని మొత్కులగూడెం గ్రామంలో వ్యవసాయ విజ్ఞాన కేంద్రం (కేవీకే) ఆధ్వర్యంలో గ్రామీణ వ్యవసాయ అనుభవ కార్యక్రమం(రావెప్) లో భాగంగా వివిధ వ్యవసాయ కళాశాలల విద్యార్థులు గ్రామీణ భాగస్వామ్య విశ్లేషణ (పి ఆర్ ఏ) కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కేవీకే శాస్త్రవేత్త డాక్టర్ ఎల్. మహేష్ (ఎస్ఎంఎస్, ఎక్స్‌టెన్షన్), రావెప్ కోఆర్డినేటర్ ఎస్. అంజలి హాజరై మాట్లాడారు. రైతులు ఎదుర్కొంటున్న క్షేత్రస్థాయి పరిస్థితులు, స్థితిగతులను ప్రత్యక్షంగా తెలుసుకోవడంతో పాటు తరగతి గదుల్లో నేర్చుకున్న వ్యవసాయ మెళకువలను క్షేత్రస్థాయికి జోడించడమే రావెప్ ముఖ్య ఉద్దేశమని వివరించారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు పీఆర్‌ఏ టూల్స్ ద్వారా గ్రామానికి సంబంధించిన పటాలను రూపొందించారు. రిసోర్స్ మ్యాపింగ్ ద్వారా గ్రామంలో అందుబాటులో ఉన్న సహజ వనరులు, వాటి వినియోగాన్ని వివరించారు. అదేవిధంగా సోషల్ మ్యాపింగ్ ద్వారా నివాస గృహాలు, ఆసుపత్రి, ఆలయం తదితర మౌలిక సదుపాయాల వివరాలను గ్రామస్థులకు సమగ్రంగా అవగాహన పరిచారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ సంపత్, వార్డు కౌన్సిలర్ రాము, విష్ణు, గ్రామ పెద్దలు, రైతులు, గ్రామస్థులు పాల్గొని విద్యార్థులకు సహకరించారు. పటాల తయారీకి, కార్యక్రమ నిర్వహణకు సహకరించిన ప్రతి ఒక్కరికీ కేవీకే జమ్మికుంట ప్రతినిధులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చైతన్య డీమ్డ్ టు బి యూనివర్సిటీ కి చెందిన డి. నవ్య, వి జ్యోత్స్న, ఎన్ మమత, రెడ్డి మనీష, మానసి, గంగ రేణుక, ప్రవళిక, గీతాంజలి, సంధ్యారెడ్డి, సురేష్ జ్ఞాన్ విహార్ యూనివర్సిటీ (జైపూర్) కి చెందిన కె స్నిగ్ధ, కె మోహన ప్రియదర్శిని, కె. నందిని, డి. యేసు రాజ్యం, ఎస్. లిఖిత, బి. లహరి, ఎన్. నాగ పూజిత కల్పన, ఎం. నవిత, పి. నవ్య, ఎన్ హర్షిత, జి. అనుష, సి హెచ్ అనుష, మున్ని రెడ్డి,జీడీ గోయెంకా యూనివర్సిటీ కి చెందిన శ్రీనిధి, శ్రీవల్లి, అరుణ్ కుమార్, రాజ్ కుమార్ తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 17ను తెలంగాణ విమోచన దినోత్సవంగా అధికారికంగా నిర్వహించాలి

### 'ప్రజా పాలన దినోత్సవం' పేరుతో రాజకీయాలు చేయొద్దు

### బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఇనుగొండ నాగేశ్వర్‌రెడ్డి




**కరీంనగర్, సెప్టెంబర్11(సింగిడి):** సెప్టెంబర్ 17ను తెలంగాణ విమోచన దినోత్సవంగా రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఇనుగొండ నాగేశ్వర్‌రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం మానకొండూరు మండల కేంద్రంలో నిర్వహించిన నియోజకవర్గస్థాయి మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. నిజాం నిరంకుశ పాలన నుంచి తెలంగాణ ప్రజలకు విముక్తి కల్పించిన సెప్టెంబర్ 17 చారిత్రక ప్రాధాన్యాన్ని ప్రభుత్వం గుర్తించాలని అన్నారు. హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనం కావడంలో సర్దార్ వల్లభభాయ్ పటేల్ కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. రజాకార్ల దౌర్జన్యాలకు ఎదురొడ్డి తెలంగాణ విముక్తి కోసం పోరాడిన వేలాది మంది వీరుల త్యాగాలు చిరస్మరణీయమన్నారు. స్వామి రామానంద తీర్థ, బూర్గుల రామకృష్ణారావు తదితరుల నాయకత్వంలో సాగిన పోరాటాలను భావితరాలకు తెలియజేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. సెప్టెంబర్ 17ను 'ప్రజా పాలన దినోత్సవం' పేరుతో కాకుండా 'తెలంగాణ విమోచన దినోత్సవం'గా అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే ప్రజలతో కలిసి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా, మండల నాయకులు రంగు భాస్కరాచారి, కంది రాజిరెడ్డి, శ్రీనివాస్, సుగుర్తి జగదీశ్వరాచారి, రాపాక ప్రవీణ్, అప్పని తిరుపతి, బొగ్గుల రమేష్, బూట్ల శ్రీనివాస్, దూలం కిరణ్‌గౌడ్, మియాపురం లక్ష్మణాచారి, కత్తి ప్రభాకర్‌గౌడ్, భాషబోయిన ప్రదీప్‌యాదవ్, మీసా రమణయ్య, అరుణ్, మర్రి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## సమాజ అభివృద్ధిలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం

### మున్సిపల్ చైర్ పర్సన్ రొంటాల సుహాసిని



**జమ్మికుంట, సెప్టెంబర్ 11 (సింగిడి):** సమాజ అభివృద్ధిలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ రోశీటాల సుహాసిని అన్నారు. శుక్రవారం హుజురాబాద్ మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఉత్తమ ప్రభుత్వ ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... ఉపాధ్యాయుల వల్లనేదేశభవిష్యత్తు మారుతుందని ఆ విషయం సమాజం గుర్తించిందన్నారు.

**ఎంపీడీవో తూర్పాటి సునీత మాట్లాడుతూ....** ఉపాధ్యాయుల గొప్పతనం తెలుసుకున్న సమాజం మరింత అభివృద్ధి చెందుతుంది అన్నారు. హుజురాబాద్ మండలంలో నో అడ్మిషన్స్ అనే విధంగా బోర్డు ఉండే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని దానికి తన సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని అన్నారు.

**ఎంఈఓ విడపు శ్రీనివాస్ మాట్లాడుతూ...** ప్రతి ఏడాది ఉపాధ్యాయులను మరింత ప్రోత్సహించే ఉద్దేశంతో అవార్డులను అందిస్తున్నామని అన్నారు. ప్రతి ఏడు ఉపాధ్యాయుల అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. మండలంలో మొత్తము 18 మంది ఉపాధ్యాయులను సన్మానించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మండలంలోని వివిధ కాంప్లెక్స్ లో గల ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా ఉపాధ్యాయ సంఘాలు అధికారులు ప్రజా ప్రతినిధులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు దేవరం శోభారాణి, అనురాధ, శ్రీ భవాని, ఉపాధ్యాయ సంఘం నాయకులు పోలంపల్లి ఆదర్శ రెడ్డి, అజ్మీరా రవి నాయక్, చక్రధర్, భాగ్యరేఖ, కొండి రవీందర్, కొంపల్లి సంజీవ్, మండలంలో ఉపాధ్యాయులు విద్యా అభిమానులు, తదితరులు పాల్గొన్నారు

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలే లక్ష్యం

### • 48వ డివిజన్‌లో ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన నగరమేయర్ కొలగాని శ్రీనివాస్



**కరీంనగర్, సెప్టెంబర్11(సింగిడి):** నగర ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావడంతో పాటు ఆరోగ్యంపై అవగాహన కల్పించేందుకు ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ తెలిపారు. ప్రజలు ఈ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. 48వ డివిజన్‌లో స్థానిక కార్పొరేటర్ కర్రె పద్మ అనిల్ ఆధ్వర్యంలో, అపోలో రీచ్ ఆసుపత్రి సహకారంతో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని మేయర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ముఖ్యంగా పేద, మధ్యతరగతి కుటుంబాలకు నాణ్యమైన వైద్య సేవలను ఉచితంగా అందించడం అభినందనీయమన్నారు. ప్రజలు ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయకుండా క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. నగరంలో మౌలిక సదుపాయాలతో పాటు ప్రజల ఆరోగ్య పరిరక్షణకు కూడా ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. స్వచ్ఛంద సంస్థలు, ప్రైవేట్ ఆసుపత్రులు, వైద్యులు మరిన్ని ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించేందుకు ముందుకు రావాలని కోరారు. శిబిరంలో వైద్యులు వివిధ ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వైద్య సలహాలు, సూచనలు అందించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు గాజ రమా శివరాం, ఎన్నం లక్ష్మీ ప్రకాష్, నాయకులు ఉప్పరపల్లి శ్రీనివాస్, పర్వతం మల్లేశం, అపోలో రీచ్ ఆసుపత్రి సిబ్బంది, డివిజన్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతులే మేలు

### ప్రభుత్వ ఉపాధ్యాయుడు గుడిమిల్ల బలరాం



**జమ్మికుంట, సెప్టెంబర్ 11 (సింగిడి):** పర్యావరణ పరిరక్షణలో భాగంగా "పర్యావరణాన్ని రక్షించడానికి మట్టి గణపతులు తయారు చేద్దాం -- పూజిద్దాం" అనే నినాదంతో ఎంపీపీఎస్ కోరపల్లి పాఠశాలలో విద్యార్థులతో మట్టి గణపతుల తయారీ కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు గుడిమిల్ల బలరాం విద్యార్థులకు మట్టి గణపతుల తయారీ విధానాన్ని తానే స్వయంగా చేస్తూ చూపిస్తూ ఎలాచేయాలో నేర్పించారు. విద్యార్థులు ఎంతో ఆసక్తిగా, ఉత్సాహంగా మట్టితో వివిధ ఆకృతుల్లో గణపతి ప్రతిమలను తయారు చేశారు. ఈ సందర్భంగా గుడిమిల్ల బలరాం మాట్లాడుతూ రసాయన రంగులు, ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారు చేసిన విగ్రహాల వల్ల నీటి వనరులు కలుషితమయ్యే అవకాశం ఉందని, నీటిలో నివసించే జీవారాసులకు హాని కలుగుతుందని,అందువల్ల పర్యావరణహితమైన మట్టి గణపతులను ప్రతిష్ఠించి పూజించడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించి నట్లవుతుందని తెలిపారు. గత 14 సంవత్సరాలనుండి తాను మట్టితో తయారు చేసిన వినాయకుడిని ఇంట్లో నెలకొల్పి పూజిస్తానాని తెలిపారు. "మట్టి గణపతులను తయారు చేద్దాం -- పూజిద్దాం, పర్యావరణాన్ని కాపాడుదాం" అనే సందేశాన్ని విద్యార్థులు సమాజానికి అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు గుడిమిల్ల బలరాం, ఉపాధ్యాయురాలు సంగసాని కుమారి, ప్రీ ప్రైమరీ టీచర్ శైలజ, వి. వి. రేఖ, పూర్వ విద్యార్థులు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## తెలంగాణ తెలుగు తేజం' పురస్కారానికి సుద్దాల అశోక్ తేజ్ ఎంపిక



**కరీంనగర్, సెప్టెంబర్11(సింగిడి):** తెలుగు భాషా సంరక్షణ సంఘం-- తెలంగాణ సాహితీ సంస్థ ప్రతి ఏటా అందజేస్తున్న రాష్ట్ర స్థాయి బుర్ర నర్సమ్మ,లింగారెడ్డి స్మారక 'తెలంగాణ తెలుగు తేజం' సాహిత్య పురస్కారానికి 2026సంవత్సరానికి ప్రముఖ కవి, జాతీయ సినీగేయ రచయిత పురస్కార గ్రహీత సుద్దాల అశోక్ తేజ్ ఎంపికయ్యారు. ఈ విషయాన్ని పురస్కార ఎంపిక కమిటీ చైర్మన్, పురస్కార వ్యవస్థాపకులు కెప్టెన్ డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి, తెలుగు భాషా సంరక్షణ సంఘం రాష్ట్ర అధ్యక్షులు దాస్యం సేనాధిపతి ఒక ప్రకటనలో తెలిపారు. పురస్కార ప్రదానోత్సవాన్ని సెప్టెంబర్ 22, 2026న సాయంత్రం కరీంనగర్‌లో నిర్వహించనున్నట్లు వెల్లడించారు. తెలుగు భాష, సాహిత్యానికి తెలంగాణ మట్టి బిడ్డలు అందిస్తున్న విశిష్ట సేవలను గుర్తించి ఈ ప్రతిష్ఠాత్మక పురస్కారాన్ని అందజేస్తున్నట్లు వారు తెలిపారు. 2025 సంవత్సరానికి 'తెలంగాణ తెలుగు తేజం' పురస్కారాన్ని కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత నందిని సిద్ధారెడ్డి అందుకున్నారని పేర్కొన్నారు.

ప్రభాతవ
సింగిడి
ప్రతి రంగూ ఓ నిజం
Singidi
శనివారం
12-9-2026

## జ్ఞానమే విద్యార్థుల విజయానికి పునాది

### అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో ఘనంగా 'జ్ఞానోత్సవం'

### అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి



**కరీంనగర్, సెప్టెంబర్11 (సింగిడి):** జ్ఞానం విద్యార్థులకు సమాజంలో ప్రత్యేక గుర్తింపును తీసుకురావడంతో పాటు, అనేక అవకాశాలకు మార్గం చూపుతుందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి అన్నారు. కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో నిర్వహించిన 'జ్ఞానోత్సవం' కార్యక్రమాన్ని ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులు విస్తృతమైన జ్ఞానాన్ని పెంపొందించుకోవడం ద్వారా వివిధ అవకాశాలను అందిపుచ్చుకోవడంతో పాటు పోటీ పరీక్షల్లో విజయాలు సాధించవచ్చన్నారు. విద్యార్థులు నిరంతరం తమ పరిజ్ఞానాన్ని పెంచుకుంటూ, ఎదురయ్యే ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అజ్ఞానం కారణంగా విలువైన అవకాశాలను కోల్పోకుండా, పోటీ పరీక్షలు, ప్రశ్నోత్తర పోటీలు, విద్యా పోటీల్లో ఉత్సాహంగా పాల్గొని ప్రతిభను నిరూపించుకోవాలని తెలిపారు. జ్ఞానోత్సవం' వంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో జ్ఞానాన్వేషణ, పోటీతత్వం, ఆత్మవిశ్వాసం, సృజనాత్మక ఆలోచనా విధానాన్ని పెంపొందించేందుకు దోహదపడతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## పంటలను పరిశీలించిన ఏడిఏ వెంకటేశం



**వికారాబాద్ ప్రతినిది, సెప్టెంబర్ 11 (సింగిడి):** వికారాబాద్ జిల్లా పరిధిలోని నవాబుపేట మండలం చిట్టిగిద్ద రెవిన్యూ పరిధిలో ఏడిఏ వెంకటేశం ఖరీఫ్ పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 22 రెవెన్యూ గ్రామాల్లో పంటలవివరాలనును డిసిఎస్‌లో నమోదు కార్యక్రమానికి వాలంటీర్లను నియమించినట్లు చెప్పారు. ఈ సందర్భంగా ప్రతి రైతు పంటలు వివరాలను వాలెంటర్లకు తెలియజేయాలని చెప్పారు. ఈనెల 30 వరకు ఉంటుందని చెప్పారు. అదేవిధంగా సన్న రకాల బోనస్ పొందడానికి ఏడు రకాల సన్న రకాలను గుర్తించినట్లు చెప్పారు. ఈ ఏడు రకాలను ఈ నెల 10 వరకు డి సీ ఎస్ లో నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి తదితరులుపాల్గొన్నారు.

## దళితులపై ఇంకెంత కాలం ఈ వివక్ష : లింగం సాయిలు

**కొడంగల్, సెప్టెంబర్ 11 (సింగిడి):** రాష్ట్రంలో దళితులపై ఇంకెంత కాలం ఈవివక్ష కొనసాగుతుందనీ డిబిఎస్ యు వికారాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి లింగం సాయిలు ఆరోపించారు. ప్రజాస్వామ్యంలో శాసనసభా పతిగా ఉన్న గడ్డం ప్రసాద్ కుమార్ ను అసభ్య పదజాలంతో దూషించడం అంటే అది కులదురహంకారం అన్నారు. అసభ్య పదజాలం తో స్పీకర్ ను దూషించిన వారిపై భారత రాజ్యాంగం ప్రకారం చట్టపరంగా శిక్షించాలని డిమాండ్ చేశారు

## ప్రతి చుక్క.. ఒక ఆశ, ఒక జీవితం

### గీతంలో రక్తదాన శిబిరం నిర్వహణ

### ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది






**పటాన్చెరు, సెప్టెంబర్ 11 (సింగిడి):** 'ప్రతి రక్తపు బొట్టు విలువైనదే, ప్రతి దాత మార్పు తీసుకురాగలరు. ఒక చుక్క, ఒక ఆశ, ఒక జీవితం' అనే స్ఫూర్తిదాయక నినాదంతో ఎన్టీఆర్ ట్రస్టు బ్లడ్ బ్యాంక్ సహకారంతో, హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. స్వచ్ఛంద రక్తదానంపై అవగాహన కల్పించడం, ఈ కీలకమైన మానవతా కార్యక్రమానికి గీతం సమాజాన్ని సహకరించేలా ప్రోత్సహించడం ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం. ఈరోజు మీరు ఇచ్చే రక్తదానం కోసం ఎక్కడో ఒకచోట ఎవరో ఒకరు ఎదురు చూస్తూ ఉండవచ్చు' అనే హృదయపూర్వక విజ్ఞప్తితో ఈ శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా, గీతం విద్యార్థులు ముందుకొచ్చి, రక్తదానం అనే ఒక చిన్న చర్యను ప్రాణాలను కాపాడటంలో, ఆరోగ్యకరమైన, ఉజ్వల భవిష్యత్తును నిర్మించడంలో ఒక అర్థవంతమైన సహకారంగా మార్చమని ప్రోత్సహించారు. గీతం హైదరాబాదులోని వివిధ విభాగాలకు చెందిన విద్యార్థులు సుమారు 170 యూనిట్ల రక్తాన్ని దానం చేశారు. అధ్యాపకులు, సిబ్బంది కూడా ఈ శిబిరంలో చురుకుగా పాల్గొన్నారు. తద్వారా సమాజ సంక్షేమానికి మద్దతు ఇవ్వడంలో, విద్యార్థులలో సామాజిక బాధ్యత సంస్కృతిని ప్రోత్సహించడంలో తమ నిబద్ధతను ప్రదర్శించారు. రక్తదాన ప్రక్రియను సురక్షితమైన, వ్యవస్థీకృత వాతావరణంలో నిర్వహించారు. దీనివల్ల దాతలు సౌకర్యవంతంగా, బాధ్యతాయుతంగా రక్తదానం చేసేందుకు వీలు కలిగింది. దాతలకు పండ్లు, శీతల పానీయాలను అందించారు. వారి విలువైన సేవకు గుర్తింపుగా ప్రశంసా పత్రాలను పంపిణీ చేశారు. గీతం నాయకత్వం రక్తదాతలను అభినందించి, రోగులకు, ఆరోగ్య సంరక్షణ సేవలకు సహాయపడటంలో స్వచ్ఛంద రక్తదానం ప్రాముఖ్యతను చాటి చెప్పింది. ఈ శిబిరంలో అధిక సంఖ్యలో పాల్గొనడం గీతం సమాజంలో కరుణ, సేవా స్ఫూర్తిని పునరుద్ఘాటించింది.

**గీతం హైదరాబాద్ ఎన్.సి.సి. యూనిట్ ను సందర్శించిన కల్నల్ పి.ఎస్.సింగ్**

నిజామాబాద్ గ్రూపు ఎన్.సి.సి. కమాండర్ కల్నల్ పి.ఎస్.సింగ్ మంగళవారం గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాదులోని ఎన్.సి.సి. యూనిట్ ను సందర్శించారు. ఈ పర్యటన సందర్భంగా ఆయన గీతం ఎన్.సి.సి. క్యాడెట్లతో ముచ్చటించి, వివిధ ఎన్.సి.సి. శిబిరాలలో చురుకుగా పాల్గొనవలసిందిగా వారిని ప్రోత్సహించారు. క్యాడెట్లను ఉద్దేశించి కల్నల్ సింగ్ మాట్లాడుతూ, ఎన్.సి.సి. శిబిరాలలో పాల్గొనడం వ్యక్తిగత అభివృద్ధికి విలువైన అవకాశాలను అందిస్తుందని, అలాగే క్యాడెట్లు తమ ప్రతిభ, నైపుణ్యాలు, నాయకత్వ సామర్థ్యాలను ప్రదర్శించడానికి వీలు కల్పిస్తుందని చెప్పారు. ఈ పర్యటనలో సంగారెడ్డిలోని 33(టి) బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ రమేష్ సరియల్ కూడా పాల్గొన్నారు. విద్యార్థి ఎన్.సి.సి. అండర్ ఆఫీసర్ల సహకారంతో, గీతం అసోసియేట్ ఎన్.సి.సి. ఆఫీసర్ లెఫ్టినెంట్ ఎస్. అజయ్ కుమార్ ఈ పర్యటనను సమన్వయం చేశారు.

# గణేష్ నిమజ్జనానికి ఎస్సారెస్పీ కాలువల్లో నీరు విడుదల చేయాలి

### కలెక్టర్, పోలీస్ కమిషనర్, నీటిపారుదల శాఖ

### ఎస్ఈలకు మేయర్ కొలగాని శ్రీనివాస్ వినతి

**కరీంనగర్, సెప్టెంబర్11(సింగిడి):** గణేష్ నవరాత్రి ఉత్సవాలు, నిమజ్జన కార్యక్రమాలను భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో ముందస్తు ఏర్పాట్లు చేయాలని నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ కోరారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్, నీటిపారుదల శాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్‌లను వ్యక్తిగతంగా కలిసి నిమజ్జన ఏర్పాట్లపై చర్చించి వినతిపత్రాలు అందజేశారు. అలాగే జిల్లా ఇన్‌చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి లేఖలు రాసి, గణేష్ నిమజ్జనానికి అనుకూలంగా ఎస్సారెస్పీ కాలువల్లో ముందస్తుగా నీటిని విడుదల చేయాలని కోరారు. నగరంతో పాటు, పరిసర ప్రాంతాల నుంచి వచ్చే గణేష్ విగ్రహాలను చింతకుంట, కొత్తపల్లి ప్రాంతాల్లోని ఎస్సారెస్పీ కాలువల్లో నిమజ్జనం చేయడం ఆనవాయితీగా వస్తోందని మేయర్ తెలిపారు. వేలాది మంది భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున నిమజ్జన తేదీలకు ముందుగానే కాలువల్లో తగినంత నీటిని విడుదల చేసి, అవసరమైన నీటిమట్టాన్ని కొనసాగించాలని కోరారు. నీటిమట్టం తక్కువగా ఉండటం వల్ల నిమజ్జనానికి ఆటంకాలు, ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని పేర్కొన్నారు. నిమజ్జన కేంద్రాల్లో రహదారుల మరమ్మతులు, విద్యుత్, వెలుగులు, తాగునీరు, పారిశుధ్యం, వైద్య శిబిరాలు, అంబులెన్స్‌లు, క్రేన్లు, కంచెలు, గజ ఈతగాళ్లు, రక్షణ దుస్తులు తదితర ఏర్పాట్లు ముందుగానే పూర్తి చేయాలని అధికారులను కోరారు. విగ్రహాల ఊరేగింపు మార్గాలు, ప్రధాన కూడళ్లు, నిమజ్జన కేంద్రాల వద్ద పటిష్ఠ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసి, రద్దీని నియంత్రించేందుకు ప్రత్యేక ట్రాఫిక్ ప్రణాళిక రూపొందించాలని సూచించారు. మహిళలు, చిన్నారుల భద్రతకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలు నగర ప్రజల భక్తి, సంస్కృతి, సామూహిక ఐక్యతకు ప్రతీకగా నిలుస్తాయని మేయర్ అన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు,



ఉత్సవ కమిటీలు, భక్తులు పరస్పరం సహకరించి నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా, విజయవంతంగా నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు.

# అర్హులైన ఓటరు పేరు ఒక్కటీ గల్లంతు కాకూడదు

### నో మ్యాపింగ్ ఓటర్ల పరిశీలనలో అప్రమత్తంగా వ్యవహరించాలి

### జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా

**కరీంనగర్, సెప్టెంబర్ 11(సింగిడి):** ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా ఓటర్ల జాబితా పరిశీలనను అత్యంత జాగ్రత్తగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా నో మ్యాపింగ్ ఓటర్ల విషయంలో ఆధారాలు లేకుండా ఎలాంటి నిర్ణయాలు తీసుకోవద్దని, నోటీసులు అందుకున్న వారి నుంచి అవసరమైన ధ్రువీకరణ పత్రాలు సేకరించి క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. అర్హులైన ఓటర్లలో ఏ ఒక్కరి పేరు కూడా జాబితా నుంచి గల్లంతు కాకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో నో మ్యాపింగ్ ఓటర్ల పరిశీలన తీరును తెలుసుకునేందుకు కలెక్టర్ చిత్రా మిశ్రా శుక్రవారం సాయంత్రం తిమ్మాపూర్ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించారు. తహసీల్దార్ కర్ర శ్రీనివాస్‌రెడ్డి నుంచి ప్రక్రియకు సంబంధించిన వివరాలను తెలుసుకున్నారు. నో మ్యాపింగ్, సవరణలకు సంబంధించి నోటీసులు అందించిన ప్రతి వ్యక్తి నుంచి అవసరమైన పత్రాలు తీసుకుని, వాటిని పరిశీలించి సంబంధిత వివరాలను నిబంధనల ప్రకారం నమోదు చేయాలని ఆదేశించారు. గ్రామాల వారీగా



బీఎల్‌వోలు చేపడుతున్న ప్రక్రియను రెవెన్యూ అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు. ఓటర్ల పేర్ల తొలగింపు విషయంలో మరింత అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ స్పష్టం చేశారు. సరైన ధ్రువీకరణ పత్రాల ఆధారంగానే తదుపరి చర్యలు చేపట్టాలని, నో మ్యాపింగ్ ప్రక్రియకు సంబంధించిన రికార్డులను పక్కాగా నిర్వహించాలని సూచించారు. రిజిస్టర్‌లో తేదీల వారీగా ఓటర్ల పేర్లు, నోటీసులు జారీ చేసిన కారణాలు, సమర్పించిన పత్రాల వివరాలను నమోదు చేయాలన్నారు. కొత్త ఓటర్ల నమోదుకు ఫారం 6, ఓటర్ల జాబితా నుంచి పేర్ల తొలగింపునకు ఫారం 7, మార్పులు, చేర్పులకు ఫారం 8 కింద వచ్చే దరఖాస్తులను నిబంధనల మేరకు క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో నో మ్యాపింగ్ జాబితా పరిశీలనను సమగ్రంగా పూర్తి చేయాలని రెవెన్యూ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కర్ర శ్రీనివాస్‌రెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ వేముల శ్రీనివాస్, రెవెన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సబితా ఇంద్రారెడ్డి, సునితా లక్ష్మారెడ్డిలకు

# భేషరతుగా క్షమాపణలు చెప్పాలి

- కేసీఆర్ చావు కోరడం సమంజసం కాదు
- శేరినారాయణ రెడ్డి మాజీ వైస్ ఎంపిపి

**కొడంగల్, సెప్టెంబర్ 11 (సింగిడి):** అసెంబ్లీ సమావేశాలకు నిరసనగా వెళ్తున్న బిఆర్ ఎస్ ఎమ్మెల్యే లపై ముఖ్యంగా మహిళా నేతలు సబితా ఇంద్రారెడ్డి, సునితా లక్ష్మారెడ్డిలపై పోలీసులు ప్రవర్తించిన తీరు సభ్యసమాజం తలదించుకునేలా ఉందని బొంరాస్ పేట్ మాజీ వైస్ ఎంపిపి శేరినారాయణ రెడ్డి, పేర్కొన్నారు. బొంరాస్ పేట్ మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సోమవారం అసెంబ్లీ ముందర బిఆర్ ఎస్ ఎమ్మెల్యే లను అడ్డుకోవడం, వారిపట్ల పోలీసులు ప్రవర్తించిన అత్యుత్సాహాన్ని ఆయన ఖండించారు. సమాజంలో మహిళలకు ఇచ్చే గౌరవం ఇదేనా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ నాయకులు సబితాఇంద్రారెడ్డి, సునితా లక్ష్మారెడ్డి లకు భేషరతుగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.

**కేసీఆర్ చావు కోరడం సరికాదు**

**-ఎమ్మెల్యే ఈర్లపల్లి శంకర్ ను బర్తరఫ్ చేయాలి**

తెలంగాణ రాష్ట్ర సాధకుడు, బిఆర్ ఎస్ పార్టీ అధినేత, ముఖ్యమంత్రి కేసీఆర్ చావాలని, ఆయన చావును కోరుతున్న షాద్ నగర్ ఎమ్మెల్యే ఈర్లపల్లి శంకర్ ను బర్తరఫ్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేసీఆర్ చావాలనుకుంటే కాంగ్రెస్ నాయకుల అజ్ఞానానికి నిదర్శనం



అన్నారు. కేసీఆర్ లేకపోయుంటే ఈరోజు రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యేవాడేనా?, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడేదేనా? అంటూ మండిపడ్డారు. కేసీఆర్ చచ్చిన, బ్రతికిన ఆయన గొప్పతనాన్ని చరిత్ర చెబుతుందనీ హెచ్చరించారు. కేసీఆర్ పేరును ప్రజల గుండెల్లో నుండి దూరం చేయడం ఎవరి తరం కాదన్నారు. ఈకార్యక్రమంలో బిఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కోట్ల యాదగిరి, మహేందర్ రెడ్డి, సుదర్శన రెడ్డి, ఉప్పరి మహేందర్, సలాం, రవిగౌడ్, సలీం, అంజిలయ్య తదితరులు పాల్గొన్నారు.

# నేపాల్ వరదల్లో గల్లంతైన మణికొండ వాసి

- ధన్పాల్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 11 (సింగిడి):** నేపాల్‌లో సంభవించిన భారీ వరదల్లో గల్లంతైన మణికొండకు చెందిన ధన్పాల్ రెడ్డి కుటుంబాన్ని రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పరామర్శించారు. మణికొండలోని వారి నివాసానికి వెళ్లి బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చి, ప్రభుత్వం తాను అండగా ఉంటానని మనోధైర్యాన్ని కల్పించారు. 'రీఛా టూర్స్ ఽ ట్రావెల్స్' ద్వారా నేపాల్ యాత్రకు వెళ్లిన ధన్పాల్ రెడ్డి, అక్కడ అనూహ్యంగా వచ్చిన వరదల్లో చిక్కుకుని గల్లంతయ్యారు. ప్రమాదం జరిగి రోజులు గడుస్తున్నా ఆయన ఆచూకీ లభించక పోవడంతో కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళనలో మునిగిపోయారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ.. ధన్పాల్ రెడ్డి ఆచూకీ కనుగొనేందుకు ప్రభుత్వం తరపున అన్ని రకాల చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ విషయాన్ని వెంటనే రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, కేంద్ర విదేశీ వ్యవహారాల శాఖ నేపాల్ ప్రభుత్వ అధికారులతో



సమన్వయం చేసుకుంటూ గాలింపు చర్యలను వేగవంతం చేసేలా ఒత్తిడి తెస్తామని స్పష్టం చేశారు. ఈ పరామర్శ కార్యక్రమంలో గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లేష్ ముదిరాజ్, ఎక్స్ కౌన్సిలర్ ఫ్లోర్ లీడర్ రామకృష్ణారెడ్డి, నార్సింగి మార్కెట్ చైర్మన్ వేణు గౌడ్, మణికొండ సర్కిల్ పార్టీ అధ్యక్షుడు శ్రీరామ్, కుమార్, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

## మల్కాజ్గిరి కాంగ్రెస్ ఎస్సి విభాగం అధ్యక్షుడిగా దేవేందర్

**అల్వాల్, సెప్టెంబర్ 11 (సింగిడి):** మల్కాజ్గిరి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం ఏ బ్లాక్ అధ్యక్షుడుగా అల్వాల్ పట్టణానికి చెందిన పార్టీ సీనియర్ నాయకుడు ఎం దేవేందర్ నియమితులయ్యారు. ఈ మేరకు టీ పిసిసి ఎస్సి విభాగం అధ్యక్షుడు కావలి చంద్రయ్య పార్టీ పరంగా దేవేందర్‌ను నియమించారు. మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు చేతుల మీదగా దేవేందర్ నియామక పత్రాన్ని అందుకున్నారు. దేవేందర్ నియామకం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మైనంపల్లి అభినందిస్తూ ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా దేవేందర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తనకు అప్పగించిన బాధ్యతలను తూచా తప్పకుండా నిర్వహిస్తానన్నారు. ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు చంద్రయ్యకు మాజీ ఎమ్మెల్యే హనుమంత్‌రావు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.



## కేసీఆర్ చావడం ఆపి పాలనపై శ్రద్ధ పెట్టండి

### ఈర్లపల్లి శంకర్ వ్యాఖ్యలు సరికాదు

### ఖండించిన బిఆర్ ఎస్ పార్టీ నాయకులు

### మడిగె శ్రీనివాస్, లగచర్ల సురేష్, ఎర్రన్ పల్లి శ్రీనివాస్, మాసాని వెంకటయ్య






**కొడంగల్, సెప్టెంబర్ 11 (సింగిడి):** కేసీఆర్ చావాలని, ఆయన చావునే కోరుకుంటున్నామని అనుచిత వ్యాఖ్యలు చేసిన షాద్ నగర్ ఎమ్మెల్యే ఈర్లపల్లి శంకర్ వ్యాఖ్యలను బిఆర్ ఎస్ పార్టీ నాయకులు మడిగె శ్రీనివాస్, లగచర్ల సురేష్, ఎర్రన్ పల్లి శ్రీనివాస్, మాసాని వెంకటయ్య ఖండించారు. కొడంగల్ లోని అంబేద్కర్ కూడలిలో వారు మాట్లాడుతూ, కేసీఆర్ చావాలి అనడం వారి అవివేకం అన్నారు. కేసీఆర్ చావు అంచుకు పోతేనే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందనీ, ఇప్పుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి పీఠం పై కూర్చున్నారనీ ఈ విషయం కాంగ్రెస్ నాయకులు మరచిపోరాదనీ గుర్తుచేశారు. వెంటనే ఎమ్మెల్యే ఈర్లపల్లి శంకర్ కేసీఆర్ కు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. కడియం శ్రీహరిని ఉపముఖ్యమంత్రి ని చేసిన విషయం మరిచిపోరాదనీ గుర్తుచేశారు. కులాలు, మతాలు తారతమ్యం లేకుండా సంక్షేమ పథకాలు అందించిన గొప్పవ్యక్తి కేసీఆర్ అన్నారు. ఎన్నికల సమయం దగ్గర పడుతుండడంతో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం లో భాగంగా కాంగ్రెస్ నాయకులు ఇలాంటి డ్రామాలకు తెరలేపారన్నారు. డైవర్ట్ పాలిటిక్స్ ఆపి పాలనపై శ్రద్ధ పెట్టాలని హెచ్చరించారు.

**ఎమ్మెల్యే శంకర్ పై కేసు నమోదు చేయాలి**

కేసీఆర్ చావాలని, కేసీఆర్ చావునే కోరుతున్నామని మాట్లాడిన షాద్ నగర్ ఎమ్మెల్యే ఈర్లపల్లి శంకర్ పై కేసు నమోదు చేయాలని కొడంగల్ పోలీసు స్టేషన్లో బిఆర్ ఎస్ నాయకులు ఫిర్యాదు చేశారు. ఈకార్యక్రమంలో మడిగె శ్రీనివాస్, లగచర్ల సురేష్, ఎర్రన్ పల్లి శ్రీనివాస్, మాసాని వెంకటయ్య, తలారి మల్లేష్, నరేందర్ రెడ్డి, వెంకటయ్య, శ్రీనివాస్, రవిందర్ గౌడ్, హాకీం తదితరులు పాల్గొన్నారు.

**ఉదయం అరెస్టు-మధ్యాహ్నం విడుదల**

అసెంబ్లీ ముందర బిఆర్ ఎస్ ఎమ్మెల్యే లను అడ్డుకుని, పోలీసులు వారిపట్ల ప్రవర్తించిన తీరు కు నిరసనగా హైదరాబాద్ లో నిరసన కు పిలుపునిచ్చిన బిఆర్ ఎస్ పార్టీ ఇచ్చిన పిలుపు ను తెలుసుకున్న పోలీసులు కొడంగల్ లో బిఆర్ ఎస్ పార్టీ నాయకులు ఎర్రన్ పల్లి శ్రీనివాస్, హక్కీం, లను ముందస్తుగా అరెస్టు చేసి, మధ్యాహ్నం వదిలిపెట్టారు. మున్సిపల్ రెండో వార్డు కౌన్సిలర్ ఆర్. వాణిశ్రీ మధుసూదన్ యాదవ్ ను హౌస్ అరెస్ట్ చేశారు.

### కాంగ్రెస్ ప్రభుత్వం420 హామీలపై

## డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్‌కు బిఆర్ఎస్ నాయకుల వినతిపత్రం




**అల్వాల్, సెప్టెంబర్ 11 (సింగిడి):** ఎన్నికలలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు. 1000 రోజుల పాలన పూర్తి చేసినప్పటికీ ఎన్నికల సమయంలో ఇచ్చిన 6 గ్యారంటీలు, 420 హామీలు, 13 డిక్లరేషన్లు అమలు చేయకపోవడాన్ని నిరసిస్తూ, మాజీ ఎంబీసీ చైర్మన్ నందికంటి శ్రీధర్, మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి, అల్వాల్ సర్కిల్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి డా. బి. ఆర్. అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించడం జరిగింది. వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేర్చుడంబరం పూర్తిగా విఫలమైందని పేర్కొన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే అమలు చేయాలి. ప్రజలను మోసం చేసిన ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ బీఆర్ఎస్ పార్టీ ప్రజల పక్షాన పోరాటాన్ని కొనసాగిస్తామని వారు పేర్కొన్నారు

### వేప ఆకులే కాదు.. వేప పండుతోనూ

# బోలెడు లాభాలు!

### దీని ఔషధ గుణాలు తెలిస్తే అస్సలు వదలరు!

మారుతున్న వాతావరణ పరిస్థితుల వల్ల వచ్చే కాలానుగుణ వ్యాధులను అడ్డుకోవడానికి , శరీర రోగనిరోధక వ్యవస్థను బలోపేతం చేయడానికి వేప పండు ఒక సహజసిద్ధమైన వరంలా పనిచేస్తుంది.ఆయుర్వేదంలో దీనిని సరైన మోతాదులో ఉపయోగించడం వల్ల చర్మ సౌందర్యం మెరుగుపడటమే కాకుండా శరీరం పూర్తిగా శుద్ధి అవుతుంది. వైద్యులు తెలిపిన వివరాల ప్రకారం, వేప పండును క్రమం తప్పకుండా పరిమిత పరిమాణంలో తీసుకోవడం వల్ల కలిగే ప్రధాన ఆరోగ్య ప్రయోజనాలు తెలుసుకుందాం.



ఇన్ఫెక్షన్ల నుండి రక్షణ – రోగనిరోధక శక్తి పెంపు వైద్యులు తెలిపిన వివరాల ప్రకారం, వేప పండులో శక్తివంతమైన యాంటీ బాక్టీరియల్ , యాంటీ ఫంగల్ గుణాలు నిండి ఉంటాయి. ఇవి శరీరంలో చేరే హానికరమైన బ్యాక్టీరియా, వైరస్ , ఫంగస్ ప్రభావాలను సమర్థవంతంగా అడ్డుకుంటాయి. అలాగే ఇందులోని యాంటీఆక్సిడెం ట్లు శరీర కణాలను దెబ్బతీసే ఫ్రీ రాడికల్స్‌తో పోరాడుతా యి. ఇది శరీర సహజ రోగనిరోధక శక్తిని పసందుగా పెంచి, ఇన్ఫెక్షన్ల బారిన పడకుండా కాపాడుతుంది.

జీర్ణవ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది . కడుపు సంబంధిత సమస్యలతో బాధపడేవారికి వేప పండు ఒక మంచి ఔషధంగా పనిచేస్తుందని వైద్యులు తెలిపిన వివరాల ప్రకారం తెలుస్తోంది. దీనిని నియమితంగా తీసుకోవడం వల్ల జీర్ణక్రియ సజావుగా సాగుతుంది. ఇది సాధారణ కడుపు నొప్పులు, గ్యాస్ , కడుపులోని నులిపురు గుల సమస్యల నుండి ఉపశమనం కలిగిస్తుంది. అంతేకాకుండా, ఇది కాలేయం , రక్తాన్ని శుద్ధి చేసే ప్రక్రియను (ణవ్‌శీఞఱటఱఅవ్‌అశీఅ) మరింత వేగవంతం చేస్తుంది.

చర్మ సంరక్షణలో అత్యంత అద్భుతం

ఆయుర్వేద చికిత్సలలో చర్మ వ్యాధుల నివారణకు వేప పండును , దాని గింజల నుండి తీసే నూనెను ఎక్కువగా ఉపయోగిస్తుం టారు. ముఖంపై వచ్చే మొటిమలు, మచ్చలు, తామర , ఫంగల్ ఇన్ఫెక్షన్లను తగ్గించి నిర్మలమైన, ప్రకాశవంతమైన చర్మాన్ని అందించడంలో ఇది అద్భుతంగా సహాయపడుతుంది. ఇది చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచడమే కాకుండా చర్మ కణాలు త్వరగా ముడతలు పడకుండా వృద్ధాప్య ఛాయలను ఆలస్యం చేస్తుంది.

ముందస్తు అవగాహన , వైద్యుల సలహా తప్పనిసరి ప్రకృతి ప్రసాదించిన మొక్కలలో వేప పండు ఎంతో ఉపయోగకరమైన వరం అయినప్పటికీ, సరైన అవగాహన లేదా సమాచారం లేకుండా దీనిని నేరుగా సేవించకూడదు. ప్రతి ఒక్కరి శారీరక తత్వం, వయసు , ఆరోగ్య పరిస్థితి వేర్వేరుగా ఉంటాయి. కాబట్టి వేప పండును లేదా దాని రసాన్ని అంతర్గతంగా ఆహార రూపంలో తీసుకునే ముందు ఎల్లప్పుడూ అర్హత కలిగిన ఆయుర్వేద వైద్యులను సంప్రదించి, వారి సూచనల మేరకు సరైన మోతాదును మాత్రమే వాడటం అత్యంత శ్రేయస్కరం.



## తల్లిదండ్రుల సేవ జీవితానికి సార్థకత

మన భారతదేశం సువిశాలమైన ప్రకృతి అందాలకు, వనరులకు, నదులకు, జీవరాశులకు పుట్టినిల్లు. ఎన్నో వైవిధ్యమైన సంస్కృతులకు, సంప్రదాయాలకు పెద్దపీట వేసింది. పేరు భారతదేశం. ప్రపంచదేశాలు సైతం మన రామాయణ, భాగవత, భగవద్గీత గ్రంథాలను ఆదరించి, అందులో నిక్షిప్తం అయిన విలక్షణమైన విషయాలను లైక్యించి ఆచరించారు. వేదాల్లో సైతం ఎన్నో విషయాలు, విలువలు ఉండటం మన భారతీయులు చేసుకున్న గొప్ప పుణ్యం. ఎన్నో విభిన్నమైన విశిష్టతలు ఉన్నా అతి ప్రధానమైనది జన్మనించిన తల్లిదండ్రులను ఆదరించడం, వారి పట్ల పూజ్యనీయ భావన కలిగి ఉండటం. కానీ మారుతున్న వైజ్ఞానికత, అభివృద్ధి చెందుతున్న ఆర్థిక స్థితిగతులతో పాటు ప్రతి మనిషి విపరీతమైన ఆలోచనలు, ఆశల ముందు తల్లిదండ్రులను పూర్తి స్థాయిలో పట్టించుకునే వారు ఉన్నారా? అనేది ప్రతి ఒక్కరు ఆత్మ పరిశీలన చేసుకోవాల్సిన అంశం. ప్రతి మనిషికి ఈ ప్రపంచాన్ని పరిచయం చేసిన మొట్టమొదటి బడి తల్లిఒడి అయితే, మనకంటూ ఒక గుర్తింపును తీసుకొచ్చి, వ్యక్తిత్వ నిర్మాణాన్ని అందించిన చిరునామా నాన్న. ఎన్నో కష్టాలకు, నష్టాలకు ఓర్చి వారి ప్రతి రక్తపు బొట్టును చెమట చుక్కలుగా మార్చి కన్నవాళ్ల ఎదుగుదలకు, ఉన్నతికి అనుని త్యం శ్రమించిన అమ్మానాన్నను పట్టించుకొని పట్టేది అన్నం పెట్టి వారి ప్రశాంత తకు బాటలు వేసే కొడుకులు, కూతుళ్లు ఎంత మంది ఉన్నారు? మితిమీరిన పోకడలతో, గతి తప్పిన ఆలోచనలతో తమ తమ ఎదుగుదల మీద ఉన్న శ్రద్ధ తల్లిదండ్రులను ఆదరించే విషయాలపై లేదనేది చాలా వరకు వాస్తవం. తల్లిదండ్రులను అవసరానికి వాడిపడేసే వస్తువులుగా చూసే రోజుల్లో మనం ఉన్నామనడానికి సిగ్గుపడాల్సిన అవసరం లేకపోలేదు. నేడు సమాజంలో నలుగురు కొడుకులు ఉన్న కుటుంబాలలో తల్లిదండ్రులను సాధుకష్త జీవులుగా ఒక్కొక్కరికి నెల చొప్పున బలనపాలన చూసుకునే దౌర్భాగ్యం దాపరించింది. తల్లిదండ్రులకు వచ్చే పెన్షన్‌లకు ఆశపడే కొడుకులు ఉండే దుస్థితి కూడా నేడు కళ్లముందు కదలాడుతుంది. బహుళ అంతస్తుల్లో బహు చక్కని ఆనందపు జీవితాన్ని అనుభవించే కొడుకులు అమ్మానాన్నలను మాత్రం వృద్ధాశ్రమాలకు పయనం కడుతున్నారు. నాడు లిన్నరంలో పిల్లలు చేసే ప్రతి పనికి ఓపికతో, ఓర్పుతో, కొండంత సహనంతో భరించి అల్లారుముద్దుగా పెంచి విద్యాబుద్ధులు నేర్పించి సమాజంలో మనకంటూ గౌరవాన్ని, విలువను అందించిన తల్లిదండ్రు లను వృద్ధాప్యంలో కానరాకుండా చేయడం దారుణం. పురాణాల్లో శ్రవణకుమా రుడు లాంటి కొడుకులు కరువయ్యే తల్లిదండ్రులు బ్రతికుండగానే ప్రత్యక్షంగా మానసికంగా, శారీరకంగా వేధించి బాధపెట్టే కుమారులు లెక్కలేనంత మంది ఉన్నారని చెప్పవచ్చు. తల్లిదండ్రులను ప్రాణం ఉన్నంత వరకూ ప్రాణంలా చూసుకునే కొడుకులు, కూతుళ్లు కూడా ఉన్నారు. అలాంటి వాళ్లను ఆదర్శంగా తీసుకొని తల్లిదండ్రులను జాగ్రత్తగా చూసుకోవాలి. తల్లిదండ్రుల సేవ జీవితా నికి ఒక సార్థకత. అదే మనిషిగా మన ప్రధాన లక్షణం. తల్లిదండ్రుల క్షేమం మరిచిన క్షణం మరణించడం సుఖం అనేది నా భావన. తల్లిదండ్రుల పట్ల అశ్రద్ధ, నిర్లక్ష్య భావన జీవితానికి, తర్వాతి తరాలకు తీరని ఆవేదనగా, అసంతృప్తిగా వెంటాడుతుంది. కావున తల్లిదండ్రులను గౌరవిద్దాం, ఆరాధిద్దాం, ఆదరిద్దాం...



**–వంశీకృష్ణ గౌడ్ బండి**
**రంగయ్యపల్లి, రేగొండ,**
**జయశంకర్ జిల్లా, 8688063096**





### ప్రపంచవ్యాప్తంగా మెటా సేవల్లో అంతరాయం





మెటా సేవల్లో ప్రపంచవ్యాప్తంగా అంతరాయం ఏర్పడింది. మెటా యాప్స్ అయిన ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, వాట్సప్, మెసెంజర్, థ్రెడ్స్ యూజర్లు సేవల్లో అంతరాయం ఎదుర్కొంటున్నారు. ఫీడ్ లోడ్ అవ్వకపోవడం, మెసేజులు వెళ్లకపోవడం, లాగిన్ విషయంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. భారత్ సహా ప్రపంచంలోని పలు దేశాలకు చెందిన యూజర్లు మెటా సేవల్లో అంతరాయం గురించి సామాజిక మాధ్యమాల్లో ఫిర్యాదు చేస్తున్నారు. దీనిపై మెటా ఇంకా అధికారికంగా స్పందించలేదు.


## ఆఫర్ల సంగతి మరిచిపోండి..
## స్మార్ట్‌ఫోన్ ధరలు మరింత పెరుగుతాయ్!

స్మార్ట్‌ఫోన్ ధరలపై మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు నథింగ్ కంపెనీ సీఈఓ కార్ల్ పై. రాబోయే రోజుల్లో స్మార్ట్‌ఫోన్ ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని హెచ్చరించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగం నుంచి మెమొరీ చిప్‌లకు డిమాండ్ విపరీతంగా పెరగడమే దీనికి కారణమని ఆయన పేర్కొన్నారు. అందువల్ల రాబోయే పండుగల సీజన్‌లో స్మార్ట్‌ఫోన్ ధరలు తగ్గుతాయని ఆశ పడొద్దని వినియోగదారులకు సూచించారు. ఈ మేరకు 'ఎక్స్' వేదికగా ఆయన పోస్టులు పెట్టారు.

**గతంలో కంటే మెమొరీ చిప్‌ల ధరలు** ఏకంగా 300 శాతం వరకు పెరిగాయని కార్ల్ పై పేర్కొన్నారు. ఒక స్మార్ట్‌ఫోన్ తయారీలో ప్రాసెసర్, డిస్‌ప్లే కంటే మెమొరీ అత్యంత ఖరీదైన భాగంగా మారిందని తెలిపారు. కొన్ని ప్రీమియం ఫోన్లలో మొత్తం హార్డ్‌వేర్ ఖర్చులో మెమొరీ వాటానే 50 శాతానికి పైగా ఉంటోందన్నారు. రాబోయే పండగ సీజన్ లేదా సేల్స్ సమయంలో స్మార్ట్‌ఫోన్లపై గతంలో మాదిరిగా భారీ డిస్కౌంట్లు లభించకపోవచ్చని అభిప్రాయపడ్డారు. ఫోన్ కొనాలనుకునే వారు ఆలస్యం చేస్తే మరింత ఎక్కువ ధర చెల్లించాల్సి రావొచ్చని పేర్కొన్నారు.

మెమొరీ ఖర్చుల పెరుగుదల వల్ల మొబైల్ బ్రాండ్లు తమ లాభాలను కాపాడుకోవడానికి ఫోన్ ధరలను 30 శాతం వరకు పెంచడం లేదా ఫోన్ స్పెసిఫికేషన్లను తగ్గించడం వంటి రెండు ఆప్షన్లలో ఒకదాన్ని ఎంచుకోవాల్సి వస్తుందని కార్ల్ పై అభిప్రాయపడ్డారు. నథింగ్ కూడా దీనికి మినహాయింపు ఏమీ కాదన్నారు. తమ నథింగ్ 4ఏ అభివృద్ధి దశకు, విడుదల సమయానికి మెమొరీ ఖర్చులు రెట్టింపయ్యాయన్నారు. మరికొంతకాలం కొనుగోలును వాయిదా వేయడమా? అనేది వినియోగదారుల ముందున్న మార్గాలని పేర్కొన్నారు.

## దూసుకెళ్లిన సూచీలు..
### సెన్సెక్స్ 1695, నిఫ్టీ 461 పాయింట్లు పైకి



**ముంబయి:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు భారీ లాభాల్లో ముగిశాయి. అమెరికా–ఇరాన్ మధ్య త్వరలో శాంతి ఒప్పందం కుదరొచ్చన్న అంచనాలు, అంతర్జాతీయంగా ముడిచమురు దిగుమతులు దిగి రావడం పాజిటివ్ సెంటిమెంట్‌కు కారణమైంది. దీంతో అంతర్జాతీయ మార్కెట్‌లతో పాటు మన మార్కెట్ సూచీలూ రాణించాయి.

సెన్సెక్స్ ఓ దశలో 1700 పాయింట్లకు పైగా లాభపడగా.. నిఫ్టీ 23,600 ఎగువన ముగిసింది. మదుపర్ల సంపదగా భావించే బీఎస్ఈలో నమోదిత కంపెనీల మొత్తం మార్కెట్ విలువ రూ.9.7 లక్షల కోట్లు పెరిగి రూ.452.33 లక్షల కోట్ల నుంచి రూ.462.05 లక్షల కోట్లకు చేరింది. అంతర్జాతీయ మార్కెట్‌ల నుంచి సానుకూల సంకేతాలతో సెన్సెక్స్ ఉదయం 74,709.27 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 73,832.55) భారీ లాభాల్లోనే ప్రారంభమైంది. రోజంతా కొనుగోళ్ల మద్దతుతో సూచీలు కళకళలాడాయి. ఇంట్రాడేలో 75,608.02 పాయింట్ల వద్ద గరిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 1695.40 పాయిం ట్ల లాభంతో 75,527.95 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 461.30 పాయింట్ల లాభంతో 23,622.90 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 95.11గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో బజాజ్ ఫైనాన్స్, ఎల్‌అండ్‌టీ, ఇండిగో, టైటాన్, ఎటర్నల్ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. టెక్ మహీంద్రా, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ షేర్లు మాత్రమే నష్టాలు చవిచూశాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 86 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 4224 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

**కారణాలు ఇవీ..**
ఇరాన్‌తో త్వరలో శాంతి ఒప్పందం కుదరబోతోందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. వారాంతంలోపు ఇరు దేశాలు ఈ డీల్‌పై సంతకాలు చేయబోతున్నాయని తెలిపారు. హర్మూజ్ తిరిగి తెరుచుకుంటుందని పేర్కొన్నారు. ఈ ప్రకటన ప్రపంచ మార్కెట్‌లతో పాటు మన మార్కెట్‌లో కొత్త ఉత్సాహానికి కారణమైంది. ట్రంప్ ప్రకటనతో అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు దిగి వచ్చాయి. గత కొన్ని రోజులుగా బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 90 డాలర్ల ఎగువన ట్రేడవుతూ వస్తుండగా.. శాంతి ఒప్పందంపై అంచనాలతో మళ్లీ 86 డాలర్ల స్థాయికి చేరడం దిగుమతులపై ఆధారపడే భారత్ వంటి ఆర్థిక వ్యవస్థలకు ఊరట కల్పించే అంశం. శాంతి ఒప్పందంపై ఆశలతో ఆసియా మార్కెట్‌లన్నీ లాభాల్లో ట్రేడయ్యాయి. జపాన్ నిక్కీ దాదాపు 3 శాతం, దక్షిణ కొరియా కోస్పీ 4 శాతం మేర లాభాల్లో ముగిశాయి. ఇతర ఆసియా మార్కెట్‌లు లాభాల్లో ముగియగా.. యూరోపియన్ మార్కెట్‌లు సైతం లాభాల్లో ప్రారంభమయ్యాయి. అంతర్జాతీయ మార్కెట్‌ల నుంచి సానుకూల సంకేతాలతో మన మార్కెట్‌లూ దూసుకెళ్లాయి.



### ధరలు పెంచిన టాటా మోటార్స్..
## జులై నుంచి ఈ కార్లు ప్రియం

ప్రముఖ ఆటోమొబైల్ కంపెనీ టాటా మోటార్స్ పాసింజర్ వెహికల్ లిమిటెడ్ కార్ల ధరలను పెంచేసింది. జులై 1 నుంచి కార్ల ధరలను 1.5 శాతం చొప్పున పెంచుతున్నట్లు తెలిపింది. ఇంటర్నల్ కంబషన్ ఇంజిన్ (×జజు)తో పాటు, ఎలక్ట్రిక్ వాహన (జుఎ) ధరలనూ పెంచుతున్నట్లు కంపెనీ ప్రకటించింది. ఇప్పటికే ప్రముఖ కార్ల తయారీ సంస్థ మారుతీ సుజుకీ జూన్ నుంచి కార్ల ధరలను రూ.30 వేల వరకు పెంచిన వేళ.. టాటా మోటార్స్ నుంచి ఈ ప్రకటన రావడం గమనార్హం.
ముడి సరకు ధరల పెరుగుదల, ద్రవ్యోల్బణం ఒత్తిళ్ల కారణంగా పాక్షికంగా ధరల పెంపు చేపట్టాల్సి వస్తోందని టాటా మోటార్స్ తన రెగ్యులేటరీ ఫైలింగ్‌లో తెలిపింది. అయితే, వినియోగదారులపై పెద్దగా ప్రభావం పడకుండా కొంత మొత్తం మాత్రమే బదిలీ చేస్తున్నట్లు కంపెనీ ఓ ప్రకటనలో పేర్కొంది. మోడల్, వేరియంట్‌ను బట్టి ధరల పెంపు వర్తిస్తుందని కంపెనీ తెలిపింది. టియాగో, ఆల్ట్రోజ్, టిగోర్, పంచ్, నెక్సాన్, సియారా, హ్యారియర్ వంటి సంప్రదాయ ఇంజిన్‌తో నడిచే కార్లతో పాటు టియాగో ఈవీ, టిగోర్, పంచ్ ఈవీ, నెక్సాన్ ఈవీ, కర్వ్ ఈవీ, హ్యారియర్ ఈవీ మోడళ్లను టాటా మోటార్స్ విక్రయిస్తోంది.

## ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలి: సీఐ శివశంకర్



**నారాయణపేట ప్రతినిధి, (సింగిడి):** గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా నారాయణపేట జిల్లా కేంద్రంలో పేట మండల పరిధిలోని గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, సర్పంచులు, గ్రామ పెద్దలు, మండపాల నిర్వాహకులతో నారాయణపేట సీఐ శివశంకర్, టౌన్ ఎస్ఐ వెంకటేశ్వర్లు, రూరల్ ఎస్ఐ సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో శాంతి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గణేష్ మండపాల నిర్వాహకులు మండపా లకు సంబంధించిన పూర్తి వివరాలను పోలీస్ ఆన్‌లైన్ పోర్టల్‌లో ముం దస్తుగా నమోదు చేసుకోవాలని సూచించారు. మండపాల జియో ట్యాగింగ్, బందోబస్తు, ట్రాఫిక్ నియంత్రణతో పాటు అత్యవసర సమయంలో పోలీ సులు త్వరగా చేరుకునేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. మండ పాల వద్ద ఫైర్ సేఫ్టీ నిబంధనలు, విద్యుత్ భద్రతా చర్యలు తప్పనిసరిగా పాటించాలని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రద్దీ నియం త్రణకు చర్యలు తీసుకోవాలని సూచించారు. గణేష్ ఉత్సవాలు, నిమజ్జన కార్యక్రమాల్లో డీజేలకు అనుమతి లేదని, నిబంధనలను ఉల్లంఘించి డీజేలు ఏర్పాటు చేస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సందర్భంగా సీఐ శివశంకర్ మాట్లాడుతూ... గణేష్ ఉత్సవాలను ప్రతి ఒక్కరూ సమన్వయంతో, శాంతియుత వాతావరణంలో నిర్వహించుకోవాలని, పోలీసులకు పూర్తిగా సహకరించాలని కోరారు. నిమజ్జన సమయంలో పోలీసుల సూచనలు పాటిస్తూ భక్తుల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని, ముఖ్యంగా చిన్నారులు, మహిళలు, వృద్ధుల విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. సమావేశంలో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామ సర్పంచులు, గ్రామ పెద్దలు, మండపాల నిర్వాహకులు పాల్గొన్నారు

### ఐక్యత ఫౌండేషన్ సహకారంతో
## గ్రామాలలో తాగు నీటి శుద్ధి



**కల్వకుర్తి (సింగిడి):** వెల్దండ మండలంలోని బైరాపూర్ గ్రామంలో నిర్వహించి త్రాగునీటి నిల్వ ట్యాంకులను పరిశుభ్రపరిచి ప్రజ లకు అందుబాటులో ఉంచారు. సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సహకారంతో అందుబాటులోకి తీసుకువచ్చిన జర్మన్ సాంకేతికతతో కూడిన ప్రత్యేక యంత్రాల సహాయంతో గ్రామాల్లోని తాగునీటి నిల్వ ట్యాంకులను శాస్త్రీయ పద్ధతిలో పరిశుభ్రపరుస్తూ, ట్యాంకుల్లో పేరుకు పోయిన మురికి, వ్యర్థాలను తొలగించి గ్రామ పరిశుభ్రతను నెలకొల్పడం ద్వారా తాగునీటి నాణ్యతను మెరుగుపరిచే చర్యలు చేపడుతున్నారు. ఈ సందర్భంగా తాండా ప్రజలు సుంకి రెడ్డి రాఘవేందర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమం లో సర్పంచ్ మంజుల రాజు, ఉప సర్పంచ్ లక్ష్మీదేవి జంగయ్య, ఐక్యత ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


## తెలంగాణ సాయుధ పోరాట నిప్పురవ్వ ఐలమ్మ

### సిపిఎం తాడూరు మండల కార్యదర్శి అంతటి కాశన్న



**నాగర్ కర్నూల్ (సింగిడి):** తాడూరు మండల కేంద్రంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సాయుధ పోరాటాలు యోధురాలు సాకలి ఐలమ్మ వర్ధంతి సభ ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా సిపిఎం తాడూరు మండల కార్యదర్శి అంతటి కాశన్న మాట్లాడుతూ .అజ్ఞాతంలో ఉన్న నాయకులకు అన్నం గంపల్లో తీసుకెళితే పోలీసులు పట్టుకుంటారని చాకలి బట్టల మూటల్లో అన్నం తీసుకెళ్ళి కమ్యూనిస్టు దళాలకు పెట్టిందని సాహసం, ధైర్యం ఐలమ్మ ఊపిరి. అని అన్నారు. ఐలమ్మ భూ వివాదంలో ఓటమి పాలైన దేశ్ ముఖ్ రామచంద్రారెడ్డి పాలకుర్తిపై అనేకసార్లు దాడులు జరిపించాడని. బాబు దొర పోలీసులతో ఐలమ్మ ఇంటికొచ్చి కమ్యూనిస్టులకు ఎందుకు సాయం చేస్తున్నావు అని ప్రశ్నిస్తే ఐలమ్మ బెదరక. రోకలి బండ అందుకోవడంతో. బాబు దొర తోక ముడిచాడన్నారు నైజాం తొత్తు, మధ్య యుగాల భూస్వామ్య వ్యవస్థ ప్రతినిధి, నరరూప రాక్షసుడైన విసునూరు దేశముఖ్ ను ఎదిరించిన మట్టి మనిషి దాకలి ఐలమ్మ. 'నీ కాళ్ళు మొక్కుత దొరా నీ బాంచెన్ దొరా అన్న తెలంగాణ రైతు కూలీ బిడ్డలు, ఆ దొరలకు వ్యతిరేకంగా గుతపలు, వడిసెల, తుపాకులతో తిరగబడ్డారని. ఐలమ్మ ఆ మహత్తర తిరుగుబాటుకు స్ఫూర్తి, సంకేతం. ఆంధ్ర మహాసభ నాయక త్వంలో ఎర్రజెండా పట్టి ,పోరాడి. పంటను భూమిని దక్కించుకున్నారని దొరలనెదిరిస్తే కష్టాలు తప్పవని, ప్రాణాలు తీస్తారని ఆమెకుతెలుసు. అయినా, లొంగి బతకడం కన్నా పోరాడి మరణించటమే మేలనుకుంది. పరమ దుర్మార్గుడు రామచంద్రారెడ్డి 40 వేల ఎకరాల ఆసామీ, 60 గ్రామాలకు అధిపతి. నైజాంకు నమ్మినబంటు. ఇతని కొడుకు బాబుదొర (జగన్మోహన్ రెడ్డి) దుర్మార్గాలకు, ఆగడాలకు పెట్టింది పేరు. అయినా చాకలి, మంగలి, చేతివృత్తుల ఏకం చేసి పోరాటం చేసిందని అన్నారు ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ చంద్రయ్య రాముడు భీముడు కృష్ణుడు చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## బోధన్‌లో ఉచిత మెగా క్యాన్సర్ నిర్ధారణ శిబిరం



**బోధన్ ప్రతినిధి, (సింగిడి):** బోధన్ పట్టణంలోని రాకాసిపేట్ లయన్స్ కంటి ఆసుపత్రిలో లయన్స్ క్లబ్ ఆఫ్ బోధన్, భవాని, భవాని ఆదర్శ, శ్రీహరి సేవ ఆధ్వర్యంలో హైదరాబాద్ బసవతారకం ఇండో- అమెరికన్ హాస్పిటల్ సౌజన్యంతో శుక్రవారం ఉచిత మెగా క్యాన్సర్ నిర్ధారణ శిబిరాన్ని నిర్వహించారు. లయన్స్ జీఎంటీ ఎండి 320, జిల్లా మాజీ గవర్నర్, లయన్స్ కంటి ఆసుపత్రి వ్యవస్థాపక అధ్యక్షులు లయన్ పోలవరపు బసవేశ్వరరావు నేతృత్వంలో ఈ శిబిరం జరిగింది. ఈ శిబిరంలో నిపుణులైన వైద్య బృందం 250 మందికి పైగా మహిళలు, పురుషులకు క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు, అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించి సలహాలు అందించారు. ఈ సందర్భంగా పోలవరపు బసవేశ్వరరావు మాట్లాడుతూ క్యాన్సర్ ను ప్రారంభ దశలోనే గుర్తిస్తే చికిత్స ద్వారా ప్రాణాలను కాపాడుకునే అవకాశం ఎక్కువగా ఉంటుందని పేర్కొన్నారు. ప్రజల్లో క్యాన్సర్ పై అవగాహన పెంచడం తోపాటు, వ్యాధిని ముందస్తుగా గుర్తించేందుకు క్రమం తప్పకుండా పరీక్షలు చేయించుకోవాల్సిన ప్రాధాన్యతను తెలియజేయాలనే ఉద్దేశంతో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో లయన్స్ జీఈటీ కో-ఆర్డినేటర్ పల్లెంపాటి శ్రీధర్, రీజియన్ చైర్మన్లు తన్నీరు సుబ్బారావు, పాండు రంగారావు, వివిధ లయన్స్ క్లబ్స్ ప్రతినిధులు కరుటూరి సూర్యనారాయణ, నాగేశ్వరరావు, ఉమేష్ షిండే, చక్రవర్తి, విజయ్ కుమార్, ప్రకాష్ గుప్తా, రామకృష్ణ, కృష్ణా రావు, కొత్తపల్లి నవిత, తూము వెంకటలక్ష్మి, పావులూరి సుజాత, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన దినోత్సవంకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

### మట్టి వినాయకులను పూజిస్తే పర్యావరణ పరిరక్షణ

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

**గద్వాల బ్యూరో (సింగిడి):** సెప్టెంబర్ 17వ తేదీన ప్రజా పాలన దినోత్సవంను ఘనంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లన్నీ పక్కడ్బందీగా చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజా పాలన దినోత్సవం ఏర్పాట్లపై శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా ఎస్పీ శ్రీనివాసరావుతో కలిసి కలెక్టర్ సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రోటోకాల్ ప్రకారం అతిధులకు ఆహ్వానాలు, జాతీయ పతాకావిష్కరణకు ఏర్పాట్లు చేయాలన్నారు. కలెక్టరేట్ ఆవరణలోనే కార్యక్రమం నిర్వహిస్తున్నందున టెంట్లు, భారీకేడ్ల ఏర్పాటుతోపాటు స్టేజి అలంకరణ, శుభ్రత, తాగునీరు, ఫైర్ సేఫ్టీ, వైద్య శిబిరం, తదితర ఇతర సౌకర్యాలు ఉండాలన్నారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా జాగ్రత్త వహించాలన్నారు. శాంతి భద్రతలకు సంబంధించి పటిష్ట పోలీస్ బందోబస్తు నిర్వహించాలని తెలిపారు. సెప్టెంబర్ 17వ తేదీ ప్రాధాన్యతను ప్రతిబింబించేలా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. పురపాలికలు, మండలాల్లోనూ ప్రజా పాలన దినోత్సవంను జరపాలని సూచించారు.

ప్రతి ఒక్కరూ మట్టి వినాయకులనే పూజించి పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని జిల్లా కలెక్టర్ కోరారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో తయారుచేసిన విగ్రహాలతో కాలుష్యం పెరుగుతుందని, పర్యావరణహితంగా గణేష్ ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో నిర్వహించుకోవాలని సూచించారు. ముఖ్యంగా అధికారులందరూ మట్టి గణనాథులను పూజించి ప్రజలకు ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. గణేష్ నిమజ్జనంలో ఎలాంటి అపశృతులు చోటు చేసుకోకుండా అవసరమైన ఏర్పాట్లన్ని చేయాలన్నారు. ఈ సందర్భంగా మట్టి వినాయకుల ప్రాధాన్యతపై ముద్రించిన గోడపత్రికలను, విగ్రహాలను ఎస్పీ, ఇతర అధికారులతో కలిసి కలెక్టర్ ఆవిష్కరించారు. పలువురు అధికారులకు, కలెక్టరేట్ సిబ్బందికి మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు మధుమోహన్, నర్సింగరావు, ఆర్డీవో శ్రీనివాసరావు, కలెక్టరేట్ ఏవో మంజుల, పలువురు జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





## ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేసే వరకు పోరాటం

### బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకుడు కురువ పల్లయ్య అరెస్ట్

**గద్వాల ప్రతినిధి (సింగిడి):** పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయడంతో పాటు జీవో నంబర్ 97ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో శుక్రవారం హైదరాబాద్‌లో శాంతియుత ర్యాలీ నిర్వహిం చారు. బషీర్‌బాగ్ చౌరస్తా నుంచి గన్‌పార్క్ వరకు ర్యాలీ చేపట్టిన బీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్, ఉపాధ్యక్షుడు తుంగ బాలు, రాష్ట్ర నాయకులు, జిల్లా కోఆర్డినేటర్లు తదితరులను పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకుడు, జోగులాంబ గద్వాల జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య మాట్లాడుతూ.. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల కాకపోవడంతో



వేలాది మంది విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. గత 33 నెలలుగా కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపించారు. ఒకప్పుడు దేశంలోనే అగ్రస్థానంలో ఉన్న తెలంగాణ విద్యావ్యవస్థ నేడు దిగజారిన పరిస్థితికి చేరడం బాధాకరమన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తన ప్రసంగాల్లో విద్యార్థులు, విద్యావ్యవస్థే భవిష్యత్ తెలంగాణ అని చెబుతున్నప్పటికీ, ఆచరణలో మాత్రం అందుకు భిన్నంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలోని ప్రైవేట్ కళాశాలల్లో చదువుతున్న సుమారు 15 లక్షల మంది విద్యార్థులకు రూ. 12 వేల కోట్లకు పైగా ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించాల్సి ఉందని తెలిపారు. అదేవిధంగా రెండు లక్షల ఉద్యోగాల భర్తీ, జాబ్‌క్యాలెండర్, రూ. 4 వేల నిరుద్యోగ భృతి, విద్యార్థులకు స్కూటీలు విద్యార్థులకు ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని కురువ పల్లయ్య హెచ్చరించారు.

## డ్రగ్స్ నివారణకు కట్టుదిట్టమైన చర్యలు

డ్రగ్స్ సమాచారం ఇచ్చిన వారికి
రూ.10,000 బహుమతి.
విద్యార్థులు, యువతకు డ్రగ్స్ నివారణపై అవగాహన కార్యక్రమాలు
గంజాయి మొక్కలు సాగు చేయకుండా నిఘా ఉంచాలి: కలెక్టర్, ఎస్పీ

**గద్వాల బ్యూరో (సింగిడి):** డ్రగ్స్ మహమ్మారిని జిల్లాలో సమూలంగా పారద్రోలడానికి కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు. స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో నషాముక్త భారత్ అభియాన్ సమన్వ య సమావేశాన్ని నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ విద్యాసంస్థల్లో ముఖ్యంగా కళాశాలలలో డ్రగ్స్ నిర్మూ లనపై పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. అబ్కారీ, పోలీస్ శాఖలు బహిరంగ ప్రదేశాల్లో మద్యపానం తీసుకునే వారిపై నిఘా ఉంచుతూ అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా అడ్డుకట్ట వేయాలన్నారు. బస్టాండ్, రైల్వే స్టేషన్ లతోపాటు విద్యాసంస్థల వద్ద ఉండే దుకాణాలు, ఇండ్ల యజమానులకు ఎవరైనా ఆయా ప్రదేశాల్లో డ్రగ్స్ తీసుకోవడం, రవాణా చేస్తుంటే సమాచారం ఇవ్వాల్సిందిగా కోరాలన్నారు. విద్యాసంస్థల సమీపంలో పొగాకు, గుట్కా విక్రయాలు కూడా జరగకుండా ఆయా దుకాణాల యజమానులకు ఆదేశాలు జారీచేయాలని డీఈఓకు సూచించారు. జిల్లాలోని కొన్ని ప్రాంతాల్లో కొందరు యువత స్టెరాయిడ్స్ వాడుతున్నట్లు తెలిసిందని, వీటి



వలన ఆరోగ్య సమస్యలు ఉత్పన్నమవుతున్నందున కట్టడి చేయాలన్నారు. ముఖ్యంగా జిమ్ ట్రైనర్స్, ఆర్ఎంపి లకు ప్రత్యేకంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ఆదేశించాలన్నారు. జిల్లాలో ఎక్కడ కూడా గంజాయి మొక్కలు సాగు చేయకుండా వ్యవసాయ, పోలీస్ శాఖలు సమన్వయంతో పని చేయాలన్నారు. డ్రగ్స్ కార్యకలాపాలు, రవాణా చేసే వారిపై సమాచారం ఇచ్చే పౌరులకు రూ. 10,000 నగదు బహుమతి ఇస్తామని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రకటించారు. ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ జిల్లాలో గంజాయి, డ్రగ్స్ సరఫరాను సమూలంగా నిర్మూలించేందుకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలను ఇప్పటికే నిర్వహించినట్లు తెలిపారు. జోగులాంబ గద్వాల జిల్లా రెండు రాష్ట్రాల సరిహద్దుల్లో ఉండడంతో చెక్ పోస్టుల వద్ద కూడా విస్తృత తనిఖీలు నిర్వహించి డ్రగ్స్ సరఫరా కాకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో ఇటీవల డ్రగ్స్ కేసులు పెరుగుతున్నందున అరికట్టేందుకు ఈగల్ విభాగంతోను సమన్వయం చేసుకుంటూ ముందుకెళ్తున్నామన్నారు. జిల్లాలోని కొన్ని ప్రాంతాల్లో గంజాయి మొక్కలు సాగు చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని వ్యవసాయ శాఖ అధికారులు కూడా గంజాయి నివారణకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అబ్కారి, రవాణా, ఇతర శాఖల సమన్వయంతో జిల్లాలో డ్రగ్స్ ను పూర్తిస్థాయిలో అరికట్టేందుకు చిత్తశుద్ధితో పనిచేస్తున్నామని ఈ సందర్భంగా ఎస్పీ పేర్కొన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు మధుమోహన్, నర్సింగరావు, ఆర్డీవో శ్రీనివాసరావు, ఇతర శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ధన్‌పాల్‌లక్ష్మీ బాయి విఠల్ గుప్తా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విరాళాలు

**నిజామాబాద్ ప్రతినిధి, (సింగిడి):** వినాయక మండపాల నిర్వహకులు యువత ఉత్సవాలను భక్తి భావంతో నిర్వహించాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ తెలిపారు. ధన్ పాల్ లక్ష్మి బాయి విఠల్ గుప్తా చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో శుక్రవారం నగరంలోని మార్వాడి గల్లి లో గల కార్యాలయంలో వినాయక ఉత్సవ నిర్వాహకులకు చెందాలను రాశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ . ఇందూరు యువత భక్తి మార్గంలో నడవాలని సూచించారు. వినాయక ఉత్సవాలను హిందూ సాంప్ర దాయం ప్రకారం ఎటువంటి లోటుపాట్లకు తావు లేకుండా శాంతియుతంగా నిర్వహించాలని తెలిపారు. ప్రతి సంవత్సరం తమ ట్రస్టు ద్వారా సహకారం



అందిస్తామని గత సంవత్సరం 725 మండపాలకు అందించినట్లు పేర్కొన్నారు. భగవంతుడి ఆశీర్వాదంతో ఈ ఏడాది కూడా వచ్చిన వారందరికీ తన వంతు సహకారం ఉంటుందన్నారు. వినాయకుడు కేవలం ఒక పండుగకు సంబంధించిన దేవుడు కాదని సంస్కృతి సనాతన ధర్మం ఐక్యతకు ప్రతీక అని చెప్పారు. వినాయకుడిని పూజిస్తే విఘ్నాలు తొలగి శుభాలు జరుగుతాయన్నారు. ఇంటింటా గణపతి పూజా చాలాకాలంగా ఉన్నప్పటికీ సామూహిక ఉత్సవాలకు బాలగంగాధర్ తిలక్ ప్రోత్సహించాడని గుర్తు చేశారు. దీనిద్వారా ప్రజలు ఒకచోట చేరి సామూహిక ఐక్యతను పెంపొందించుకొనే అవకాశం ఉంటుందన్నారు. శనివారం కూడా ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు ఉంటుందన్నారు.

## రైస్‌మిల్లర్ల పెండింగ్‌లో ఉన్న మిల్లింగ్ చార్జి బకాయిలను విడుదల చేయాలి

### ధర్నాచౌక్ లో రైస్ మిల్లర్స్ అసోయేషన్ ఆధ్వర్యంలో భారీ ధర్నా

**నిజామాబాద్ ప్రతినిధి ,(సింగిడి):** రైస్ మిల్లర్ లకు 2016 నుంచి రావాల్సిన మిల్లింగ్ చార్జీల బకాయిలను వెంటనే విడుదల చేయాలని, అలాగే మిల్లింగ్ చార్జీని రూ. 150కి పెంచాలని రైస్ మిల్ యజ మానులు డిమాండ్ చేశారు. నిజామాబాద్ నగరంలోని ధర్నా చౌక్ వద్ద నిజామాబాద్ జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ , ది నిజామాబాద్ డిస్టిక్ రైస్ మిల్లర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం ధర్నా చౌక్ లో ధర్నా నిర్వహించారు. రైస్ మిల్లర్స్ అందరూ పెద్ద ఎత్తున పాల్గొని నినాదాలు చేసి ధర్నాను విజయవం తం చేశారు. అనంతరం నిజామాబాద్ జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు మోటూరి దయానంద్ గుప్తా, కార్యదర్శి వడ్డీ మోహన్ రెడ్డి, ది నిజామాబాద్ డిస్టిక్ రైస్ మిల్లర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కాపర్తి శ్రావణ్ మీడియాతో మాట్లాడుతూ సీఎంఆర్ కింద క్వింటాలుకు ఇవ్వాల్సిన ఔటర్న్ 67 కిలోల బియ్యంతో రైసిమిల్లర్ లకు తీవ్ర నష్టం జరుగుతోందని





వాపోయారు. గతంలో జరిపిన టెస్ట్ మిల్లింగ్ రిపోర్టులను బహిర్గతం ఎందుకు చేయడం లేదో చెప్పాలన్నారు. తప్పనిసరిగా టెస్ట్ మిల్లింగ్ చేసి ఎంత ఔటర్న్ వస్తుందో అంతే ఇస్తామని స్పష్టం చేశారు. ఔటర్న్ నిష్పత్తిని ఖరీఫ్, రబీ పంటలకు వేర్వేరుగా నిర్ధారించాలని డిమాండ్ చేశారు. విజిలెన్స్, ఎన్ఫోర్స్మెం ట్, టాస్కోర్స్ ఆకస్మిక దాడులను వెంటనే నిలిపేవేయాలని, మిల్లర్లతో ప్రభుత్వం చర్చలు జరపాలన్నారు. ఎఫ్‌సీఐ కఠినమైన నిబంధనలను కొంత మేర సడలించాలని, ఖరీఫ్ ధాన్యాన్ని పూర్తిగా రా రైస్ గా, రబీ ధాన్యాన్ని పూర్తిగా బాయిల్డ్ రైస్ గా మాత్రమే స్వీకరించాలన్నారు. 2022-23 రబీ టెం డర్ ధాన్యం ధరను న్యాయబద్ధంగా నిర్ణయించాలని డిమాండ్ చేశారు. మిల్లర్లను ఇబ్బందులకు గురి చేయొద్దని, సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున రైస్ మిల్లుల యజమానులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఐదు రోజుల బ్యాంకింగ్ విధానాన్ని వెంటనే అమలు చేయాలి

### ధర్నాచౌక్ లో బ్యాంకు ఉద్యోగుల భారీ సమ్మె



**నిజామాబాద్ ప్రతినిధి, (సింగిడి):** ఐదు రోజుల పని విధానాన్ని తక్షణమే అమలు చేయాలని ప్రధాన డిమాండ్‌తో పాటు బ్యాంకు ఉద్యోగులు, అధికా రులు గత 11 సంవత్సరాలనుండి ఎదుర్కొంటున్న ఇతర సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ (యూఎఫ్ బియూ) ఇచ్చిన దేశవ్యాప్త సమ్మె పిలుపు మేరకు నిజామాబాద్ జిల్లాలో భారీ ధర్నా ని4ర్వహించారు. ఈ సందర్భంగా నిజామాబాదు యూనిట్ కన్వీనర్ రమేష్, గురునాథ్‌లు మాట్లాడుతూకేంద్ర ప్రభుత్వ కార్యాల యాలు, ఆర్ బిఐ, ఎన్ఏబీఏఆర్ డీ, ఎస్ ఈబీఐ, ఎల్ఐసి వంటి సంస్థలకు ఇప్పటికే 5 రోజుల పని విధానం అమలులో ఉందని, బ్యాంకులకి కూడా ఇప్పటికే సాను కూల పరిణామాలు చోటుచేసుకున్నప్పటికీ, అమలులో జరుగుతున్న జాప్యాన్ని ఉద్యోగ సంఘాలు తీవ్రంగా వ్యతిరేకించాయన్నారు. "బ్యాంకు ఉద్యోగులు పని వేళలు ముగిసిన తర్వాత కూడా పెండింగ్ పనులను పూర్తి చేస్తున్నారు. సెలవు రోజుల్లో సైతం విధులు నిర్వహించాల్సిన పరిస్థితులు ఉన్నాయి. సాంకేతికత పెరిగినా పని భారం మాత్రం తగ్గలేదు. ఉద్యోగుల పని--జీవిత సమతుల్యత కోసం 5 రోజుల పని దినాలను వెంటనే అమలు చేయాలని నాయకులన్నారు. బ్యాంకుల లాభాల్లో ఉద్యోగుల కృషి కీలకమని పేర్కొంటూ న్యాయమైన పీఎల్ఐని అందరికీ సమానంగా, పారదర్శకంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే బ్యాంకుల్లో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేసి ఉద్యోగులపై పెరుగుతున్న పని భారాన్ని తగ్గించాలని కోరారు. ఎన్ పీఎస్ స్థానంలో ఓపీఎస్ పునరుద్ధరణ, పెన్షన్ సమస్యల పరిష్కారం, రిటైర్డ్ ఉద్యోగుల వైద్య బీమా భారాన్ని తగ్గించడం తదితర సమస్యలను కూడా పరిష్కరించాలని నాయకులు డిమాండ్ చేశారు. "5 రోజుల పని దినాలు, తగినంత సిబ్బంది, గ్రాట్యుటీ పెంపు, ఎన్ పీఎస్ లో అదనంగా జమ చేసే 4% చందాపై ఆదాయపు పన్ను మినహా యింపు, పెన్షన్ అప్డేషన్ వంటి న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం, ఐబీఏ సానుకూలంగా పరిగ ణించి వెంటనే పరిష్కరించాలి, లేనియెడల ఇదివరకే ప్రకటించిన విధంగా నెల చివరన జరిగే మూడు రోజుల సమ్మెకు అక్టోబర్ లో నిరవధిక సమ్మెకు కూడా వెనకాడ బోమని హెచ్చరించారు. సమ్మెను విజయవంతం చేసిన బ్యాంకు ఉద్యోగులకు , అధికారులకు , ఈ సమ్మెకు సంఘీభావం తెలిపిన ఇతర ట్రేడ్ యూనియన్లకు యూఎఫ్ బీయూ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. సమ్మెలో నిజామాబాద్ జిల్లాలోని వివిధ బ్యాంకులకు చెందిన సుమారు 1000 మంది ఉద్యోగులు, అధికా రులు పాల్గొని సమ్మెను విజయవంతం చేశారన్నారు. ఈ సమ్మెలో యూఎఫ్ బీయూ నాయకులు రాజు, మనోజ్ సింగ్, వంశీ, సందీప్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పోచమ్మ బోనాలలో పాల్గొన్న సర్పంచ్ డోకూరి సునీత ప్రభాకర్ రెడ్డి



**కల్వకుర్తి (సింగిడి):** తలకొండపల్లి మండలం పడకల్ గ్రామంలో పోచమ్మ బోనాల వేడుకలను గ్రామ ప్రజలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు సంప్రదాయబద్ధంగా బోనాలను నెత్తిన ఎత్తుకుని పోచమ్మ తల్లికి సమర్పించారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, గ్రామ ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ పోచమ్మ బోనాల వేడుకల్లో పడకల్ సర్పంచ్ డోకూరి సునీత ప్రభాకర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ ప్రజలకు పోచమ్మ తల్లి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండా లని, గ్రామంలో శాంతి, సౌభ్రాతృత్వం, సుభిక్షత నెలకొనాలని ఆకాంక్షించారు. వేడుకల సందర్భంగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. భక్తుల రాకతో ఆలయ పరిసరాలు సందడిగా మారాయి. కార్యక్రమం లో స్థానిక నాయకులు యువకులు మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

### ఉచిత కుట్టుమిషన్ల దరఖాస్తుల
## గడువును పొడగించాలి

### బీసీ వెల్ఫేర్ అధికారి సాయికుమార్ కు వినతి




**నిజామాబాద్ ప్రతినిధి, (సింగిడి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన బీసీ మహిళలకు ఉచిత వెయ్యి కుట్టుమిషన్ల పంపిణీ దరఖా స్తులకు గడవు పొడగించాలని బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి కొట్టూర్ చంద్రకాం త్ ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు శుక్రవారం బీసీ వేల్ఫేర్ అధికారి సాయికుమార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కొట్టూర్ చంద్ర కాంత్ మాట్లాడుతూ ఈ నెల 15వ తేదిలోగా ఉచిత కుట్టుమిషన్లకు దరఖాస్తు చేసుకోవాలని ప్రభుత్వం సూచించిందని కానీ 12 రెండవ శనివారం, 13 ఆదివారం, 14 వినాయకచవితి వరుస సెలవులు వస్తున్నయ న్నారు. కుల, ఆధాయ సర్టిఫికెట్ల కోసం దరఖాస్తులు చేసుకున్న వారివి ఎమ్మార్వో కార్యాల యాల్లో పెండింగ్ లో ఉన్నాయని దీంతో దరఖాస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. మరికొంత సమయం పొడగిస్తే కుల, ఆదాయ సర్టిఫికెట్ల దరఖాస్తులు చేసుకున్నా వారు సైతం ఉచిత కుట్టుమిషన్ల కోసం దరఖాస్తు చేసుకునే వీలుంటుందన్నారు. కావున ఈ విషయాన్ని ప్రభుత్వానికి, ఉన్నతాధికారుల ద-ష్టికి తీసుకెళ్లాలని కోరారు.

## కమ్మర్‌పల్లి చెక్‌పోస్టును తనిఖీ చేసిన పోలీస్ కమిషనర్



**ఆర్మూర్ (సింగిడి):** వినాయక చవితి ఉత్సవాల నేపథ్యంలో భారీ గణేష్ విగ్రహాలు నిజామాబాద్ వైపు తరలివచ్చే క్రమంలో భద్రతా చర్యల్లో భాగంగా కమ్మర్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని హనుమాన్ గుడి వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక చెక్‌పోస్టును శుక్రవారం నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య తనిఖీ చేశారు. కోరుట్ల వైపు నుంచి నిజామాబాద్ వైపు తరలిస్తున్న భారీ గణేష్ విగ్రహాలకు సంబం ధించిన పూర్తి వివరాలను సేకరించడం , వాహనాల రాకపోక లను పర్యవేక్షించడం , విగ్రహాల పరిమాణం , తరలింపు మార్గం , నిర్వాహకుల వివరాలు తదితర అంశాలను నమోదు చేయడం కోసం ఈ ప్రత్యేక చెక్‌పోస్టును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సీపీ చెక్‌పోస్ట్ వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీసు సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రతి భారీ గణేష్ విగ్రహానికి సంబంధించిన వివరాలను పద్ధతిగా నమోదు చేయ డంతో పాటు , విగ్రహాల తరలింపు సమయంలో ట్రాఫి క్‌కు ఎలాంటి అంతరాయం కలగకుండా , ప్రజలకు ఇబ్బందు లు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అలాగే భారీ విగ్రహాలను తరలించే వాహనాల్లో భద్రతా ప్రమాణాలు పాటిస్తున్నారా , వాహనాలకు అవసరమైన పత్రాలు ఉన్నాయా , డ్రైవర్లు నిబంధనలు పాటిస్తున్నారా అనే అంశాలను కూడా పరిశీలించాలని సిబ్బందికి సూచించారు. వినాయక చవితి ఉత్సవాలను ప్రశాంతమైన , సురక్షితమైన వాతావరణంలో నిర్వహించేందుకు పోలీస్ శాఖ అన్ని ముం దస్తు చర్యలు చేపడుతోందని , గణేష్ ఉత్సవ నిర్వాహకులు పోలీసులకు సహకరించి ట్రాఫిక్ , ప్రజా భద్రతకు సంబంధిం చిన నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని పోలీస్ కమిషనర్ కోరారు.

## జాతీయ పోషణ మాసం పోస్టర్ల ఆవిష్కరణ



**బోధన్ ప్రతినిది (సింగిడి):** సాలురా మండల కేంద్రంలో జాతీయ పోషణ మాసంకు సంబంధించిన పోస్ట ర్లను ఆవిష్కరించారు. సాలురా మండల ప్రత్యేక అధికారి, బోధ న్ డి ఎల్ పి ఓ నాగరాజు, ఎంపీడీవో నరసయ్య, సర్పంచుల చేతుల మీదగా పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ గంగావేణి మాట్లాడుతూ ఈనెల 9 నుంచి అక్టోబర్ 8వ తేదీ వరకు అంగన్వాడీ కేంద్రాలలో పోషకాహారం ప్రాధాన్యత గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని సర్పంచులు పాల్గొన్నారు.

ప్రభాతనవ SINGIDI తెలుగు దినపత్రిక
సింగిడి
ప్రతి రంగూ ఓ నిజం
Singidi
శనివారం 12-9-2026

## మెప్మా ఆధ్వర్యంలో వీధి వ్యాపారులతో సమావేశం

**వ్యాపార అభివృద్ధికి రుణాలను సద్వినియోగం చేసుకోవాలి**
**మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్**




**జమ్మికుంట, (సింగిడి):** జమ్మికుంట పట్టణ పరిధిలోని వీధి వ్యాపారులతో మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ సమావేశంలో చైర్మన్ మాట్లాడుతూ, చిరు వ్యాపారులు తమ వ్యాపార అభివృద్ధికి మెప్మా అందిస్తున్న రుణాలను సద్వినియోగం చేసుకొని వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. ప్రస్తుతం మీరు చేస్తున్న వ్యాపారానికి మెప్మా అందిస్తున్న రుణాన్ని తీసుకొని వ్యాపారాన్ని మరింత అభివృద్ధి చేసుకొని మీ కుటుంబాలకు ఆర్థిక భరోసాను చేకూర్చుకోవాలని తెలిపారు. తీసుకున్న రుణాన్ని క్రమం తప్పకుండా చెల్లించి మళ్లీ తిరిగి పొందాలని క్రమం తప్పకుండా రుణం చెల్లిస్తే మీకు మరింత ఎక్కువ మొత్తం అందిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెప్మా ఇన్చార్జ్ టిఎంసి మల్లీశ్వరి తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ పలువురు విధి వ్యాపారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సత్కారం

**విద్యాభివృద్ధికి విశేష సేవలందించిన ఉపాధ్యాయులకు అవార్డులు ప్రదానం.**



**కరీంనగర్ , (సింగిడి):** కొత్తపల్లి మండలంలో ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డు ప్రదానోత్స వాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ, విద్యాభివృద్ధికి విశేష కృషి చేసిన ఉపాధ్యాయులను సన్మానించి అవార్డులను అందజేశారు. మండల విద్యాశాఖాధికారి తుమ్మ ఆనందం ముఖ్య అతిథిగా హాజరై అవార్డులు ప్రదానం చేశారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని, వారి సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల రెవెన్యూ అధికారి వెంకటలక్ష్మి, సముదాయ ప్రధానోపాధ్యాయుడు కన్నం రమేష్, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అవార్డులు అందుకున్న ఉపాధ్యాయులను అధికారులు, సహచరులు అభినందించారు.

## సమాజ అభివృద్ధిలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం

**మున్సిపల్ చైర్ పర్సన్ రొంటాల సుహాసిని**



**జమ్మికుంట, (సింగిడి):** సమాజ అభివృద్ధిలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ రోశీటాల సుహాసిని అన్నారు. శుక్రవారం హుజురాబాద్ మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఉత్తమ ప్రభుత్వ ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమం జరిగింది. ఆమె మాట్లాడుతూ.... ఉపాధ్యాయుల వల్లనే దేశ భవిష్యత్తు మారుతుందని ఆ విషయం సమాజం గుర్తించింద న్నారు. ఎంపీడీవో తూర్పాటి సునీత మాట్లాడుతూ.... ఉపాధ్యాయుల గొప్పతనం తెలుసు కున్న సమాజం మరింత అభివృద్ధి చెందుతుంది అన్నారు. హుజురాబాద్ మండలంలో నో అడ్మిషన్స్ అనే విధంగా బోర్డు ఉండే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని దానికి తన సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని అన్నారు. ఎంఈఓ విడపు శ్రీనివాస్ మాట్లాడుతూ... ప్రతి ఏడాది ఉపాధ్యాయు లను మరింత ప్రోత్సహించే ఉద్దేశంతో అవార్డులను అందిస్తున్నామని అన్నారు. ప్రతి ఏడు ఉపాధ్యాయుల అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. మండలంలో మొత్తము 18 మంది ఉపాధ్యాయులను సన్మానించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మండలం లోని వివిధ కాంప్లెక్స్ లో గల ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా ఉపాధ్యాయ సంఘాలు అధికారులు ప్రజా ప్రతినిధులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపా ధ్యాయురాలు దేవరం శోభారాణి, అనురాధ, శ్రీ భవాని, ఉపాధ్యాయ సంఘం నాయకులు పోలంపల్లి ఆదర్శ రెడ్డి, అజ్మీరా రవి నాయక్, చక్రధర్, భాగ్యరేఖ, కొండి రవీందర్, కొంపల్లి సంజీవ్, మండలంలో ఉపాధ్యాయులు విద్యా అభిమానులు, తదితరులు పాల్గొన్నారు

## పోషణ మాసంతో ఆరోగ్యకర సమాజానికి బాటలు



**ధర్మపురి, (సింగిడి):** పోషకాహారంతోనే ఆరోగ్యకరమైన భవిష్యత్ తరాలను తీర్చిదిద్దవచ్చని ధర్మపురి మున్సిపల్ చైర్‌పర్సన్ వేముల నాగలక్ష్మి అన్నారు. గర్భిణీలు, బాలింతలకు పౌష్టికాహారం అందించడంతోపాటు చిన్నారుల్లో పోషకాహార లోపాన్ని నివారించేందుకు అంగన్‌వాడీ కేంద్రాలు కీలకంగా పనిచేస్తున్నాయని పేర్కొన్నారు.

తెలంగాణ ప్రభుత్వం మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పోషణ అభియాన్--పోషణ మాసం కార్యక్రమాన్ని ధర్మపురి ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో శుక్రవారం ధర్మపురి పట్టణంలోని ఐదో వార్డులో ఉన్న అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్‌పర్సన్ వేముల నాగలక్ష్మి హాజరయ్యారు. ముఖ్యంగా మూడేళ్లలోపు పిల్లల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాల్సిన అవసరం ఉందని నాగలక్ష్మి తెలిపారు. గర్భిణీలు, బాలింతలకు అవసరమైన పౌష్టికాహారం అందించడం, చిన్నారుల్లో పోషకాహార లోపాన్ని గుర్తించి నివారించడం అంగన్‌వాడీ కేంద్రాల ప్రధాన లక్ష్యాల్లో ఒకటని పేర్కొన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులకు పౌష్టికాహారం, ఆరోగ్య పరిరక్షణ, ప్రాథమిక విద్య అందించడంతోపాటు తల్లులకు పోషకాహారం, ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కల్పిస్తున్నారని తెలిపారు. పిల్లల ఎదుగుదల, ఆరోగ్యకరమైన జీవనానికి చిన్ననాటి నుంచే సమతుల్య ఆహారం అందించడం ఎంతో ముఖ్యమన్నారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ సూపర్‌వైజర్ డాక్టర్ స్వప్న, అంగన్‌వాడీ టీచర్ మాధవిలత, ఉపాధ్యాయుడు, గర్భిణీలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వినాయక నిమజ్జన స్థలాన్ని పరిశీలించిన కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి

**భక్తులకు ఇబ్బందులు లేకుండా**
**విస్తృత ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచన**



**కరీంనగర్ , (సింగిడి):** వినాయక నవరాత్రుల సందర్భంగా కొత్తపల్లి చెరువు వద్ద ఏర్పాటు చేస్తున్న వినాయక విగ్రహాల నిమజ్జన స్థలాన్ని సుడా మాజీ చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి శుక్రవారం పరిశీలించారు. గతంలో నిమజ్జనం నిర్వహించిన స్థలానికి సంబంధించి భూ పట్టాదారు కోర్టును ఆశ్రయించడంతో ఈసారి ప్రత్యామ్నాయ స్థలంలో ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. నిమజ్జనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన సౌకర్యాలు కల్పించాలని అధికారులను కోరారు. సమస్య కోర్టు పరిధిలో ఉన్నందున న్యాయస్థానానికి సమాచారం అందించి స్థల వినియోగంపై చర్యలు తీసుకోవాలని సూచించారు. కొత్త నిమజ్జన స్థలం విస్తృతంగా ఉండేలా చూడాలని, 500కు పైగా విగ్రహాలు వచ్చే అవకాశం ఉన్నందున నిమజ్జనం అనంతరం వాహనాలు త్వరగా బయటకు వెళ్లేలా ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి సీఐ బిల్ల కోటేశ్వర్, మున్సిపల్ సిబ్బంది పరశురాములు, కాంట్రాక్టర్ సతీష్, స్థానిక నాయకులు గడ్డం శ్రీనివాస్, పొన్నం శ్రీనివాస్, గున్నాల రమేష్, ఖాజా, దుబ్బాసి కుమార్, తుమ్మ ప్రతాప్‌రెడ్డి, రాపర్తి రాజు, చింతల శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నోటీసులు వ్యక్తిగతంగా ఇవ్వాల్సిందే

**ఎస్ఐఆర్ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలి: కలెక్టర్ బి. సత్యప్రసాద్**



**ధర్మపురి (సింగిడి):** నో మ్యాపింగ్, అనామలీస్ ఓటర్లకు జారీ చేస్తున్న నోటీసులను సంబంధిత ఓటర్లకు వ్యక్తిగతంగా అందజే యాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు. ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను నిబంధనల మేరకు పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. అర్హత కలిగిన ఏ ఒక్క ఓటరు కూడా ఓటు హక్కును కోల్పోకుండా అధికా రులు బాధ్యతాయుతంగా పనిచేయాలని స్పష్టం చేశారు. ధర్మపురి మున్సిపల్ పరిధిలో కొనసాగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియను శుక్రవారం కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఓటర్లకు జారీ చేస్తున్ననోటీసులు, వాటిపై నిర్వహిస్తున్న విచారణ, ఓటర్ల నుంచి సేకరిస్తున్న ఆధారాలు, సంబంధిత వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్న విధానాన్ని అధికారులను అడిగి తెలుసుకున్నారు.

**ప్రతి దశలో అప్రమత్తత**

ఎస్ఐఆర్ నోటీసులపై విచారణను పూర్తి స్థాయిలో, ఎన్నికల నిబంధన లకు అనుగుణంగా నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. ఓటర్ల నుంచి సేకరించిన ఆధారాలు, ఇతర వివరాలను ఆన్‌లైన్‌లో సక్రమంగా నమో దు చేయాలని సూచించారు. వివరాల నమోదులో ఎలాంటి పొరపాట్లు, తేడాలు చోటుచేసుకోకుండా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాల న్నా రు. నోటీసుల జారీ, వాటిని ఓటర్లకు అందజేయడం, విచారణ నిర్వహిం చడం, ఆధారాల సేకరణ, వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయడం వంటి ప్రతి దశను పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు.

**అర్హులెవరూ ఓటు హక్కు కోల్పోవద్దు**

అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే లక్ష్యమని కలెక్టర్ పేర్కొన్నారు. అదే సమయంలో అనర్హమైన లేదా తప్పుగా నమోదైన వివరాలను నిబంధనల ప్రకారం పరిశీలించి, అవసరమైన సవరణలు



చేపట్టాలని ఆదేశించారు. "అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే మన లక్ష్యం. ఎస్ఐఆర్ ప్రక్రియలో పారదర్శకత, నిష్పక్షపాతంగా వ్యవహరించడం, నిబంధనలను కచ్చితంగా పాటించడం అత్యంత ముఖ్యం" అని కలెక్టర్ బి. సత్యప్రసాద్ పేర్కొన్నారు.

**పుష్కర పనుల పరిశీలన**

అనంతరం 2027లో జరగనున్న గోదావరి పుష్కరాల నేపథ్యంలో ధర్మపురిలోని గోదావరి నది వద్ద కొనసాగుతున్న పనులను కలెక్టర్ పరిశీలించారు. పుష్కర ఘాట్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని, ప్రణాళికలకు అనుగుణంగా పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. భక్తులు, వీఐపీలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ముందస్తు ఏర్పాట్లపై దృష్టి సారించాలని సూచించారు. ఈ పరిశీలనలో జగిత్యాల ఆర్డీఓ మధుసూదన్, ధర్మపురి మున్సిపల్ చైర్మన్ నాగలక్ష్మి, తహసీల్దార్ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, పంచాయతీరాజ్ శాఖ అధికారులు, బీఎల్ఓలు తదితరులు పాల్గొన్నారు.

## ఆదిత్య అమృత ఆసుపత్రుల ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యం**
**ఆస్పత్రుల మేనేజింగ్ డైరెక్టర్ ఎలుక దేవేందర్ రెడ్డి**



**జమ్మికుంట, (సింగిడి):** వీణ వంక మండలం హిమ్మత్ నగర్ గ్రామంలో శుక్రవారం జమ్మికుంట పట్టణంలోని మల్టీ స్పెషా లిటీ ఆసుపత్రులైన ఆదిత్య అమృత హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిం చారు. ఈ వైద్య శిబిరంలో ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ ఆకుల శ్రీనివాస్ (జనరల్ మెడిసిన్), డాక్టర్ భరత్ (న్యూరాలజిస్ట్), డాక్టర్ గ్రీష్మ (గైనకాలజిస్ట్) పాల్గొని గ్రామస్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా రోగులకు ఉచిత షుగర్ పరీక్షలు నిర్వహించ డంతో పాటు, అవసరమైన మందులను కూడా పూర్తిగా ఉచితంగా అందజేశారు. ఈ సంద ర్భంగా దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల ప్రజలకు మా ఆస్పత్రుల ద్వారా ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి మెరుగైన వైద్యాన్ని అందించడం జరుగుతుందని ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకో వాలని సూచించారు. ఈ అవకాశం కల్పించిన గ్రామ సర్పంచ్ జడల శ్రీకాంత్, ఉప సర్పంచ్ మేక శ్రీనివాస్, పాలకవర్గ సభ్యులు గ్రామ పెద్దలకు ఆదిత్య అమృత హాస్పిటల్ మేనే జింగ్



డైరెక్టర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజుల్లో వివిధ గ్రామాల్లో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించి, అవసరమైన వైద్య సేవలను ప్రజ లకు అందించడంలో ఆదిత్య మరియు అమృత హాస్పిటల్ యాజమాన్యం ముందుంటుందని పేర్కొన్నారు.

## రాష్ట్రస్థాయి ప్రదర్శనల్లో మహిళా కళాశాలకు బహుమతులు

**తెలుగు, రసాయన శాస్త్ర విభాగాల ప్రాజెక్టులకు అవార్డులు, విద్యార్థినులు, అధ్యాపకులకు, కళాశాల ప్రిన్సిపాల్ డా.వరలక్ష్మి అభినందనలు**




**కరీంనగర్, (సింగిడి):** కరీంన గర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల (స్వయం ప్రతిపత్తి) విద్యార్థినులు కమిషనర్ ఆఫ్ కాలేజియేట్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో నిర్వహిం చిన జిజ్ఞాస విద్యార్థి అధ్యయన ప్రాజెక్టుల రాష్ట్రస్థాయి ప్రదర్శనల్లో ప్రతిభ కనబరిచి రెండు ద్వితీయ బహుమతులు సాధించారు. తెలుగు విభాగంలో కాజీపేట వెంకట రమణ మార్గదర్శ కత్వంలో రూపొందించిన "దాశరథి గీతాలు -- ఉద్యమ స్ఫూర్తి" ప్రాజెక్టుకు, రసాయన శాస్త్ర విభాగంలో డా. రావుల మొగిలి మార్గదర్శ కత్వంలో రూపొందించిన "అరటి తొక్కల నుంచి పర్యావరణ హిత, జీవ విచ్ఛిన్న పాలిమర్ తయారీ, భౌతిక, రసాయన లక్షణాల అధ్య యనం" ప్రాజెక్టుకు రాష్ట్రస్థాయిలో ద్వితీయ బహుమతులు లభించా యి. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా. డి. వరలక్ష్మి విద్యార్థి నులు, ప్రాజెక్టుల మార్గదర్శక అధ్యాపకులను అభినందించారు. కరీంనగర్ నుంచి తమ కళాశాల ప్రాజెక్టులు రాష్ట్రస్థాయిలో ద్వితీయ స్థానాలు సాధించడం గర్వకారణమని పేర్కొ న్నారు. భవిష్యత్తులోనూ ఉత్తమ ప్రాజెక్టుల రూపకల్పనకు అధ్యాపకులు, విద్యార్థినులు సమష్టిగా కృషి చేయాలని సూచించారు. బహు మతులు సాధించిన విద్యార్థినులు, మార్గదర్శక అధ్యాపకులను కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది అభినందించారు.

## యోగాలో తెలంగాణ క్రీడాకారులు ఒలింపిక్ స్థాయికి ఎదగాలి

**భారతీయ సంస్కృతికి ప్రతీక యోగా రాష్ట్రస్థాయి పోటీలకు 24 జిల్లాల నుంచి వెయ్యి మంది క్రీడాకారులు**
**ఆల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్,వి నరేందర్ రెడ్డి**

**కరీంనగర్, (సింగిడి):** 20 36లో భారత్‌లో జరిగే ఒలింపిక్స్‌లో తెలంగాణ నుంచి ఎక్కువ మంది క్రీడాకారులు యోగాలో పాల్గొనే స్థాయికి ఎదగాలని ఆల్ఫోర్స్ విద్యా సంస్థల చైర్మన్, జిల్లా ఒలింపిక్ సంఘం పోష కులు వుటుకూరి నరేందర్ రెడ్డి ఆకాంక్షించారు. కరీంనగర్ జిల్లా యోగా సంఘం ఆధ్వర్యంలో కొత్తపల్లిలోని ఆల్ఫోర్స్ ఈ-టెక్నో పాఠశాలలో శుక్రవారం 13వ రాష్ట్రస్థాయి సబ్‌జూనియర్, జూనియర్ బాలబాలికల యోగా పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ముఖ్యఅతిథిగా పాల్గొన్న నరేందర్ రెడ్డి మాట్లాడుతూ భారతీయ సంస్కృతికి ప్రతీకగా నిలిచే యోగా శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఆరోగ్యానికి ఎంతో ఉపయోగకరమన్నారు. చిన్నారుల నుం చి పెద్దల వరకు ప్రతి ఒక్కరూ యోగాను జీవి తంలో భాగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన తెలంగాణ యోగా సంఘం చైర్మన్, మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్ మాట్లాడుతూ కరీంనగర్ జిల్లా యోగా సంఘం కృషితో 2004 నుంచి జిల్లా 16 సార్లు రాష్ట్ర ఓవరాల్ ఛాంపియన్‌గా నిలిచింద




న్నారు. జిల్లా నుంచి పలువురు క్రీడాకారులు అంతర్జాతీయ పోటీల్లో భారత్‌కు ప్రాతినిధ్యం వహించి పతకాలు సాధించారని తెలిపారు. యోగాలో ప్రతిభ కనబరిచిన వారికి వృత్తి విద్యా కోర్సుల్లో క్రీడా కోటా ద్వారా ప్రయోజనం లభి స్తుందని పేర్కొన్నారు. తెలంగాణ యోగా సంఘం అధ్యక్షుడు ఎస్. ఎన్. రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకా రులను వచ్చే నెల 3 నుంచి రాజస్థాన్‌లోని జైపూర్‌లో జరిగే జాతీయస్థాయి పోటీలకు తెలంగాణ జట్టులో ఎంపిక చేస్తామని తెలిపా రు. జిల్లా యోగా సంఘం అధ్యక్షుడు, తెలం గాణ యోగా సంఘం ప్రధాన కార్యదర్శి ఎన్. సిద్ధారెడ్డి మాట్లాడుతూ రెండు రోజులపాటు జరిగే పోటీలకు రాష్ట్రంలోని 24 జిల్లాల నుంచి సుమారు వెయ్యి మంది క్రీడాకారులు హాజర య్యారని తెలిపారు. సబ్‌జూనియర్ విభాగంలో 8-10, 10-12, 12-14 సంవత్సరాలు, జూనియర్ విభాగంలో 14-16, 16-18 సంవత్సరాల వయో విభాగాల్లో పోటీలు నిర్వహి స్తున్నట్లు వివరించారు. పోటీల ప్రారంభానికి ముందు జ్యోతి ప్రజ్వలన నిర్వహించగా, వివిధ జిల్లాల క్రీడాకారులు ప్రదర్శించిన యోగాస నాలు ఆకట్టుకున్నాయి. సాంస్కృతిక కార్యక్ర మాలు అలరించాయి. పోటీల్లో పారదర్శకత, నిష్పక్షపాత నిర్వహణ కోసం తొలిసారిగా తెరపై పాయింట్ల ప్రదర్శన ఏర్పాటు చేయడం పట్ల క్రీడాకారులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్ర మంలో తెలంగాణ రాష్ట్ర ఒలింపిక్ సంఘం సంయుక్త కార్యదర్శి జి. జనార్దన్ రెడ్డి, జిల్లా ఒలింపిక్ సంఘం ఉపాధ్యక్షుడు టి. రమేష్‌రెడ్డి, తెలంగాణ యోగా సంఘం ఉపాధ్యక్షుడు కమలాకర్, వివిధ సంఘాల ప్రతినిధులు, క్రీడాకారులు, నిర్వాహకులు పాల్గొన్నారు.

## క్రీడలతో శారీరక మానసిక ఆరోగ్యం సాధ్యం

**మండల విద్యాధికారి సీతాలక్ష్మి**
**ధర్మపురిలో మండల SGF క్రీడా పోటీలు ప్రారంభం**



**ధర్మపురి, (సింగిడి):** క్రీడలు విద్యార్థుల్లో శారీరక ఆరోగ్యంతో పాటు మాన సిక ఆరోగ్యాన్ని పెంపొందించడానికి ఎంత గానో ఉపయోగపడతాయని ,విద్యా ర్థుల్లో క్రమశిక్షణ, పట్టుదల, ఆత్మవిశ్వాసం, క్రీడా స్ఫూర్తి పెంపొందుతాయనిమండల విద్యాధి కారి సీతాలక్ష్మి అన్నారు. శుక్రవారం ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో మండల స్థాయి ఎస్‌జీఎఫ్ క్రీడా పోటీలను మండల విద్యాది కారి సీతాలక్ష్మి ప్రారంభిం చారు. తొలి రోజు క్రికెట్, యోగా, చెస్ పోటీలను నిర్వహించా రు. మండలంలోని వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఉత్సాహంగా పోటీల్లో పాల్గొన్నారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ ప్రతిభను కనబరచాలని ఎంఈఓ సూచించారు. క్రీడా పోటీల్లో పాల్గొనడం ద్వారా గెలుపోటములను సమానంగా స్వీక రించే తత్వం అలవడుతుం దని, ఇది విద్యా ర్థుల వ్యక్తిత్వ వికాసానికి దోహదపడుతుందని అన్నారు.

**వరుసగా పోటీలు**

ఈ నెల 15న బాలుర విభాగంలో కో-కో, కబడ్డీ, వాలీబాల్ పోటీలు, 16న బాలికల విభాగంలో ఆయా క్రీడల పోటీలు నిర్వహిం చనున్నారు. 17న బాలబాలికలకు అథ్లెటిక్స్ పోటీలు జరగనున్నాయి. అండర్-14 విభాగంలో 2013 జనవరి 1 తర్వాత జన్మించిన వారు, అండర్-17 విభాగంలో 2010 జనవరి 1 తర్వాత జన్మించిన వారు మాత్రమే అర్హులని నిర్వాహకులు తెలిపారు. కబడ్డీలో అండర్-14 బాలికలకు 48 కిలోలు, బాలురకు 51 కిలోలు, అండర్-17 బాలబాలికలకు 55 కిలోల బరువు పరిమితి ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యా యుడు పెండ్యాల మహేందర్, ఉపాధ్యా యుడు కాసర్ల నర్సింహమూర్తి, పీఈటీలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మృతుడి పార్థివదేహానికి మున్సిపల్ చైర్మన్ నివాళులు

**జమ్మికుంట, (సింగిడి):** జమ్మికుంట మున్సిపల్ కార్యాలయంలో ఇన్వర్డ్ సెక్షన్లో విధులు నిర్వహిస్తున్న మున్సిపల్ ఉద్యోగి సురేష్ అకాలమరణం చెందగా వారి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అకాల మరణం చెందిన సురేష్ కుటుంబానికి మున్సిపల్ పక్షాన అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని అలాగే వారు ఎక్కడున్నా వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ గుట్టల మల్లికార్జున స్వామి, శానిటరీ ఇన్స్పెక్టర్ ఇల్లందుల రమేష్ తదితరులు పాల్గొన్నారు..



## రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు మానేరు విద్యార్థి ఎంపిక

**జిల్లాస్థాయి పోటీల్లో ప్రతిభతో రాష్ట్ర జట్టుకు ఎంపిక**




**కరీంనగర్, (సింగిడి):** బెల్లంపల్లిలో శుక్రవా రం నుంచి మూడు రోజులపాటు నిర్వహి స్తున్న 4వ రాష్ట్రస్థాయి సబ్‌జూనియర్ సాఫ్ట్‌బాల్ పోటీలకు కరీంనగర్ మానేరు విద్యాసంస్థల విద్యార్థి అశ్విత్ తేజ ఎంపికయ్యాడు. ఇటీవల కరీంనగర్ అంబే ద్కర్ స్టేడియంలో జరిగిన జిల్లాస్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచిన అశ్విత్ తేజ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పీఈటీ సిలివేరి మహేందర్ తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో మానేరు విద్యాసంస్థల అధినేత కడారి అనంతరెడ్డి అశ్విత్ తేజను అభినందించి, రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి పోటీలకు ఎంపిక కావాలని ఆకాంక్షిం చారు. కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ కడారి సునీతారెడ్డి, ప్రిన్సిపాల్ సరితారెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని అశ్విత్ తేజకు అభినందనలు తెలిపారు.


## రాష్ట్ర ఉపసర్పంచ్‌ల ఫోరం మహిళా విభాగం ప్రధాన కార్యదర్శిగా రాపర్తి సంధ్య గౌడ్



**జమ్మికుంట, (సింగిడి):** తెలంగాణ రాష్ట్ర ఉపసర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు బొట్ల కార్తీక్ ఆధ్వర్యంలో ఇటీవల హైదరాబాద్ కంట్రీ క్లబ్‌లో నిర్వహించిన తెలం గాణ రాష్ట్ర ఉపసర్పంచ్‌ల ఫోరం మహిళా విభాగం ఆవి ర్భావ సభలో కరీంనగర్ జిల్లా వీణవంక మండలం పోతిరెడ్డిపల్లి గ్రామ ఉపసర్పంచ్ రాపర్తి సంధ్య గౌడ్ మహిళా విభాగం ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా గురువారం కరీంనగర్‌లో నిర్వహించిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఉపసర్పంచ్‌ల ఆత్మీయ సమ్మేళనంలో రాపర్తి సంధ్య గౌడ్‌ను కరీంనగర్ జిల్లా ఉపసర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు ఆకుబత్తిని విజయ్ కుమార్ జిల్లా ప్రధాన కార్యదర్శి నామిని విజయేందర్ ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. మహిళా ఉపసర్పంచ్‌ల హక్కులు, సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తూ, రాష్ట్రవ్యాప్తంగా మహిళా ఉపసర్పంచ్‌లను ఐక్యం చేసి వారి గొంతుకగా నిలవాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు. మహిళలకు నాయకత్వ అవకాశాలు కల్పిస్తూ తెలంగాణ రాష్ట్ర ఉపసర్పంచ్‌ల ఫోరం తీసుకుం టున్న నిర్ణయాలు అభినందనీయమని పలువురు ఉపస ర్పంచ్‌లు పేర్కొన్నారు. రాపర్తి సంధ్య గౌడ్‌కు రాష్ట్ర మహి ళా విభాగం ప్రధాన కార్యదర్శి బాధ్యతలు అప్పగించడం పట్ల ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఉపసర్పంచ్‌లు హర్షం వ్యక్తం చేసి శుభాకాంక్షలు తెలిపారు.

## మొగిలిపాలెం సర్పంచ్‌పై దాడిని ఖండించిన బీఆర్ఎస్ నేతలు

**దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్,**



**కరీంనగర్, (సింగిడి):** మానకొండూర్ నియోజకవర్గం లోని మొగిలిపాలెం గ్రామ బీఆర్ఎస్ సర్పంచ్ తిరుపతిపై కాంగ్రెస్‌కు చెందిన స్థానిక నాయ కులు దాడి చేశారంటూ వస్తున్న ఆరోపణలను బీఆర్ఎస్ నేతలు తీవ్రంగా ఖండించారు. ఈ ఘటనపై నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, జిల్లా అధ్యక్షుడు జి. వి. రామకృష్ణ రావు, కేడీ సీసీ బ్యాంక్ ఉపాధ్యక్షుడు పింగిలి రమేష్ మాట్లాడారు. రాజకీయ విభేదాలను ప్రజాస్వామ్య పద్ధతిలో పరిష్కరిం చుకోవాల్సింది పోయి ప్రజాప్రతినిధులపై భౌతిక దాడులకు పాల్పడటం సరికాదని వారు అన్నారు. సర్పంచ్‌పై జరిగిన దాడికి బాధ్యులైన వారిపై పోలీసులు చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతి నిధులపై ఇలాంటి ఘటనలు పునరావృతమైతే తీవ్రంగా స్పందించాల్సి వస్తుందని హెచ్చరించారు. తమ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటుందని స్పష్టం చేశారు. ప్రజా స్వామ్య విలువలను కాపాడుతూ, శాంతియుత రాజకీయ వాతావరణాన్ని ప్రభుత్వం కల్పించాలని కోరారు.

ప్రభాతవం సింగిడి
ప్రతి రంగూ ఓ నిజం
Singidi
శనివారం 12-9-2026

### మృత్యువును జయించి ఇంటికి చేరిన

# స్పందనకు పెరుక సంఘం భరోసా..!!

**చికాగో ప్రమాదం నుంచి కోలుకున్న యువతికి ఆత్మీయ పరామర్శ**
**కష్టకాలంలో అండగా నిలిచిన సంఘం**
**కుటుంబానికి రూ.1.51 లక్షల సహాయం**





**గోదావరిఖని, (సింగిడి):** చికాగోలో జరిగిన తీవ్ర ప్రమా దంలో గాయపడి, కొంతకాలం చికిత్స అనంతరం కోలుకుని స్వస్థలాని కి చేరుకున్న మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్‌కు చెందిన లగిశెట్టి స్పందన ను పెద్దపల్లి జిల్లా పెరుక సంఘం నాయకులు పరామర్శించారు. ప్రమాద సమయంలో కుటుంబం ఎదుర్కొన్న క్లిష్ట పరిస్థితులను గుర్తుచే సుకుంటూ స్పందన కుటుంబానికి ధైర్యం చెప్పారు. మే 31న చికాగో నగరంలో జరిగిన ప్రమాదంలో స్పందన తీవ్రంగా గాయపడింది. మెట్రో స్టేషన్ పైభాగం నుంచి కిందపడటంతో ఆమెకు తీవ్ర గాయాలు కాగా, పరిస్థితి విషమించడంతో చికిత్స పొందుతూ కోమాలోకి వెళ్లింది. దీంతో తల్లిదండ్రులు లగిశెట్టి శ్రీనివాస్, సునీత దంపతులు తీవ్ర ఆందో ళనకు గురయ్యారు.

**కష్టకాలంలో కుటుంబానికి అండగా..**

స్పందన కుటుంబం ఆపదలో ఉన్న సమయంలో పెద్దపల్లి జిల్లా పెరుక సంఘం మానవతా దృక్పథంతో ముందుకొచ్చింది. రాష్ట్ర మహిళా అధ్య క్షురాలు కందుల సంధ్యారాణి, పెద్దపల్లి జిల్లా పెరుక సంఘం అధ్యక్షులు దుండె మల్లేశం, రామగుండం కార్పొరేషన్ పెరుక సంఘం అధ్యక్షులు పోతరాజుల అంజయ్య ఆధ్వర్యంలో సంఘ నాయకులు కుటుంబాన్ని పరామర్శించి అండగా నిలిచారు. కుటుంబానికి తక్షణ సహాయంగా రూ. 1,51,200 ఆర్థిక సాయం అందజేశారు. ఆపద సమయంలో కుటుంబాన్ని ఒంటరిగా వదిలిపెట్టకుండా తమ వంతు సహకారం అందించిన పెరుక సంఘం నాయకుల సేవాభావాన్ని పలువురు అభినందించారు.

**కోలుకుని ఇంటికి చేరడంతో మరోసారి పరామర్శ**

తీవ్ర అనారోగ్య పరిస్థితులను అధిగమించి స్పందన చికిత్స అనంతరం స్వస్థలానికి చేరుకోవడంతో పెరుక సంఘం సభ్యులు మరోసారి ఆమెను కలిసి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆమె పూర్తిగా కోలుకుని సాధారణ జీవితం కొనసాగించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు కందుల సంధ్యారాణి మాట్లాడుతూ.. స్పందన ప్రమాదానికి గురైన సమయంలో కుటుంబం పడిన బాధ ఎంతో కలచివేసిందన్నారు. ఆ సమయంలో పెరుక సంఘం తరపున కుటుంబానికి అండగా నిలిచామని తెలిపారు. ప్రస్తుతం స్పందన కోలుకుని ఇంటికి చేరుకోవడం ఆనందంగా ఉందని, ఆమె సంపూర్ణ ఆరోగ్యంతో సంతోషంగా జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మీస రఘు, లెగిశెట్టి చంద్రమౌళి, కందుల సత్యనారాయణ, మీస వికాస్, తిప్పని రాయలింగు, కందుల శంకరయ్య, కందుల పోచం తదితరులు పాల్గొన్నారు.

# ఆటల్లో అదరగొట్టిన సెంట్ మేరీస్

**లాంగ్‌జంప్‌లో ప్రథమం**
**డిస్కస్‌త్రోలో ద్వితీయం**
**కబడ్డీ, ఖో ఖో లోనూ ప్రతిభ**
**అభినందించిన కరస్పాండెంట్ కాసు సౌరెడ్డి**



**సుల్తానాబాద్, (సింగిడి):** సుల్తానాబాద్‌లో నిర్వహిస్తున్న 70వ ఎస్‌జీఎఫ్ఐ మండల స్థాయి క్రీడాపోటీల్లో సెయింట్ మేరీస్ పా ఠశా ల విద్యార్థులు సత్తా చాటి విజేతలుగా నిలి చారు. అండర్-14 బాలుర లాంగ్‌జంప్‌లో జి.మ ణిదీప్ ప్రథమ స్థానం సాధించగా, డిస్కస్‌త్రోలో ఎం.మణికరణ్ ద్వితీయస్థానంలో నిలిచాడు. అం డర్-14 బాలికల కబడ్డీ, అండర్-17 బాలికల కో-కోలోనూ జట్లు ద్వితీయ స్థానాలు సాధిం చాయి. విజేతలను పాఠశాల కరస్పాండెంట్-ప్రిన్సిపాల్ కాసు శౌరెడ్డి అభి నందించి సత్కరించారు. వి ద్యార్థులను క్రీడల్లో తీర్చిదిద్దేందుకు వ్యాయామ ఉపాధ్యాయుడు రాకేష్ చేస్తున్న కృషిని పాఠశాల సిబ్బంది, తల్లిదండ్రులు, స్థానికులు అభినందించారు.

# నీటి పొదుపు.. పంటకు లాభం





**ఎల్‌నినో వేళ డ్రిప్, స్ప్రింక్లర్ తప్పనిసరి**
**రైతులకు భారీ సబ్సిడీ**
**సద్వినియోగం చేసుకోవాలని ఉద్యాన శాఖ అధికారి సూచన**

**సుల్తానాబాద్, (సింగిడి):** ఎల్‌నినో ప్రభావంతో నీటి వన రులపై ఒత్తిడి పెరిగే అవకాశం ఉన్నందున రైతులు నీటిని పొదుపుగా విని యోగించాలని జిల్లా ఉద్యానశాఖ అధికారి గ డ్డం శ్యామ్ ప్రసాద్ సూచిం చారు. ఉద్యాన పంట లకు డ్రిప్, స్ప్రింక్లర్ వంటి సూక్ష్మ సాగునీటి విధా నాలను విస్తృతంగా వినియోగించుకోవాలని కో రారు. సుల్తానాబాద్ మండలంలోని డ్రిప్ సాగు వ్య వస్థలను పరిశీలించిన ఆయన పరికరాల నాణ్య త, ఏర్పాటు తీరు, రైతులకు అందుతున్న సబ్సిడీ వివరాలను పరిశీలి ంచారు. డ్రిప్ ద్వారా నీటిని నేరుగా మొక్కల వేర్లకు అందించి వృథాను తగ్గిం చవచ్చని తెలిపారు.

**సబ్సిడీ ఇలా..**

ఎస్సీ, ఎస్టీ రైతులకు 90 శాతం, బీసీ చిన్న, సన్న కారు రైతులకు 80 శాతం, సాధారణ వర్గం పెద్ద రైతులకు 70 శాతం సబ్సిడీ అందిస్తున్నట్లు వెల్ల డించారు. అర్హులైన రైతులు ఈ అవకాశాన్ని స ద్వినియోగం చేసుకో వాలని సూచించారు. కూర గాయలసాగు పొలాలను పరిశీలించిన అధి కారి పంటల సాగు, నీటి యాజమాన్యం, పురుగు--తె గుల్ల నివారణపై రైతులకు సూచనలు అందించా రు. కార్యక్రమం లో కేవీకే రామగిరి ఖిల్లా శాస్త్రవేత్త లు, ఉద్యానశాఖ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# కాళోజీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**కలెక్టర్ కె. హరిత**



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, (సింగిడి):** తెలుగు భాషాభివృద్ధికి, సామాజిక చైతన్యానికి కృషి చేసిన ప్రజాకవి కాళోజీ నారా యణరావు ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ అడుగుజాడల్లో నడవాలని జిల్లా కలెక్టర్ కె. హరిత పిలుపునిచ్చారు. తెలుగు భాషా దినోత్సవం, కాళో జీ నారాయణరావు 112వ జయంతి సందర్భంగా బుధవారం జిల్లా కేంద్ర ంలోని సమీకృత కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్ర మంలో ఆమె పాల్గొన్నారు. జ్యోతి ప్రజ్వలన చేసి, కాళోజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ కాళోజీ నారాయణరావు సమాజం పట్ల బాధ్యతతో పనిచేసి ప్రజల్లో సామాజిక చైతన్యాన్ని పెంపొందించారని గుర్తుచేశారు. ఆయన చూపిన మార్గంలో పయనిస్తూ సమాజాభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలన్నారు. పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన పెంపొం దించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు యువరాజ్ మర్మట్, ఎం. డెవిడ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అనిల్ యాదవ్, తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి నోడల్ అధికారి భాస్కర్, మార్కెట్ చైర్మన్ మంగ, జడ్పీ సీఈవో, వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి హైమద్, రవాణా శాఖ, బాలల సంరక్షణ శాఖ అధికారులు, జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్‌ను టార్గెట్ చేస్తే ఊరుకోం.. కోరుకంటి చందర్ ఫైర్..!!

**మాజీ సీఎంపై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ ఫిర్యాదు**
**సీఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే శంకరయ్యలపై కేసు నమోదు చేయాలని కోరుకంటి చందర్ డిమాండ్**
**రాజకీయ విమర్శలకు హద్దులు ఉండాలి**
**వ్యక్తిగత దూషణలు, ప్రేరేపిత వ్యాఖ్యలు సరికాదని ఆగ్రహం**




**రామగుండం (సింగిడి):** మాజీ ముఖ్యమంత్రి, తెలంగా ణ రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) అధినేత కేసీఆర్‌పై కాంగ్రెస్ నేతలు చేసినట్లు పేర్కొంటున్న వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చకు దారితీశాయి. ఈ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన బీఆర్ఎస్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షు డు, రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్.. బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు బీఆర్ఎస్ నాయకులతో కలిసి రామగుండం వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌కు వెళ్లిన కోరుకంటి చందర్, ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి, షాద్‌నగర్ ఎమ్మెల్యే కె. శంకరయ్యలపై ఫిర్యాదు చేశారు. కేసీఆర్‌పై చేసినట్లు పేర్కొ ంటున్న వ్యాఖ్యలు ప్రజల్లో ఉద్రిక్తతలకు దారితీసేలా ఉన్నాయని, వాటిని పోలీసులు పరిశీలించి బీఎన్ఎస్ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకో వాలని కోరారు. రాజకీయ విమర్శలు చేయండి.. కానీ హద్దులు దాటొద్దు' పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు అనంతరం మీడియాతో మాట్లాడిన కోరుకంటి చందర్.. రాజకీయ ప్రత్యర్థులపై విమర్శలు చేయడం ప్రజాస్వామ్యంలో సహజమే అయినప్పటికీ, వ్యక్తిగతంగా దూషించడం, మరణాన్ని కోరుకునే విధంగా వ్యాఖ్యలు చేయడం సమర్థనీయం కాదని అన్నారు. షాద్‌నగర్ ఎమ్మెల్యే శంకరయ్య కేసీఆర్‌పై చేసినట్లు పేర్కొంటున్న వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా తప్పుబట్టారు. ఒక మాజీ ముఖ్యమంత్రిపై ఈ తరహా వ్యాఖ్యలు చేయడం రాజకీయ సంస్కృతికి విరుద్ధమని పేర్కొన్నారు.

**కేసీఆర్‌పై 'కక్ష సాధింపు' ఎందుకంటూ ప్రశ్న**

తెలంగాణ రాష్ట్ర సాధనలో కేసీఆర్ కీలక పాత్ర పోషించారని కోరుకంటి చందర్ పేర్కొన్నారు. రాష్ట్రంలో గత ప్రభుత్వం అమలు చేసిన రైతు సంక్షేమం, ఉచిత విద్యుత్, రైతుబీమా, పింఛన్లు, దళితబంధు, వైద్య విద్య విస్తరణ, గురుకులాల ఏర్పాటు వంటి పథకాలను ప్రస్తావిస్తూ.. గత పాలనపై రాజకీయంగా విమర్శలు చేయవచ్చుగానీ, వ్యక్తిగత స్థాయిలో అవమానకర వ్యాఖ్యలు చేయడం తగదన్నారు. ప్రజలు పాలిం చేందుకు అవకాశం ఇచ్చిన ప్రభుత్వం పాలనపై దృష్టి పెట్టాలని, రాజకీ య ప్రత్యర్థులపై కక్ష సాధింపు ధోరణితో వ్యవహరించడం మానుకో వాలని సూచించారు. చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలి' కేసీఆర్ ను లక్ష్యంగా చేసుకుని రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసిన వారిపై పోలీసులు సమగ్రంగా విచారణ జరిపి, చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని కోరు కంటి చందర్ డిమాండ్ చేశారు. ఫిర్యాదుపై పోలీసులు నిష్పక్షపాతంగా స్పందించి తగిన చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మురళీధర్ రావు, మేకల సమ్మయ్య, తాళ్ల రాజన్న, మారుతి, అచ్చ వేణు, నూతి తిరుపతి, మేడి సదానందం, సాయి (చింటు), ఈదునూరి శ్రీకాంత్, కిరణ్ జీ, ప్రవీణ్, సకినాల ప్రతాప్, పోగుల వకుళ సురేష్, రామరాజు, కనకరాజు, బుర్రి వెంకన్న, సట్టు శ్రీనివాస్, రాములు, అవునూరి వెంకటేష్, మహేష్, కుమార్ నాయక్, మొగిలి, ప్రేమ్, జనగామ శంకర్, వొల్లాల మల్లేష్, వీరా లాల్, దండ రవి, నరేష్, ప్రదీప్ గౌడ్, రణధీర్, గడ్డం పద్మ, సుజాత, రవిశంకర్, శ్రీనివాస్, కొమురయ్య, హరికృష్ణ, లక్కీలు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లకు ముందస్తు ఏర్పాట్లు

**అక్టోబరు 1 నాటికి కేంద్రాలు సిద్ధం చేయాలి**
**కలెక్టర్ కె.హరిత**



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, (సింగిడి):** వానాకాలం 2026-27 సీజన్‌లో వరి ధాన్యం కొనుగోళ్లకు అవసరమైన ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కె. హరిత అధికారులను ఆదేశిం చారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరే ట్‌లో పౌరసరఫరాల శాఖ అధికారులు, కొనుగోలు ఏజెన్సీ ల ప్రతినిధులతో ఆమె సమీక్ష నిర్వహించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని సూచించా రు. ధాన్యం నిల్వకు అవసరమైన గోదాములను వెంటనే గుర్తించి సిద్ధం చేయాలన్నారు. కొనుగోలు కేంద్రాలను లోతట్టు ప్రాంతాల్లో కాకుండా ఎత్తైన, చదునైన ప్రదేశాల్లో ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. సంబంధిత ఏజెన్సీల తో ముందస్తు సమావేశాలు నిర్వహించి సమగ్ర కార్యాచ రణ ప్రణాళిక రూపొందించాలన్నారు.

**అక్టోబరు 1 నాటికి ప్రారంభం**

జిల్లాలోని అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మౌలిక వస తులు కల్పించి అక్టోబరు ఒకటి నాటికి కొనుగోళ్లు ప్రారం భించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. కేంద్రాలు ప్రారంభించిన అనంతరం వివరాలను ఆన్‌లైన్ లో నమోదు చేయడంతోపాటు నిర్దేశించిన 16 ప్రశ్నలకు సంబంధించిన నిజసమయ ఫొటోలను తప్పనిసరిగా అప్‌లోడ్ చేయాలన్నారు. గత సీజన్‌కు సంబంధించిన ధాన్యం, గన్నీ సంచుల లెక్కలను కొనుగోలు ఏజెన్సీలు త్వరితగతిన సరిచేయాలని సూచించారు. పాత సీజన్ లెక్కలు పూర్తిగా తేల్చిన తర్వాతే కొత్త సీజన్‌కు సంబంధించిన ఏర్పాట్లు చేపట్టాలని స్పష్టం చేశారు.

**రవాణాపై ప్రత్యేక దృష్టి**

ధాన్యం కొనుగోలు ప్రక్రియను పూర్తిగా ఆన్‌లైన్ విధానంలో నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. ధాన్యం రవాణా వాహనాల వివరాలు, గన్నీ సంచుల నిల్వ, లారీల రవాణాకు ముందస్తు ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు. నిబంధనలను కచ్చితంగా అమలు చేస్తూ రైతులకు సకాలంలో పారదర్శకమైన సేవలు అందేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. సమావేశంలో పౌరసరఫరాల శాఖ అధికారులు, కొనుగోలు ఏజెన్సీల ప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# కేసీఆర్ పై వ్యాఖ్యలకు

**భగ్గుమన్న బీఆర్ఎస్.. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ దిష్టిబొమ్మ దహనం**
**ముందస్తు అరెస్టులతో ఉద్రిక్తత**




**సుల్తానాబాద్, (సింగిడి):** మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీ ఆ ర్‌పై షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చేసిన అ నుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ సుల్తానా బాద్ మం డల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు ఆందోళనకు దిగారు. స్థానిక శాస్త్రినగర్ వద్ద ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ దిష్టిబొమ్మను దహనం చేసి తీవ్రనిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకు లు మాట్లాడుతూ.. ప్రజా జీవితంలో ఉన్న ఒక ప్ర జాప్రతి నిధి ఒక మాజీ ముఖ్యమంత్రి పట్ల ఇలాంటి వ్యాఖ్యలు చేయడం బాధ్యతారాహి త్యమని మండిపడ్డారు. కేసీఆర్‌పై చేసిన వ్యాఖ్యలను వెం టనే వెనక్కితీసుకుని, ప్రజలకు క్షమాపణ చెప్పా లని డిమాండ్ చేశారు.

**శవయాత్రకు ముందే అరెస్టులు..** ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కువ్యతిరేకంగా శవయాత్ర నిర్వహించనున్నారనే సమాచారంతో పోలీసులు ముందస్తుచర్యలుచేపట్టారు. మాజీ ఎంపీటీసీ సూ ర శ్యామ్, మాజీ సింగిల్ విండో చైర్మన్ జూపల్లి సం దీప్‌రావు, కొయ్యడ అరుణ్, గుర్రం శ్రీనివాసులను శ్రీరాంపూర్ రోడ్డు వద్ద పోలీసులు అరెస్టు చేసి పో లీస్‌స్టేషన్‌కు తరలించారు. అనంతరం శాస్త్రినగర్ లో నిర్వహించిన దిష్టిబొమ్మ దహనం కార్యక్రమం లో బీఆర్ఎస్ నాయకులు తిప్పారపు దయాకర్, మైలారం నారాయణ, క్యాదాసి చంద్రమౌళి, ఆను మల బాబురావు, సంపత్, గుర్రం శ్రీనివాస్, రాజా రామ్, గరిగంటి కుమార్‌బాబు, కోడం అజయ్, న రేష్, ఆరేపల్లి రాకేష్, అక్బర్, ఆరేపల్లి సర్వేష్, తి ప్పారపు లక్ష్మణ్, రాకేష్‌తోపాటు పలువురు కార్య కర్తలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే హామీలపై బీజేపీ ఛార్జ్‌షీట్

**1000 రోజులు..హామీలు గాలికి!**
**బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రఘునాథ్ వెరబెల్లి**



**మంచిర్యాల, (సింగిడి):** ఎన్నికల సమ యంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మంచి ర్యాల ప్రజలను ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్‌రావు మోసం చేశారని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రఘునాథ్ వెరబెల్లి ఆరోపించారు. ఎమ్మెల్యే 1000 రోజుల పాలనపై బుధ వారం బీజేపీ జిల్లా కార్యాలయంలో 'ఛార్జ్‌షీట్' విడుదల చేసి మాట్లాడారు. ఎన్నికల్లో విజయం సాధించిన 30 రోజుల్లో అండాలమ్మ కాలనీ డంపింగ్ యార్డును తరలి స్తామని, మూడు నెలల్లో ఎల్లంపల్లి ప్రాజెక్టు బాధితులకు పెండింగ్ పరిహారం అందిస్తామని, ఆరు నెలల్లో రాజీవ్‌నగర్ ఫ్లైఓవర్ పనులు ప్రారంభిస్తామని హామీలు ఇచ్చారని రఘునాథ్ పేర్కొన్నారు. వడ్ల కొనుగోళ్లలో కోతలు ఉండవని చెప్పినా.. ఇప్పటి వరకు హామీల్లో ఒక్కటీ పూర్తిస్థాయిలో అమలు కాలేదని విమర్శించారు. మంచిర్యాల-అంతర్గాం మధ్య రూ.165 కోట్లతో ప్రారం భమైన వంతెన నిర్మాణాన్ని రద్దు చేయించి నిధులను దారి మళ్లించారని ఆయన ఆరోపించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. మంచిర్యాల నియోజకవర్గంలో 22ఏ జాబితాలో వేలాది నివాస భూములు, లక్షల ఎకరాల వ్యవసాయ భూములు ఉన్నాయని రఘునాథ్ అన్నారు. ఒక్కగజం భూమి ఉన్నా రాజీనామా చేస్తానన్న ఎమ్మెల్యే ప్రకటనపై ఆయన తీవ్రంగా స్పందించారు. ప్రజలపై చిత్తశుద్ధి ఉంటే 22ఏ సమస్యను పరిష్కరించాలని.. లేకపోతే ఇచ్చిన మాట ప్రకారం రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. వేంపల్లిలో పారిశ్రామిక పార్కు పేరుతో పేదల భూములు తీసుకున్నారన్న ఆరోపణలు చేస్తూ.. ఇప్పటి వరకు అక్కడ ఒక్క పరిశ్రమైనా వచ్చిందా అని ప్రశ్నించారు. నియోజకవర్గ అభివృద్ధిపై ఎమ్మెల్యే ప్రభుత్వం నుంచి నిధులు తీసుకొచ్చి పనులు చేపట్టడంలో విఫలమయ్యారని విమర్శించారు. 1000 రోజుల పాలనలో ప్రజలకు ప్రత్యక్షంగా ఉపయోగపడే అభివృద్ధి పనుల కంటే గంజాయి, రౌడీయిజం, బెదిరింపులు, భూ వివాదాలే ఎక్కువగా కనిపిస్తున్నాయని ఆరోపించారు. గంజాయి విషయంలో ఎమ్మెల్యే ప్రస్తుతం ఆందోళన వ్యక్తం చేయడం మొసలి కన్నీరేనని విమర్శించారు. రూ. 470 కోట్ల అప్పులు, కాంట్రాక్టర్ల నుంచి కమీషన్లు, భూ కబ్జాలు, సెటిల్‌మెంట్లపై వచ్చిన ఆరోపణలకు ఎమ్మెల్యే సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేసి ప్రజలకు జవాబుదారీగా వ్యవహరించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బీజేపీ నాయకులు పెద్దపల్లి పురుషోత్తం, తుల ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

# మత్తు రహిత కమిషనరేట్ దిశగా అడుగులు


**సీపీ అంబర్ కిషోర్ ఝా**



**మంచిర్యాల, (సింగిడి):** మందమర్రి సర్కి ల్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు నేరాల నియంత్రణ, మహిళల భద్రత, ట్రాఫిక్ క్రమబద్ధీకరణపై పోలీసు శాఖ మరింత దృష్టి సారించనుంది. విస్తృత పట్టణ ప్రాంతంతో పాటు మారుమూల, గిరిజన ప్రాంతాలు, సింగరేణి గనులు ఉండటంతో మందమర్రి సర్కిల్ పోలీసు లకు ప్రత్యేక సవాళ్లు ఉన్నాయని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పేర్కొన్నారు. బుధవారం మందమర్రి సర్కిల్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన సీపీ.. కేసుల దర్యాప్తు, పెండింగ్ కేసుల పరిష్కారం, పోలీస్ స్టేషన్ నిర్వహణ, సీసీటీఎన్ఎస్‌లో వివరాల నమోదు తదితర అంశాలను పరిశీలించారు. డీసీపీ భాస్కర్, ఏసీపీ కిరణ్‌కుమార్, సీఐ పి. రమేష్ సీపీకి స్వాగతం పలికారు. అనంతరం పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన సీపీ.. పోలీసు అధికారులతో కలిసి స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు. సర్కిల్ పరిధిలో నమోదైన గ్రేవ్ కేసులు, దర్యాప్తులో ఉన్న కేసుల సీడీ ఫైళ్లు, పెండింగ్ ట్రయల్ కేసుల ఫైళ్లను సీపీ పరిశీలించారు. కేసుల దర్యాప్తు పురోగతి, నిందితుల అరెస్టులు, పెండింగ్‌కు కారణాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ కేసుల ను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ప్రాపర్టీ నేరాలను సమర్థవంతంగా ఛేదిస్తున్న సీఐతో పాటు సిబ్బందిని అభినందించారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు సీజ్ చేసిన వాహనాలను క్రమబద్ధంగా భద్రపరచాలని సూచించా రు. 5 ఎస్ విధానాన్ని సమర్థవంతంగా అమలు చేసి రికా ర్డులను క్రమబద్ధీకరించాలని ఆదేశించారు. సీసీటీఎన్ ఎస్ రైటర్లతో మాట్లాడిన సీపీ.. ఆన్‌లైన్ వివరాల నమోదు, రికార్డుల అప్‌లోడ్ ప్రక్రియను పరిశీలించారు. ఆధునిక దర్యాప్తు పద్ధతులు, సాంకేతిక పరిజ్ఞానంపై సిబ్బంది ఎప్పటికప్పుడు అవగాహన పెంచుకోవాలని సూచిం చారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఒక్కరితో మర్యాదగా, స్నేహపూర్వకంగా వ్యవహరించాలని సీపీ సూచించారు. ప్రజల సమస్యలను ముందుగానే గుర్తించి పరిష్కరించే విధంగా పోలీసింగ్ ఉండాలని, తద్వారా పోలీసులపై ప్రజల్లో నమ్మకం, భరోసా పెరగాలని అన్నారు. మంద మర్రి మీదుగా రహదారి, రైల్వే మార్గాల్లో రాకపోకలు అధికంగా ఉన్నందున ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. మహిళల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, షీ టీమ్స్, మహిళా పోలీసుల కార్యకలాపాలను మరింత విస్తృతం చేయాలని సూచిం చారు. సింగరేణి గనులు ఉన్న ప్రాంతాల్లో భద్రతకు ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వాలని సీపీ స్పష్టం చేశారు. సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుంటూ కార్మికులు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా భద్రతా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. గంజాయి, డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాల వినియోగం, అక్రమ రవా ణా, విక్రయాలపై పోలీసు శాఖ కఠినంగా వ్యవహరిస్తుం దని సీపీ స్పష్టం చేశారు. మత్తు పదార్థాల నియంత్రణ కోసం రాష్ట్రవ్యాప్తంగా ఈగల్ టీమ్స్ పనిచేస్తున్నాయని తెలిపారు. గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది ఇప్పటివరకు డ్రగ్స్, గం జాయి కేసులు రెండింతలు ఎక్కువగా నమోద య్యాయని వెల్లడించారు. మత్తు పదార్థాలకు బానిసైన వారిని సాధా రణ జీవితంలోకి తీసుకురావడానికి డీ-అడిక్షన్ సెంటర్ ద్వారా 15 రోజులపాటు చికిత్స, అవసర మైన సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. గంజాయి, డ్రగ్స్ అక్రమ రవా ణా, విక్రయాలు, వినియోగంపై కఠిన చర్యలు తప్పవు. ప్రజల సహకారంతో రామగుండం కమిషనరేట్‌ను మత్తు పదార్థాల రహిత ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపడుతున్నాం. అక్రమ రవాణా, విక్రయాలు, వినియోగా నికి పాల్పడే ఎవరినీ ఉపేక్షించేది లేదు. గంజాయి, డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపుతాం" అని సీపీ స్పష్టం చేశారు.

# స్వామిపై భక్తి సొంత ఖర్చులతో శోభ

**అంజన్న విగ్రహానికి రంగులు వేయించిన ఫిజియోథెరపీ డాక్టర్ సతీష్‌బాబు**





**సుల్తానాబాద్, (సింగిడి):** భక్తి అంటే కేవలం మొక్కులు కాదు.. స్వామివారి కి సేవ చేయడ మే నిజమైన భక్తి అని ఫిజియో థె రపీ డాక్టర్ ఆర్.ఏ.సతీష్-బాబు చాటిచెప్పారు. సు ల్తానాబాద్ మండలం గట్టేపల్లి గ్రామ లోని శ్రీ అభ యాంజనేయ స్వామివారి విగ్ర హానికి తన సొంత ఖర్చులతో రంగులు వేయించి, స్వామివారిని సుం దరంగా అలంకరించి మరోసారి భక్తి భావాన్ని చా టుకున్నారు. సుమారు నాలుగేళ్ల క్రితంశ్రీఅభయాం జనేయ స్వామివారి విగ్రహాన్ని అంగరంగ వైభ వం గా ప్రతిష్ఠించిన సతీష్‌బాబు, అప్పటి నుంచి స్వా మివారి సేవలో తనవంతు బాధ్యతను కొనసాగి స్తున్నారు. ప్రతి ఏటా వార్షికోత్సవాన్ని ఘనంగా ని ర్వహిస్తూ, బ్రాహ్మణుల ఆధ్వర్యంలో వేదమంత్రో చ్చారణల మధ్య ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించడం ఆనవాయితీగా కొనసాగిస్తున్నారు. ఆంజనేయ స్వామిపై ఉన్న అపారమైన భక్తి, విశ్వాసంతో ఈ ఏడాది కూడా విగ్రహానికి స్వయం గా ఖర్చు భరించి రంగులు వేయించారు. కొత్త రంగులతో స్వామివారి విగ్రహం మరింత తేజోవం తంగా దర్శనమివ్వడంతో శ్రావణమా సం భక్తి పా రవశ్యంతో నిండిపోయింది. స్వామివారి దర్శనా నికి వచ్చే భక్తులు సరికొత్త అలంకరణను చూసి ఆనందం వ్యక్తం చేస్తున్నారు. భక్తి మాటల్లో కాదు.. చేతల్లో కని పించాలనే సంకల్పంతో సతీష్‌బాబు చేస్తున్న సేవా కార్యక్రమాలు గ్రామస్తుల ప్రశంసలు అందుకుం టున్నాయి. స్వామివారిపై ఉన్న భక్తిని సేవగా మలుచుకుని, ఆలయ అభివృ ద్ధికి తన సొంత ఖర్చులతో చేయూత నందించడం అభినం దనీయమని పలువురు పేర్కొన్నారు. స్వామివారికి సేవ చేసే అవకాశం దక్కడం కూడా ఒక వరమే" అన్న భావనతో సతీష్‌బా బు ముందుకు సాగుతు న్న తీరు భక్తులకు స్ఫూర్తిగా నిలుస్తోంది. ఆయన భక్తి, సేవాభావాన్ని గ్రామస్తులు కొనియా డుతూ అభినందనలు తెలిపారు.

# వ్యాధులు రాకముందే.. వైద్య సన్నాహాలు!



**మంచిర్యాల, (సింగిడి):** వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబల కుండా మంచిర్యాల మున్సిపల్ కార్పొరే షన్ ముందస్తు చర్యలు చేపట్టింది. 29వ డివిజన్‌లో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని మేయర్ దర్ని మధుకర్, స్థానిక కార్పొరే టర్ బండారి సుధాకర్‌తో కలిసి ప్రారంభి ంచారు. శిబిరంలో ప్రభుత్వ వైద్యులు స్థానికులకు వైద్య పరీక్షలు నిర్వహించి.. డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధుల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ లేకుండా చూడటం, దోమల వ్యాప్తిని అరికట్టడం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవా లని సూచించారు. కార్యక్రమ ంలో వైద్యులు, సిబ్బంది, కాంగ్రెస్ నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

# కొల్లాపూర్‌కు రూ.850 కోట్ల అభివృద్ధి వరాలు!

## మహిళా సంఘాలకు రూ.175 కోట్ల వడ్డీలేని రుణాలు.. రహదారులకు రూ.600 కోట్లు మహిళల ఆర్థిక స్వావలంబనే ప్రభుత్వ లక్ష్యం: మంత్రి సీతక్క




**నాగర్ కర్నూల్ (సింగిడి):** మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించి సొంత కాళ్లపై నిలబడేలా రాష్ట్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలు అమలు చేస్తోందని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క అన్నారు. మహిళా సంఘాలను పొదుపు, రుణ కార్యకలాపాలకే పరిమితం చేయకుండా వ్యాపారాలు, స్వయం ఉపాధి అవకాశాలు కల్పిస్తూ ఆర్థికంగా బలోపేతం చేస్తున్నామని తెలిపారు. శనివారం కొల్లాపూర్ నియోజకవర్గంలోని పెద్దకొత్తపల్లి, కొల్లాపూర్ మండలాల్లో రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎంపీ మల్లు రవి, కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్‌తో కలిసి మంత్రి సీతక్క పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. అనంతరం కొల్లాపూర్ రాజాగారి బంగ్లా ఆవరణలో ప్రజా ప్రభుత్వం 1,000 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహించిన సభలో ఆమె మాట్లాడారు. మహిళా సంఘాల సభ్యులకు అంగన్‌వాడీ చిన్నారులు, పాఠశాల విద్యార్థుల యూనిఫాంల తయారీ వంటి పనులు అప్పగించి స్థిరమైన ఆదాయ మార్గాలు కల్పిస్తున్నామని సీతక్క తెలిపారు. మహిళా సంఘాల ఆధ్వర్యంలో వరి కొనుగోళ్ల ద్వారా ఖరీఫ్ సీజన్‌లో రూ. 2.53 కోట్ల కమిషన్ ఆదాయం సమకూరిందన్నారు. సోలార్ విద్యుత్ యూనిట్లను ఏర్పాటు చేసి, ఉత్పత్తి చేసిన విద్యుత్తును వినియోగించుకోవడంతో పాటు మిగులు విద్యుత్తును విక్రయించడం ద్వారా సంఘాలకు నెలకు రూ. 3 లక్షల నుంచి రూ. 5 లక్షల వరకు ఆదాయం పొందే అవకాశం ఉందన్నారు. మహిళా సంఘాల సమావేశాలు, కార్యకలాపాల కోసం ఇందిర మహిళా శక్తి భవనాలు నిర్మిస్తున్నామని, జిల్లా కేంద్రంలో సుమారు రూ. 6 కోట్లతో భవనం, జిల్లా కార్యాలయాన్ని నిర్మిస్తున్నట్లు తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 48 గంటల్లోనే అమలు చేసిందని గుర్తుచేశారు. మహిళలు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా అన్ని రంగాల్లో ఎదగడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు.

**కొల్లాపూర్ సమగ్రాభివృద్ధే లక్ష్యం: జూపల్లి**

కొల్లాపూర్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో సమగ్రంగా అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. ఆర్అండ్‌బీ, పంచాయతీరాజ్ పరిధిలోని రహదారుల అభివృద్ధికి ఇప్పటికే రూ. 500 కోట్లు మంజూరు కాగా, మరో రూ. 100 కోట్లతో పనులు చేపడుతున్నట్లు తెలిపారు. విద్యుత్ సరఫరా మెరుగుదలకు సుమారు రూ. 50 కోట్లతో పనులు కొనసాగుతున్నాయన్నారు. పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు జెట్‌పోల్‌లో సుమారు 2,500 మంది విద్యార్థులకు ఉపయోగపడే ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మిస్తున్నామని, దీనికి సుమారు రూ. 200 కోట్ల వ్యయం అవుతుందని తెలిపారు. వచ్చే విద్యా సంవత్సరం నాటికి పనులు పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలతో పాటు సోలార్ యూనిట్లు, ఆర్టీసీ బస్సుల ద్వారా స్వయం ఉపాధి, ఆదాయ అవకాశాలు కల్పిస్తున్నామని చెప్పారు. కొల్లాపూర్‌లో పర్యాటక అవకాశాలను వినియోగించుకునేలా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని, ఎంఆర్ఓ కార్యాలయాలు, సాంస్కృతిక భవనాలు, స్పోర్ట్స్ స్టేడియాల నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఒక్కో ఇంటికి రూ. 5 లక్షల వరకు ఆర్థిక సహాయం అందిస్తున్నామని తెలిపారు. డ్రగ్స్ నిర్మూలన, సామాజిక సమస్యలపై అవగాహనకు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తామని, త్వరలో సీఎం రేవంత్‌రెడ్డితో కలిసి 'ప్రభాతభేరి' కార్యక్రమాన్ని ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. ప్రజలు ఆదాయానికి అనుగుణంగా ఖర్చులు చేసుకుంటూ ఆర్థిక క్రమశిక్షణ పాటించాలని జూపల్లి సూచించారు. అనవసర ఖర్చులను తగ్గించి పొదుపు చేయాలని, ఆరోగ్యంపై ముందస్తు శ్రద్ధ వహించాలని, వ్యాయామం, యోగా, ధ్యానం వంటి వాటికి సమయం కేటాయించాలని కోరారు. సెల్‌ఫోన్, సోషల్ మీడియాను వినోదానికే కాకుండా విద్య, నైపుణ్యాలు, ఉపాధి, వ్యాపార అవకా శాల కోసం వినియోగించుకోవాలని యువత, మహిళలకు సూచించారు.

**చైతన్యవంతమైన ప్రజలు: ఎంపీ మల్లు రవి**

కొల్లాపూర్ ప్రజలు చైతన్యవంతులని, స్థానిక సమస్యలతో పాటు రాష్ట్ర, దేశ, అంతర్జాతీయ అంశాలపై అవగాహన కలిగి ఉన్నారని ఎంపీ మల్లు రవి అన్నారు. కొల్లాపూర్ అభివృద్ధిలో జూపల్లి కృష్ణారావు ఎమ్మెల్యేగా, మంత్రిగా కీలక పాత్ర పోషించారని తెలిపారు. మంత్రి జూపల్లి ఆధ్వర్యంలో నిర్వహించిన చైతన్య కళా ప్రదర్శన ద్వారా కుటుంబ ఆర్థిక స్థిరత్వం, పొదుపు, బాధ్యతాయుత జీవనంపై అవగాహన కల్పించడం అభినందనీయమన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో పేదలు, రైతులు, మహిళలు, యువత, వెనుకబడిన వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. సామాజిక న్యాయంలో భాగంగా కులగణన నిర్వహించామని, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. గత ప్రభుత్వం చేసిన అప్పులకు వడ్డీలు చెల్లిస్తూనే ప్రజా సంక్షేమానికి సీఎం కృషి చేస్తున్నారని తెలిపారు.

**మహిళా సంఘాలకు రూ. 175 కోట్ల రుణాలు**

అనంతరం కొల్లాపూర్ నియోజకవర్గంలోని మహిళా సంఘాలకు రూ. 175 కోట్ల వడ్డీలేని రుణాల చెక్కులను మంత్రులు పంపిణీ చేశారు. వివిధ మండలాల మహిళా సంఘాల ఆధ్వర్యంలో గొర్రె పిల్లలు, నాటుకోడి పిల్లలను పంపిణీ చేశారు. ముందుగా తెలంగాణ సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో 'ఆడంబరాలకు పోయి అప్పులపాలు కావద్దు' అనే అంశంపై ప్రదర్శించిన నాటిక సభికులను విశేషంగా ఆకట్టుకుంది. కార్యక్రమంలో కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటీల్, అదనపు కలెక్టర్ దేవసహాయం, ఆర్డీవో బన్సీలాల్, కొల్లాపూర్ మున్సిపల్ చైర్‌పర్సన్ రెడ్డి జ్యోతి, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.





## పనిచేసిన వారికే పదవులు ఇవ్వాలి

**లేనిపక్షంలో ప్రతిఘటిస్తాం**
**హెచ్చరించిన స్వంత పార్టీ నాయకులు**




**వికారాబాద్ ప్రతినిధి, (సింగిడి):** పార్టీ కోసం ఏళ్ళతరబడి పనిచేస్తున్న వారికి ప్రాధాన్యత ఇవ్వాలిని, లేనిపక్షంలో రాస్తారోకో, ధర్నాలకు దిగుతామని జిల్లా పరిధిలోని నవాబుపేట మండలం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సామ వెంకట్ రెడ్డి, సర్పంచ్ ల సంఘం మండల అధ్యక్షుడు కొండల్ యాదవ్ తదితర నాయకులు హెచ్చరించారు. శనివారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేస్తున్న సీనియర్ కార్యకర్తలను విస్మరించి, ఎన్నికల సమయంలో కార్యకర్తలు, నాయకులను ఉపయోగించుకుని అనంతరం పక్కన పెట్టడం సరికాదని వారన్నారు. కాంగ్రెస్ పార్టీ కోసం రెండు దశాబ్దాలుగా కష్టపడి పనిచేస్తున్న సీనియర్ నాయకులు, కార్యకర్తలకు ముందుగా మండల స్థాయి పదవుల్లో అవకాశం కల్పించాలని కోరారు. మండల అధ్యక్ష పదవి, పీఏసీఎస్ వంటి ముఖ్యమైన పదవులను పార్టీని నమ్ముకుని నిరంతరం పనిచేసిన సీనియర్ నాయకులకు ఇవ్వాలని అన్నారు. పార్టీలు మారుతూ వచ్చిన వారికి కేవలం వ్యక్తిగత అనుచరులనే కారణంతో పదవులు కట్టబెట్టడం సరికాదని విమర్శించారు. పార్టీ కోసం పనిచేస్తున్న కార్యకర్తలకు ప్రాధాన్యత కల్పించకపోతే మండల కేంద్రంలో రాస్తారోకో, ధర్నా వంటి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. పార్టీ మారిన వారికి పదవులు కట్టబెడితే తమ వర్గానికి చెందిన 22 గ్రామాల సర్పంచులతో కలిసి మండల అధ్యక్ష పదవిలో కొనసాగుతామని పేర్కొన్నారు. అదేవిధంగా ఎమ్మెల్యేకు అనుకూలంగా ఉన్న గ్రామాల సర్పంచులకు మాత్రమే నిధులు కేటాయిస్తూ, మిగతా గ్రామాలను పట్టించుకోవడం లేదని వారు ఆరోపించారు. మండలంలోని అన్ని గ్రామాలను సమానంగా అభివృద్ధి చేసేలా ఎమ్మెల్యే నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ మండల అధ్యక్షులు సామ వెంకట్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మేడిపల్లి వెంకటయ్య, ఉపాధ్యక్షులు నర్సిములు, స్థానిక సర్పంచ్ నర్సింహారెడ్డి, తిమ్మారెడ్డి పల్లి గ్రామ సర్పంచ్ అంతగిరిపల్లి ప్రభాకర్, ముబారక్ పూర్ గ్రామ సర్పంచ్ జామ జయయ్య, మండల యూత్ ప్రెసిడెంట్ తలారి శేఖర్, ఘనపురం ప్రసాద్, ఉపసర్పంచ్ మల్లేశం, బాల్ రాజ్, నాయకులు లక్ష్మణ్, దశరథ్, అంజయ్య, ప్రభాకర్, భాగయ్య, సంజీవ్ రెడ్డి, పరమేష్, తదితరులు పాల్గొన్నారు.

## హామీలు అమలు చేయకపోతే రేవంత్ రెడ్డి పోస్టు ఊడక తప్పదు





**ఎమ్మెల్యే చింత ప్రభాకర్ హెచ్చరిక**

**సంగారెడ్డి బ్యూరో, (సింగిడి):** కాంగ్రెస్ ప్రభుత్వం అధికా రంలోకి వచ్చి వెయ్యి రోజులు గడుస్తున్నా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ తీవ్రస్థాయిలో విమర్శించారు. ఫీజు రీయిం బర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలని, జాబ్ క్యాలెండర్ ప్రకటిం చాలని, యూత్ డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డి మాండ్ చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల విఫల పాలనకు నిరస నగా నాలుగో రోజు సంగారెడ్డిలో విద్యార్థి--యువజన నిరసన ర్యాలీ నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ర్యాలీలో పెద్ద సంఖ్యలో విద్యార్థులు, యువత పాల్గొన్నారు. కాంగ్రెస్ ప్రభు త్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ పట్టణంలోని ప్రధాన ప్రాంతాల్లో నిరసన ప్రదర్శన నిర్వహించి ... అనంతరం తెలంగాణ తల్లి విగ్రహానికి విద్యా ర్థులతో కలిసి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ పూలమాల వేశారు . ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే చింత ప్రభాకర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని కల సమయంలో యువత, విద్యార్థులు, నిరుద్యోగులకు అనేక హామీలు ఇచ్చిందని, అయితే అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని పూర్తిగా విస్మరించిందని మండిపడ్డారు. "వంద రోజుల్లో హామీలన్నీ అమలు చేస్తా మని చెప్పిన కాంగ్రెస్ పార్టీకి ఇప్పుడు వెయ్యి రోజులు పూర్తవుతు న్నాయి. అయినా ఫీజు రీయింబర్స్‌మెంట్ సమస్య పరిష్కారం కాలేదు, జాబ్ క్యాలెండర్ అమలు కాలేదు, యూత్ డిక్లరేషన్ హామీలు నెరవేరలేదు. యువతకు ఇచ్చిన మాట ఏమైంది? నిరుద్యోగులకు చూపించిన ఆశలు ఏమయ్యాయి?" అంటూ ప్రశ్నించారు. అధికారం కోసం అవగాహన లేకుండా ఇష్టానుసారంగా హామీలు ఇచ్చి ఇప్పుడు వాటిని అమలు చేయకుండా యువత, విద్యార్థులు, నిరుద్యోగుల జీవి తాలతో కాంగ్రెస్ ప్రభుత్వం ఆటలాడుతోందని ఆరోపించారు. రేవంత్ రెడ్డి తన భాషను మార్చుకోవాలని, ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షాల గొంతు నొక్కే ప్రయ త్నాలు చేస్తే ప్రజలు చూస్తూ ఊరుకోరని హెచ్చరించారు. "రేవంత్ రెడ్డి ఉపయోగిస్తున్న భాషను చూసి విద్యార్థులు, యువత కూడా అదే స్థాయి లో ప్రశ్నిస్తున్నారు. యువతను తక్కువ అంచనా వేయొద్దు" అని అన్నా రు. దేశవ్యాప్తంగా యువత తమ హక్కుల కోసం పోరాడిన సంద ర్భాలను గుర్తుచేస్తూ, ప్రజాస్వామ్య గొంతును అణచివేయాలని ప్రయ త్నించినా యువత ఉద్యమాలు ఆగవని స్పష్టం చేశారు. ఈ నిరసన ర్యాలీలో విద్యా ర్థులు, యువజన నాయకులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశా రు. కార్యక్రమంలో చంద్ర గౌడ్, మాజీ డీసీసీబీ వైస్ పట్న ం మాణిక్యం, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ నరహరి రెడ్డి, హకీం, మాజీ సీడీసీ చైర్మన్ లు కాసాల బుచ్చిరెడ్డి , విజేందర్ రెడ్డి, డాక్టర్ శ్రీహరి, మందుల వరలక్ష్మి , మనోహర్ గౌడ్, వివిధ మండలాల పార్టీ అధ్యక్షులు యువత నాయకులు శ్రవణ్ రెడ్డి, వాజిత్ తదితరులు విద్యార్థులు పాల్గొన్నారు .

## ప్రభుత్వ తప్పిదానికి ప్రజలను బలిచేస్తారా?

**ఎంపీ రఘునందన్ రావు ధ్వజం**
**అన్ని అనుమతులున్న గేటెడ్ కమ్యూనిటీలను 22A లో ఎలా పెడతారు?**
**సీఎం రేవంత్ రెడ్డి ఇంటికి ఒక న్యాయం.. సామాన్య ప్రజలకు మరో న్యాయమా?**
**24 గంటల్లోగా 22A నుంచి తొలగించి, బాధితులకు బహిరంగ క్షమాపణ చెప్పాలి**

**ప్రభుత్వ తప్పిదానికి ప్రజలను బలిచేస్తారా?:**
**ఎంపీ రఘునందన్ రావు ధ్వజం**
**అన్ని అనుమతులున్న గేటెడ్ కమ్యూనిటీలను 22A లో ఎలా పెడతారు?**
**సీఎం రేవంత్ రెడ్డి ఇంటికి ఒక న్యాయం.. సామాన్య ప్రజలకు మరో న్యాయమా?**
**24 గంటల్లోగా 22ఏ నుంచి తొలగించి, బాధితులకు బహిరంగ క్షమాపణ చెప్పాలి**





**పటాన్చెరు, (సింగిడి):** ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యం, తప్పిదాల వల్ల జీవితకాల కష్టార్జితంతో ఇళ్లు కొనుక్కున్న అమాయక ప్రజలను తీవ్ర మానసిక క్షోభకు గురిచేస్తున్నారని మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్ని ప్రభుత్వ అనుమతులతో దశాబ్దానికి పైగా నివాసముంటున్న గేటెడ్ కమ్యూనిటీలను ఏకపక్షంగా నిషేధిత జాబితా (22ఏ) లో చేర్చడం అత్యంత దుర్మార్గమని మండిపడ్డారు. పటాన్‌చెరు జీహెచ్ఎంసీ పరిధిలోని 'సింఫనీ పార్క్ హోమ్స్' గేటెడ్ కమ్యూనిటీని ఈరోజు ఉదయం ఎంపీ రఘునందన్ రావు సందర్శించారు. స్థానిక సమస్యలను పరిశీలించి, కాలనీవాసులతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా లేఅవుట్, కన్వర్షన్ పత్రాలను మీడియాకు ప్రదర్శిస్తూ ఆయన మాట్లాడారు. ఎంపీ ప్రసంగంలోని ముఖ్యాంశాలు: "దాదాపు పుష్కర కాలం క్రితం 55 ఎకరాల విస్తీర్ణంలో అన్ని ప్రభుత్వ శాఖల అనుమతులతో ఏర్పాటైన 'సింఫనీ హోమ్స్'ను ప్రభుత్వ తప్పిదం వల్ల నిషేధిత జాబితాలో పెట్టడం శోచనీయం. ఈ వెంచర్‌కు సంబంధించి 2013లోనే ఆర్డీవో, కలెక్టర్ల ద్వారా ల్యాండ్ కన్వర్షన్ జరిగింది. హెచ్ఎండీఏ ఫైనల్ లేఅవుట్ మంజూరు చేయగా, జీహెచ్ఎంసీ భవన నిర్మాణాలకు పూర్తి అనుమతులు ఇచ్చింది. రోడ్లు, పార్కులకు సంబంధించిన స్థలాన్ని సైతం బిల్డర్ హెచ్ఎండీఏ పేరిట రిజిస్ట్రేషన్ చేశారు. ఇలాంటి కాలనీలో 953 విల్లాల్లో సుమారు 5,000 మంది కుటుంబాలతో నివసిస్తున్నారు. మెదక్ పార్లమెంట్ పరిధిలో, ప్రత్యేకించి పటాన్‌చెరు నియోజకవర్గంలో ఇలాంటి గేటెడ్ కమ్యూనిటీలు దాదాపు 350 వరకు ఉన్నాయి. బ్యాంకు లోన్లు, జీవితకాల పొదుపు మొత్తాలతో చట్టబద్ధంగా ఇళ్లు నిర్మించుకున్న ప్రజలను అర్ధరాత్రి పూట 22ఏ జాబితాలో చేర్చడం దుర్మార్గం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంటికి సంబంధించి 22ఏ సమస్య తలెత్తినప్పుడు ఎలాంటి దరఖాస్తు లేకుండానే తొలగించారు. మరి అదే న్యాయం సామాన్య ప్రజలకు ఎందుకు వర్తించదు? ప్రజలు ఎందుకు అధికారుల చుట్టూ తిరగాలి? తప్పు చేసిన అధికారులపై చర్యలు తీసుకోకుండా, ప్రజలను ఇబ్బంది పెడతారా? కేవలం 'పొరపాటు జరిగింది' అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చెబితే సరిపోదు. ప్రభుత్వ భూములు కాని ప్రతి స్థలాన్ని వెంటనే 24 గంటల్లోగా 22ఏ జాబితా నుంచి బేషరతుగా తొలగించాలి. ప్రజలకు జరిగిన మానసిక క్షోభకు రాష్ట్ర ప్రభుత్వం, రెవెన్యూ శాఖ బహిరంగ క్షమాపణ చెప్పాలి" అని రఘునందన్ రావు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి, 112 డివిజన్ అధ్యక్షుడు నర్సింగ్ గౌడ్, పలువురు బీజేపీ నాయకులు, ప్రజాప్రతినిధులు, సింఫనీ హోమ్స్ కాలనీ వాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యం, తప్పిదాల వల్ల జీవితకాల కష్టార్జితంతో ఇళ్లు కొనుక్కున్న అమాయక ప్రజలను తీవ్ర మానసిక క్షోభకు గురిచేస్తున్నారని మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్ని ప్రభుత్వ అనుమతులతో దశాబ్దానికి పైగా నివాసముంటున్న గేటెడ్ కమ్యూనిటీలను ఏకపక్షంగా నిషేధిత జాబితా (22ఏ) లో చేర్చడం అత్యంత దుర్మార్గమని మండిపడ్డారు. పటాన్‌చెరు జీహెచ్ఎంసీ పరిధిలోని 'సింఫనీ పార్క్ హోమ్స్' గేటెడ్ కమ్యూనిటీని ఈరోజు ఉదయం ఎంపీ రఘునందన్ రావు సందర్శించారు. స్థానిక సమస్యలను పరిశీలించి, కాలనీవాసులతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా లేఅవుట్, కన్వర్షన్ పత్రాలను మీడియాకు ప్రదర్శిస్తూ ఆయన మాట్లాడారు.

**ఎంపీ ప్రసంగంలోని ముఖ్యాంశాలు:**

"దాదాపు పుష్కర కాలం క్రితం 55 ఎకరాల విస్తీర్ణంలో అన్ని ప్రభుత్వ శాఖల అనుమతులతో ఏర్పాటైన 'సింఫనీ హోమ్స్'ను ప్రభుత్వ తప్పిదం వల్ల నిషేధిత జాబితాలో పెట్టడం శోచనీయం. ఈ వెంచర్‌కు సంబంధించి 2013లోనే ఆర్డీవో, కలెక్టర్ల ద్వారా ల్యాండ్ కన్వర్షన్ జరిగింది. హెచ్ఎండీఏ ఫైనల్ లేఅవుట్ మంజూరు చేయగా, జీహెచ్ఎంసీ భవన నిర్మాణాలకు పూర్తి అనుమతులు ఇచ్చింది. రోడ్లు, పార్కులకు సంబంధించిన స్థలాన్ని సైతం బిల్డర్ హెచ్ఎండీఏ పేరిట రిజిస్ట్రేషన్ చేశారు. ఇలాంటి కాలనీలో 953 విల్లాల్లో సుమారు 5,000 మంది కుటుంబాలతో నివసిస్తున్నారు. మెదక్ పార్లమెంట్ పరిధిలో, ప్రత్యేకించి పటాన్‌చెరు నియోజకవర్గంలో ఇలాంటి గేటెడ్ కమ్యూనిటీలు దాదాపు 350 వరకు ఉన్నాయి. బ్యాంకు లోన్లు, జీవితకాల పొదుపు మొత్తాలతో చట్టబద్ధంగా ఇళ్లు నిర్మించుకున్న ప్రజలను అర్ధరాత్రి పూట 22A జాబితాలో చేర్చడం దుర్మార్గం.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంటికి సంబంధించి 22ఏ సమస్య తలెత్తినప్పుడు ఎలాంటి దరఖాస్తు లేకుండానే తొలగించారు. మరి అదే న్యాయం సామాన్య ప్రజలకు ఎందుకు వర్తించదు? ప్రజలు ఎందుకు అధికారుల చుట్టూ తిరగాలి? తప్పు చేసిన అధికారులపై చర్యలు తీసుకోకుండా, ప్రజలను ఇబ్బంది పెడతారా? కేవలం 'పొరపాటు జరిగింది' అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చెబితే సరిపోదు. ప్రభుత్వ భూములు కాని ప్రతి స్థలాన్ని వెంటనే 24 గంటల్లోగా 22ఏ జాబితా నుంచి బేషరతుగా తొలగించాలి. ప్రజలకు జరిగిన మానసిక క్షోభకు రాష్ట్ర ప్రభుత్వం, రెవెన్యూ శాఖ బహిరంగ క్షమాపణ చెప్పాలి" అని రఘునందన్ రావు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి, 112 డివిజన్ అధ్యక్షుడు నర్సింగ్ గౌడ్, పలువురు బీజేపీ నాయకులు, ప్రజాప్రతినిధులు, సింఫనీ హోమ్స్ కాలనీ వాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అనారోగ్య వేళ.. ఆపన్నహస్తం!



**మంచిర్యాల, (సింగిడి):** అనారోగ్యం ఓ వైపు.. వైద్య ఖర్చులు మరోవైపు.. రెక్కాడితే గానీ డొక్కాడని కుటుంబాలకు తీవ్రమైన అనారోగ్యం ఎదురైతే ఆర్థిక భారం మరింత పెరుగుతుంది. అలాంటి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఆపన్నహస్తంగా నిలుస్తోంది. వైద్య ఖర్చుల కోసం ఎదురు చూస్తున్న 286 మంది లబ్ధిదారులకు ఒకేసారి రూ. 1,05,47,100 విలువైన సీఎంఆం ఎఫ్ చెక్కులు అంద డంతో వారి కుటుంబాల్లో కొంత ఊరట కనిపించింది. మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్‌రావు, జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ శనివారం ఎమ్మెల్యే నివాసం వద్ద లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధి లోని మంచిర్యాల, నస్పూర్‌తో పాటు హాజీపూర్ మండలానికి చెందిన 286 మంది ఈ సాయాన్ని అందుకున్నారు.

**వైద్య ఖర్చులకు భరోసా..**

అనారోగ్యం బారిన పడినప్పుడు చికిత్స కోసం అప్పులు చేయాల్సిన పరిస్థితి పేద, మధ్యతరగతి కుటుంబాల్లో కనిపిస్తుంటుందన్నారు. ఆసుపత్రి ఖర్చులు కుటుంబ ఆర్థిక పరిస్థితిని తలకిందులు చేస్తున్న సందర్భాల్లో సీఎంఆర్ఎఫ్ ద్వారా అందే సాయం వారికి కొంత ఆర్థిక వెసులుబాటును కల్పిస్తోందన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు కేవలం ప్రకటనలకే పరిమితం కాకుండా అర్హులైన వారికి చేరేలా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి అర్హుడికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని తెలిపారు. ప్రజల ఆరోగ్యం, సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని పేర్కొన్నారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారుల కుటుంబాలకు ఇది కేవలం ఆర్థిక సాయం మాత్రమే కాదు.. అనారోగ్య సమయంలో ప్రభుత్వ అండగా భావించే భరోసా అన్నారు. వైద్య చికిత్స కోసం ఖర్చులు పెరిగిన వేళ అందే ఈ సహాయం కుటుంబాలపై పడే ఆర్థిక భారాన్ని కొంత మేర తగ్గించనుందన్నారు.

**సంక్షేమమే లక్ష్యంగా..**

పేద, మధ్యతరగతి కుటుంబాలకు అండగా నిలవడం, అనారోగ్యంతో బాధపడుతున్న వారికి ఆర్థిక సహకారం అందించడం ద్వారా సంక్షేమ పాలనను మరింత చేరువ చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. నియోజకవర్గంలోని అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాల ప్రయోజనం అందించేందుకు స్థానిక ప్రజాప్రతినిధులు చొరవ చూపాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్, డిప్యూటీ మేయర్ సల్ల రమ్య-మహేష్, కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, కార్పొరేటర్ తూముల నరేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ రామగిరి బానేష్, వైస్ చైర్మన్ జాలె రాయలింగు, మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పూదరి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

సినిమా సింగిడి
Cinma Singidi

శనివారం
12-9-2026



# జూనియర్ ఎన్టీఆర్ డాన్స్ అంటే ఇష్టం

ఒకప్పుడు తన అందంతో కుర్రాళ్లను కవ్వించిన భామల్లో రంభ ఒకరు. ఆమె అందం నటన ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంది. అప్పట్లో స్టార్ హీరోల సరసన నటించింది మిప్పించింది. తన అందంతో ఇండస్ట్రీని ఊపేసింది. సినిమాలో హీరోయిన్ గా చేస్తూనే మరో వైపు స్పెషల్ సాంగ్స్ లోనూ మెప్పించింది రంభ. అందం అభినయంతో ఉర్రుతలూగించిన రంభ ప్రస్తుతం సినిమాలకు దూరంగా ఉంటున్నారు. రంభ గతంలో ఓ ఇంటర్వ్యూలో చేసిన కామెంట్స్ ఇప్పుడు మరోసారి వైరల్ అవుతున్నాయి. ఈ ఇంటర్వ్యూలో తన కెరీర్, వ్యక్తిగత జీవితానికి సంబంధించిన పలు ఆసక్తికర విషయాలను ప్రేక్షకులతో పంచుకున్నారు. అలాగే జూనియర్ ఎన్టీఆర్ గురించి కొన్ని ఆసక్తికర కామెంట్స్ చేశారు రంభ. యంగ్ టైగర్ జూనియర్ ఎన్టీఆర్ క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. మొన్నటి వరకు టాలీవుడ్ స్టార్ హీరోగా రాణించిన తారక్, ట్రిపుల్ ఆర్ సినిమాతో పాన్ ఇండియా స్టార్‌గా ఎదిగారు. ఇప్పుడు తారక్‌కు ప్రపంచవ్యాప్తంగా అభిమానులున్నారు. ఆయన డాన్స్‌లకు సపరేట్ ఫ్యాన్ ఫాలోయింగ్ ఉంది. టాలీవుడ్‌లో బెస్ట్ డాన్సర్ ఎవరంటే ఎన్టీఆర్ పేరే చెబుతారు. ఎన్టీఆర్ డాన్స్ గురించి ఇప్పటికే చాలామంది సెలబ్రిటీలు ప్రశంసించారు. అలాగే నటి రంభ కూడా తారక్ డాన్స్ పై ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. ఆమె ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ, జూనియర్ ఎన్టీఆర్ నటన అంటే ఎంతో ఇష్టమని తెలిపింది. తాను చేసిన ఐటెం సాంగ్స్ లో నాచోరే నాచోరే సాంగ్ అంటే ఇష్టమని రంభ చెప్పింది. ఎన్టీఆర్ డాన్స్ చేస్తే కన్నార్పకుండా చూస్తామని, ఆయన డెడికేషన్ చూస్తే పిచ్చెక్కుతుందని ఆమె పేర్కొంది. తన దృష్టిలో మైకేల్ జాక్సన్ కన్నా తారక్ బెస్ట్ డాన్సర్ అని రంభ ప్రశంసలతో ముంచెత్తింది. ఈ వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. రంభ మహేష్ బాబు, పవన్ కళ్యాణ్ లతో సినిమా చేయాలనే తన కోరికను కూడా బయటపెట్టింది.

## మహిళలే తాళి ఎందుకు ధరించాలి?



ఫస్ట్ మూవీ సొంతంతో సూపర్ సక్సెస్ అందుకున్న హీరోయిన్ నమిత... ఆ తర్వాత స్టార్ హీరోస్ సరసన నటించారు. పెళ్లి తర్వాత సినిమాలకు గ్యాప్ ఇచ్చారు. తాజాగా, ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఈమె... వివాహ సంప్రదాయాలు, మహిళలపై సమాజంలో మోపుతున్న బాధ్యతలు, వివక్షల గురించి ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశారు. అసలు పురుషులకు లేని నిబంధనలు మహిళలకే ఎందుకని ప్రశ్నించారు నమిత. 'ఆడవాళ్లే ఎందుకు బొట్టు పెట్టుకోవాలి? మహిళలే తాళి ఎందుకు ధరించాలి? పురుషులకు లేని రూల్స్ మహిళలకే ఎందుకు?' అంటూ ప్రశ్నల వర్షం కురిపించారు. అలాగే, భర్త దీర్ఘాయుష్షు కోసం మహిళలు వరలక్ష్మి వ్రతం చేసే విధానంపైనా నమిత రియాక్ట్ అయ్యారు. నా భర్త సురక్షితంగా దీర్ఘాయుష్షుతో ఉండాలని నేను ఉపవాసం ఉంటాను. కానీ, నా భార్య క్షేమం కోసం భర్త కనీసం ఏడాదిలో ఒక్క రోజైనా కేటాయించాలనే రూల్ ఉందా? సమాజం ఎందుకు అలాంటివి క్రియేట్ చేయలేదు. కట్టు, బొట్టూ విషయంలో అన్నీ రూల్స్ మహిళలకే ఎందుకు? మహిళలు తాళి ధరించాలని ఏ గ్రంథాల్లోనూ లేదు. ఇవన్నీ సమాజం సృష్టించనవే. ఎందులోనూ ఇలాంటి నిబంధనలు లేవు.' అంటూ చెప్పారు.



Rakul Preet Singh

# విభిన్న పాత్రలను ఎంచుకుంటా..

తెలుగుతో పాటు బాలీవుడ్‌లో విభిన్నమైన పాత్రలను ఎంచుకుంటూ దూసుకుపోతున్న ప్రముఖ నటి రకుల్ ప్రీత్ సింగ్, తాజాగా తన కెరీర్ ఆకాంక్షలపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తన సినీ ప్రయాణంలో ఇప్పటివరకు పూర్తి స్థాయి, హృదయాలను హత్తుకునే ఇంటెన్స్ లవ్ స్టోరీలో నటించలేదని, అలాంటి ఎమోషనల్ రొమాంటిక్ డ్రామాలో నటించాలనే బలమైన కోరిక ఉందని వెల్లడించారు. అలాగే చారిత్రాత్మక నేపథ్యం ఉన్న పీరియడ్ డ్రామాలు లేదా హర్రర్ జోనర్‌లలో ఇప్పటివరకు భాగం కాలేదని, ఆ జోనర్లలో కూడా విభిన్నమైన ప్రయోగాలు చేయాలనుకుంటున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు చేసిన పాత్రలకు భిన్నంగా, నటిగా తనలోని సామర్థ్యాన్ని సవాల్ చేసే స్క్రిప్ట్‌లను ఎంచుకోవడమే ఇకపై తన ప్రాధాన్యత అని ఆమె స్పష్టం చేశారు. ఇకపై సినిమాల విషయంలో బిగ్ బ్యానర్ లేదా జానర్ ప్రాధాన్యత కంటే, తను పోషించే పాత్రకు ఎంతవరకు ప్రాధాన్యం ఉందనేది ముఖ్యమని రకుల్ తెలిపారు. కేవలం తెరపై కనిపించడం మాత్రమే కాకుండా, నటిగా తనను మానసికంగా ఉత్తేజపరిచే మరియు కొత్తదనంతో కూడిన సవాలుతో కూడిన పాత్రలనే అంగీకరిస్తానని ఆమె స్పష్టంచేశారు. ప్రముఖ దర్శకుడు నితీశ్ తివారీ ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిస్తున్న పౌరాణిక చిత్రం 'రామాయణం'లో రకుల్ శూర్పణఖ పాత్రలో కనిపిస్తున్నారు. రణ్‌బీర్ కపూర్ (రాముడు), సాయి పల్లవి (సీత), యష్ (రావణుడు), కాజల్ అగర్వాల్ (మండోదరి) ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఈ మోస్ట్ అవైటెడ్ చిత్రం మొదటి భాగం నవంబర్ 6న అంతర్జాతీయంగా విడుదల కానుంది.

## నేడు 'ఆదర్శ కుటుంబం' టీజర్ విడుదల



విక్టరీ వెంకటేష్, మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ కలయికలో వస్తున్న 'ఆదర్శ కుటుంబం' (హౌస్ నంబర్: 47) సినిమాపై అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ సినిమా కోసం ఎదురుచూస్తున్న వారికి చిత్ర యూనిట్ ఒక అదిరిపోయే అప్‌డేట్ ఇచ్చింది. ఈ మూవీ అధికారిక టీజర్‌ను రేపు (శనివారం) మధ్యాహ్నం 12 గంటలకు విడుదల చేయనున్నట్లు సోషల్ మీడియా ద్వారా అధికారికంగా ప్రకటించింది. ఈ చిత్రంలో వెంకటేష్ సరసన 'కేజీఎఫ్' ఫేమ్ శ్రీనిధి శెట్టి హీరోయిన్‌గా నటిస్తుండగా, నారా రోహిత్, నివేదా పేతురాజ్, రావు రమేశ్, వెన్నెల కిషోర్ వంటి ప్రముఖ నటులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ సినిమాకు ఎస్.ఎస్. థమన్ సంగీతం అందిస్తున్నారు. గతంలో వెంకటేష్ హీరోగా నటించిన క్లాసిక్ హిట్స్ 'నువ్వు నాకు నచ్చావ్', 'మల్లీశ్వరి' చిత్రాలకు త్రివిక్రమ్ మాటలు అందించిన సంగతి తెలిసిందే. ఆ చిత్రాల్లోని సంభాషణలు, వెంకటేష్ కామెడీ టైమింగ్ ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. మళ్లీ ఇన్నాళ్లకు వీరిద్దరి కాంబినేషన్‌లో పూర్తిస్థాయి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ వస్తుండటంతో సినిమాపై విపరీతమైన క్రేజ్ నెలకొంది. ఈ చిత్రాన్ని గాంధీ జయంతి సందర్భంగా అక్టోబర్ 2న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల చేసేందుకు నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నారు. తాజా అప్‌డేట్‌తో సినిమాపై అంచనాలు మరింత పెరిగాయి.

singidinews@gmail.com

Printed and Published by Mohan Pusala on behalf of Flamingo Media Networks, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar, Medchel Malkajgiri Dist.Hyderabad Telangana 500037.and Published from PLOT NO 74 A/D, KAMAKSHI NILAYAM, ESHWARIPURI COLONY, SAINIKPURI, MEDCHAL MALKAJGIRI, TELANGANA - 500094.
Editor : Pusala mohan, PRGI.REGN.NO. TGTEL/26/A4370. Cell 91 89199 18737